ninadamnews.com

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఆగస్టు 19 2026 | సంపుటి - 22 | సంచిక 322 | వెల - 7 | పేజీలు - 12 - 8

Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## దిమాగీ నక్సల్స్.. మరో పార్టీ పుట్టుక

• ప్రధాని నోట మాటరావడం ఆలస్యం..

• సోషల్ మీడియాలో ఉత్పన్నం






న్యూఢిల్లీ,ఆగస్టు18(నినాదం):

కాక్రోచెస్ అంటూ సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా కాక్రోచ్ జనతాపార్టీ పుట్టుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తన సత్తా చాటింది. ఇప్పుడు ఇలాంటిదే మరో పార్టీ పుట్టుకు వచ్చింది. సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించామని.. దిమాగీ నక్సల్స్ మాత్రం మిగిలారంటూ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా కొత్తపార్టీ పుట్టుకువచ్చింది.

▸▸వివరాలు 6లో..

## నేను కూడా దిమాగీ నక్సలైట్‌నే

**ప్రధాని మోడీ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ కామెంట్**



న్యూఢిల్లీ,ఆగస్టు18(నినాదం):

ప్రశ్నించే వారంతా దిమాగీ నక్సల్స్ అంటూ తాజాగా ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇప్పటికే చిదంబరం తదితరులు ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీ వ్యాఖ్యలకు ఘాటుగానే స్పందించారు.

▸▸వివరాలు 2లో..

## 29న రైతు పంచాయితీ

**భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నిరసనకు సిద్ధమవుతున్న పంజాబ్ రైతులు**

ప్రతిపాదిత భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా పంజాబ్ రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా జగ్జీత్ దల్లేవాల్ నేతృత్వంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 29న దేశ రాజధానిలో రైతు పంచాయతీ' జరుగనున్నది.

▸▸వివరాలు 2లో..



## పేదల కోసం భూలక్ష్మి

• అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి ఎకరం • కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, ఆగస్టు 18(నినాదం):

తెలంగాణలో సామాజిక న్యాయం సాధించాలంటే మళ్లీ భూ పంపిణీ చేపట్టాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 'భూలక్ష్మి' పథకం కింద ప్రతి కుటుంబానికి ఎకరం భూమి పంపిణీ చేస్తామని ప్రకటించారు.మంగళవారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూములు, భూదాన్ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు భూములు ఇవ్వాల్సిన ప్రభుత్వం అసైన్డ్ భూములను లాక్కుంటోందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెప్పేది సామాజిక న్యాయం.. చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. '22ఏ' పేరుతో భూ దోపిడీకి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తోందని ఆరో




పించిన కవిత.. పేదల భూములకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణలో నిజమైన సామాజిక న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం



• సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప యోధుడు • హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్థూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

• 2029లో మళ్లీ కాంగ్రెస్‌కే అధికారం ఖాయం

• బిఆర్ఎస్‌లా సొంతవాళ్లకు పదవులు ఇవ్వలేదు

• ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటున్నాం

• విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు18(నినాదం):

హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని అన్నారు. బీసీ నేతల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డుపై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

▸▸తరువాయి 2లో..

2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు.

## నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం

• ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం

• 24 గంటల్లోనే 34 రిజష్ట్రేషన్లు పూర్తి

• తప్పును సరిదిద్దుకుంటున్నాం

• మీడియాతో మంత్రి పొంగులేటి వివరణ

చట్టబద్ధంగా ఉన్న పేదల భూమిలో ఒక్క అంగుళాన్ని కూడా ప్రభుత్వం తీసుకోదు. ఇది పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం..



హైదరాబాద్,ఆగస్టు18(నినాదం):

22ఏ నిషేధిత భూముల జాబితాలోకి పొరపాటున చేరిన ప్రైవేట్ భూముల సమస్యను పరిష్కరించే పక్రియను వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 24 గంటల్లోనే మేడ్చల్`మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4.. మొత్తం 34 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,

▸▸తరువాయి 2లో..

## తెలంగాణలో సర్ ప్రక్రియను పొడిగించాలి

• బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం • ఇష్టం వచ్చినట్లుగా ఓట్లు తొలగించడం అన్యాయం • 22శాతం ఓట్ల తొలగింపు దుర్మార్గపు చర్య • పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ డిమాండ్



హైదరాబాద్,ఆగస్టు18(నినాదం):

2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ తరహాలో ఎన్నికల

▸▸తరువాయి 2లో..

## ఎల్‌నినో తరుణంలో ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

**తాగునీటికే తొలి ప్రాధాన్యం... పంటలకూ భరోసా కల్పించాలి**

• అందుబాటులో ఉన్న నిల్వల ఆధారంగానే నిర్ణయాలు

• కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నిల్వలు

• నాగార్జునసాగర్‌లో 164 టీఎంసీల నీరు.. ఇంకా 47 శాతం వరద జలాలకు అవకాశం

• సింగూరు మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం

• అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్ట వాదనకు సమగ్ర కార్యాచరణ

• నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వివరాలు 2



## ఉరిశిక్షను రద్దు చేయండి

• సులువైన మరణాలను ప్రసాదించండి

• సుప్రీంలో దాఖలైన పిటిషన్ కొట్టివేత

మరణశిక్ష పడిన దోషులను ఉరిశిక్ష నుంచి తప్పించి, సులువుగా మరణించే ప్రక్రియను చేపట్టాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. భారతీయ శిక్షా స్మృతిలో భాగంగా కొన్ని కేసుల్లో ఉరి తీస్తున్న విషయం తెలిసిందే.



▸▸వివరాలు 2లో..

## బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా కాంగ్రెస్ భూ ఆక్రమణలు

• 22ఎ నిషేధిత జాబితా పేరుతో దోపిడీకి స్కెచ్

• రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,ఆగస్టు18(నినాదం):

గత బీఆరఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన భూములు, పరిశ్రమల కోసం ఇచ్చిన స్థలాలు,

▸▸తరువాయి 2లో..



## ఉద్యమకారుల పోరాటం ఆధారంగా వర్గీకరణ

**త్వరలోనే ఉద్యమకారుల గుర్తింపునకు చర్యలు**

చైర్మన్ డాక్టర్ కె. కేశవరావుతో కమిటీ సభ్యులభేటీ..

ఉద్యమకారుల వర్గీకరణ ముసాయిదా,సంక్షేమ విధివిధానాలపై కీలక సమీక్ష

▸▸వివరాలు 2లో..

## పొంగులేటి రాజీనామా చేయాలి



మీ భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి విడిపించే వరకు బీఆరఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు రిజిస్ట్రార్ ఆఫీస్ చుట్టూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు.

▸▸వివరాలు 2లో..

• నిషేధిత జాబితా భూములకు నైతిక బాధ్యత వహించాలి

• సారీలు చెప్పి సరిపుచ్చుకోవడం కుదరదు

• బాధితుల కోసం జనతా గ్యారేజ్ తెరిచే ఉంటుంది

• బిఆర్ఎస్ నేత హరీస్ రావు డిమాండ్

హైదరాబాద్,ఆగస్టు18(నినాదం):

పొంగులేటి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా, కష్టార్జితంతో సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో ఉంటే ఫోన్ చేయాలంటూ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చిందని, అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదని హరీశ్‌రావు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన టోల్ ఫ్రీ నంబర్ పని చేయకపోయినా మా జనతా గ్యారేజ్ అంటే తెలంగాణ భవన్ తలుపులు మీకోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని హరీశ్‌రావు అన్నారు. మ సిపరివాహక ప్రాంతంలోని ఇండ్లను హైడ్రా కూలగొట్టే ప్రయత్నం చేసినప్పుడు జనతా గ్యారేజ్ తలుపు తట్టారని, అప్పుడు వాళ్లకు న్యాయం చేశామని అన్నారు.

▸▸తరువాయి 2లో..

## హరీష్ రావు కాదు.. అబద్దాల రావు

**మరోమారు మంత్రి పొంగులేటి విమర్శలు**

మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్దాల రావు అని ఎద్దేవా చేశారు.

▸▸వివరాలు 2లో..

## నేను కూడా దిమాగీ నక్సలైట్నే



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దిమాగీ నక్సల్స్ అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగుతూనే ఉంది. మోదీ వ్యాఖ్యలపై స్పందించిన ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. తను దిమాగీ నక్సల్ అయినందుకు గర్వపడుతున్నానని చెప్పారు. తను నిజమైన దేశ భక్తుడిని.. బీజేపీకి భయపడేవాడిని కాదని అన్నారు. 80వ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయిన విషయం తెలిసిందే. దేశంలో ఆయుధాలు పట్టి అడవుల్లో ఉండే నక్సల్స్ ను అంతం చేశామని.. దిమాగీ నక్సల్స్ హింసను ప్రేరేపించేందుకు ఎదురు చూస్తున్నారని.. సమాజాన్ని తప్పుడు దోవ పట్టించేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఉర్బన్ల ప్రశ్నించే వారు దిమాగీ నక్సల్.. ఎవరైతే బీజేపీకి భయపడకుండా ప్రశ్నిస్తారో వాళ్లంతా మోదీ దృష్టిలో దిమాగీ నక్సల్స్. ఒకవేళ భగత్ సింగ్ , అంబేద్కర్ ఇప్పటికీ బతికే ఉంటే.. వాళ్లను కూడా ప్రధాని మోదీ.. దిమాగీ నక్సల్స్ అనేవారే మోసని అన్నారు. జవాబుదారీ వ్యవస్థ, అవినీతి లేని సమాజం, ప్రజలకు సౌకర్యాలు, హాస్పిటల్స్ స్కూల్స్, డైరెక్ట్ సిస్టమ్ మొదలైన వాటిపై ప్రశ్నించే వారు మోదీ దృష్టిలో దిమాగీ నక్సలైట్లే అని ప్రశ్నించారు. నేను నిజమైన దేశ భక్తుడిని అందుకే నేను దిమాగీ నక్సల్.. అంటూ చెప్పుకొచ్చారు.

# 29న రైతు పంచాయితీ

**న్యూఢిల్లీ,ఆగస్టు18(నినాదం):**

ప్రతిపాదిత భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా పంజాబ్ రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా జగ్జీత్ దల్లేవాల్ నేతృత్వంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 29న దేశ రాజధానిలో 'రైతు పంచాయితీ' జరుగనున్నది. కాగా ఆదివారం ఢిల్లీ మార్చ్ కు బయలుదేరిన వందలాది మంది రైతులను పంజాబ్ హైవేపై గల ఖనౌరీ సరిహద్దు వద్ద జింద్ పోలీసులు అడ్డుకున్నారు. బారికేడింగ్తో ఆ మార్గాన్ని సీల్ చేశారు. జగ్జీత్ దల్లేవాల్ హర్యానా` పంజాబ్ సరిహద్దులోని దాతాసింగ్ వాలా గ్రామం నుంచి ఢిల్లీలోని జంతర్మంతర్ వరకు 'కిసాన్ బచావో పాదయాత్ర' నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇది ఆగస్టు 29న రాజధానిలో 'రైతు పంచాయితీ'తో ముగుస్తుందని తెలియజేశారు. క్రిసాన్ మోర్చా ప్రతినిధులకు హర్యానా అధికారులకు మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.



# ఉరిశిక్షను రద్దు చేయండి

**న్యూఢిల్లీ,ఆగస్టు18(నినాదం):**

మరణశిక్ష పడిన దోషులను ఉరిశిక్ష నుంచి తప్పించి, సులువుగా మరణించే ప్రక్రియను చేపట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్ సుప్రీంకోర్టు తిరస్కరించింది. భారతీయ శిక్షా స్మృతిలో భాగంగా కొన్ని కేసుల్లో ఉరి తీస్తున్న విషయం తెలిసిందే. అయితే ఉరి వేసి దోషిని చంపే ప్రయత్నాలను ఆపేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. ఉరికి బదులుగా, మరేదైనా నొప్పిలేని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్ సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. కాలం చెల్లిన ఉరి విధానాన్ని బహిష్కరించి, దాని స్థానంలో నొప్పి లేకుండా మరణశిక్షను అమలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సుప్రీంలో పిటీషన్ దాఖలైంది. అయితే ఆ పిటీషన్ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఇక ఈ కేసులో ఇదే తుది తీర్పు కాదని, భవిష్యత్తులో ఈ అంశాన్ని మళ్లీ ప్రస్తావించవచ్చు అని, ఒకవేళ ప్రత్యామ్నాయ మరణాలపై ఏవైనా శాస్త్రీయ ఆధారాలు ఉంటే, దాని ప్రకారం మరణశిక్షను అమలు చేయవచ్చని కోర్టు తన తీర్పులో అభిప్రాయపడింది. ప్రస్తుతం రిట్ పిటీషన్ను డిస్మిస్ చేస్తున్నామని, కానీ భవిష్యత్తులో రాజ్యాంగం ధర్మాసనం ఈ విధానంపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉంటుందని కోర్టు తెలిపింది. శాస్త్రీయ విధానాల్లో మరణశిక్షను అమలు చేసే అంశంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని స్వేచ్ఛగా తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా 2017లో ఈ పిల్ దాఖలు చేశారు. సీఆర్పీసీలోని సెక్షన్ 354(5) కింద ఉరి ద్వారా మరణశిక్షను అమలు చేస్తారు. అయితే ఆ సెక్షన్ను సవాల్ చేస్తూ కోర్టులో పిటీషన్ వేశారు. మరణశిక్ష అమలులో భాగంగా ఉరికి బదులుగా ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వాలని పిటీషనర్ అభిప్రాయపడ్డారు. అనేక దేశాలు ఉరి తీయడానికి బదులుగా ప్రత్యామ్నాయ రీతిలో మరణశిక్షలను అమలు చేస్తున్నాయన్నారు. మరణశిక్ష అమలులో ప్రభుత్వ ఉన్నత స్థాయిలో చర్చిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి తెలిపారు. విషపూరిత ఇంజెక్షన్ ద్వారా మరణశిక్షను అమలు చేసే విధానం విజయవంతంగా జరగడంలేదని సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోరా వాదించారు. ఈ అంశంలో కమిటీని ఏర్పాటు చేయాలని ఆ న్యాయవాది కోరారు.

## నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం



నిజమైన ప్రైవేట్ ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. 22ఏ జాబితా విషయంలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత భూముల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో క్షేత్రస్థాయిలో కొన్ని తప్పులు జరిగాయని, వాటిని సరిదిద్దే పక్రియను ప్రభుత్వం వేగంగా చేపట్టిందని వివరించారు. ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం లేదని పొంగులేటి అన్నారు. పొరపాటు జరిగితే దాన్ని అంగీకరించడం తో పాటు.. దాని వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వివిధ జీవోలు, మెమోల ద్వారా క్రమబద్ధీకరించిన కొన్ని ప్రైవేట్ భూములు, హైకోర్టు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు కూడా సాంకేతిక కారణాలతో 22ఏ జాబితాలోకి చేరినట్లు తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు ప్రారంభించామని, అర్హత ఉన్న భూముల రిజిస్ట్రేషన్ల పక్రియను పునరుద్ధరించామని మంత్రి వెల్లడించారు. 22ఏ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పొంగులేటి తెలిపారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, స్టాంపులు`రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ ప్రతిరోజూ దరఖాస్తులను పరిశీలించనుందని, అర్హత ఉన్న నిజమైన ప్రైవేట్ ఆస్తులను వీలైనంత త్వరగా 22ఏ జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. పేదల హక్కులు, ఆస్తులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు. చట్టబద్ధంగా ఉన్న పేదల భూమిలో ఒక్క అంగుళాన్ని కూడా ప్రభుత్వం తీసుకోదని అన్నారు. ఇది పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమని పేర్కొన్నారు. 22ఏ సమస్యను రాజకీయంగా ఉపయోగించుకోవద్దని మంత్రి కోరారు. ప్రజల్లో అనవసరమైన ఆందోళన సృష్టించేలా ఆరోపణలు, ప్రచారం చేయడం సరికాదన్నారు. 'మేం జరిగిన తప్పును అంగీకరించి సరిదిద్దుతున్నాం. ప్రజలను ఇబ్బందుల్లో వదిలేయడం మా ప్రభుత్వ విధానం కాదు' అని స్పష్టం చేశారు. అధికారులపై బాధ్యత నెట్టేసి ప్రభుత్వం చేతులు దులుపుకోదని, సమస్యకు పరిష్కారం చూపించడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

## పొంగులేటి రాజీనామా చేయాలి

అదేవిధంగా నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని వ్యాఖ్యానించారు. రాత్రికి రాత్రే కాలనీల్లో ప్రభుత్వం అమ్మిన భూములు, హెచ్ఎండీఏ అమ్మిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. ' మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు నా చేతిలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తప్పు చేశారు.. సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా? ఇది 30 శాతం గవర్నమెంట్... ఏ పని కావాలన్నా 30శాతం క మీషన్ అడుగుతున్నారని అంటూ విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో ఉందని.. మరి సీఎం ఎక్కడ మీసేవకు వెళ్లి దరఖాస్తు చేసుకున్నారో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. నిషేధిత భూములతో పాటు ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాల నుంచి తొలగించిన భూముల లిస్ట్ను పబ్లిక్ డొమైన్లో పెట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి కలిసి కుట్ర చేస్తున్నారని.. తప్పు వారు చేసి అధికారులపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులూ జాగ్రత్త.. మీరు తప్పు చేస్తే రేపు మీరే బలవుతారు. మీ క మీషన్ల కోసం పెన్ను పోటుతో ప్రజల జీవితాలను బలి చేయొద్దు. రేపు ఎప్పుడు అసెంబ్లీ పెట్టినా నిషేధిత భూములపై ప్రభుత్వాన్ని బీఆరఎస్ నిలదీస్తుంది.. ప్రజలకు అండగా ఉంటుంది. ప్రజల ఆస్తులపై మీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తామంటే పాతర వేస్తారు. ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ పనిచేయట్లేదు... మీ జనతా గ్యారేజ్ తెలంగాణ భవన్ ఎప్పుడూ మీకోసం తెరిచే ఉంటుంది' అని హరీశ్ రావు పేర్కొన్నారు.

## హరీష్ రావు కాదు..అబద్ధాల రావు

మాజీ మంత్రి హరీశ్రావుపై తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. హరీశ్రావు కాదు ఆయన అబద్ధాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని.. దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారని సెటైర్లు గుప్పించారు. మంగళవారం హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని అన్నారు. ఆయన ఎత్తు పెరగడం కాదని.. విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలని మంత్రి వ్యంగ్యంగా మాట్లాడారు. ఎవరికీ అన్యాయం జరగనివ్వోమని అన్నారు. ప్రభుత్వ భూములు కాకపోతే కచ్చితంగా వాటిని 22ఏ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో మాదిరిగా తాము బుకాయించడం లేదని చెప్పారు. కేంద్రం, ఎన్నికల సంఘం, బీఆరఎస్ కలిసి ఓట్లను తొలగించే కుట్రను చేస్తున్నాయని.. వారి పప్పులు ఉడకనివ్వబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి విమర్శించారు.

## బిఆర్ఎస్తో పోలిస్తే రెండింతలుగా కాంగ్రెస్ భూ ఆక్రమణలు

చివరకు ప్రభుత్వమే లేఅవుట్లు వేసి విక్రయించిన భూములను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని ఈటల మండిపడ్డారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం వెనుక భూమాఫియాకు అప్పగించే కుట్ర ఉందని ఆరోపించారు. ధరణి పోర్టల్ను రద్దు చేసినప్పటికీ భూములను లాక్కునే ప్రభుత్వాల విధానంలో ఎలాంటి మార్పు రాలేదని ఈటల విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడితే.. ప్రస్తుతం రేవంత్రెడ్డి ప్రభుత్వం అదే భూములను సెటిల్మెంట్ చేసుకుంటోందని ఆరోపించారు. గతంలో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీఆరఎస్ అభ్యర్థులు ఖర్చు చేసిన డబ్బులు ఇలాంటి భూ దందాల ద్వారా వచ్చినవేనంటూ ఈటల సంచలన ఆరోపణలు చేశారు. గల్ఫ్ ఆయిల్ కంపెనీకి చెందిన భూములు ఫీనిక్స్ కంపెనీ ద్వారా ఎలా చేతులు మారాయో అందరికీ తెలుసని ఈటల పేర్కొన్నారు. ఈ వ్యవహారాల్లో పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పేదలు, రైతులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ మాఫియాలకు కొమ్ముకాయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూ అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అయితే, ఈ సమావేశంలో ఈటల చేసిన ఆరోపణలపై ప్రభుత్వం లేదా సంబంధిత వర్గాల స్పందన వెలువడాల్సి ఉంది.

# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం



చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆరఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆరఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్హౌజ్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రేవంత్రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న గీత కార్మికులకు పెన్షన్లు అందించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఇరిగేషన్ కాల్వలపై ఈత, తాటి చెట్లను పెంచే చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే గౌడ సామాజికవర్గం సహకారంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్కుమార్ గౌడ్తో కలిసి పనిచేస్తున్నామని, తమ కాంబినేషన్లో 2029లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో తెలంగాణ బహుజనుల తెలంగాణగా మారుతుందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సర్వాయి పాపన్న ఆలోచనలకు అనుగుణంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గత పదేళ్ల పాలనపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు కులవృత్తులు చేసుకోవాలని చెప్పారని, తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'కేసీఆర్ది ఫ్యామిలీ జస్టిస్ అయితే.. మాది సోషల్ జస్టిస' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్కు 117 సీట్లు వస్తాయని రేవంత్రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలదేనని, మరోసారి పాత పాలనకు వెళ్లకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కుటుంబంలా పనిచేస్తోందని, ఏ సమస్య ఉన్నా చర్చించి పరిష్కరించుకునే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# ఉద్యమకారుల పోరాటం ఆధారంగా వర్గీకరణ

<u>త్వరలోనే ఉద్యమకారుల గుర్తింపునకు చర్యలు</u>

<u>చైర్మన్ డాక్టర్ కె. కేశవరావుతో కమిటీ సభ్యులభేటీ..</u>

<u>ఉద్యమకారుల వర్గీకరణ ముసాయిదా,</u>

<u>సంక్షేమ విధివిధానాలపై కీలక సమీక్ష</u>

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు గారి నివాసంలో కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కీలక భేటీలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల అమరదీపం వేదికగా 16 రోజుల పాటు 13,000 మందికి పైగా ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, వివిధ జేఏసీలతో నిర్వహించిన విస్తృత సంప్రదింపుల ద్వారా సేకరించిన అభిప్రాయాలు, విజ్ఞప్తుల ఆధారంగా రూపొందించిన 'చర్చలపై ఒక ముసాయిదా నోట' పై ఈ సమావేశంలో క్షుణ్ణంగా చర్చించారు. సేకరించిన క్షేత్రస్థాయి సమాచారం ప్రకారం ఉద్యమకారులను క్రింది గ్రూపులుగా గుర్తించే విధానాన్ని కమిటీ ప్రాథమికంగా పరిశీలించింది. మొదటి కేటగిరీ (అమరుల కుటుంబాలు): ఉద్యమ క్రమంలో అమరులైన వారు సుమారు 1400 మంది వరకు సమాచారం ఉండగా, గతంలో కొందరికి మాత్రమే సహాయం అందింది. మిగిలిన అర్హులైన అమరుల కుటుంబాలను గుర్తించి పూర్తి న్యాయం చేయడం. రెండవ కేటగిరీ (గాయపడిన ఉద్యమకారులు): పోలీసు కాల్పుల్లో, లాఠీచార్జీల్లో శాశ్వత అంగవైకల్యం పొందిన వారు మరియు ఆత్మహత్యాయత్నాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులు. మ డవ కేటగిరీ (జైలు జీవితం గడిపిన వారు): తొలిదశ (1969), మలిదశ ఉద్యమాల్లో ప్రివెంటివ్ కస్టడీ, రిమాండ్, తీవ్ర జైలు శిక్షలు అనుభవించిన విద్యార్థులు, ఉద్యమకారులు. నాల్గవ కేటగిరీ (కేసులు నమోదైన వారు): నాటి ఉద్యమ సమయంలో క్రిమినల్ కేసులు, బెయిలబుల్/నాన్`బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు ఎదుర్కొన్న శ్రేణులు. ప్రత్యేక కేటగిరీలు (సంస్థాగత / క్రియాశీలక శ్రేణులు): కేసులు నమోదు కానప్పటికీ.. ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా ఉద్యమకారులు, ధూమ్`ధామ్ కళాకారులు మరియు వివిధ సంస్థల సభ్యులు. ఉద్యమకారులకు ఈ మ డు విధానాల్లో గౌరవం దక్కాలని కమిటీ స్పష్టం చేసింది. ఉద్యోగులు మరియు వసతి కలిగిన వారు కేవలం 'గుర్తింపు కార్డు / ప్రశంసా పత్రం' ఆశిస్తుండగా.. నిరుపేద, నిరుద్యోగ యువత 250 గజాల ఇంటి స్థలం, నిర్మాణానికి ఆర్థిక సాయం, పెన్షన్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, పిల్లలకు ఉచిత విద్య, స్వయం ఉపాధి రుణాలు కోరుతున్నారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ తరహాలో సంక్షేమ పథకాలకు పూర్తి చట్టబద్ధత కల్పించడంతో పాటు శాశ్వత కమిషన్ లేదా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. సవి క్ష అనంతరం చైర్మన్ కేకే, కమిటీ సభ్యులు తదుపరి చేపట్టవలసిన చర్యలను ఖరారు చేశారు. ఉద్యమకారులు దరఖాస్తు చేసుకోవడానికి త్వరలోనే అధికారిక వెబ్సైట్ / పోర్టల్ ద్వారా అవకాశం కల్పిస్తారు. పారదర్శకమైన ఆన్లైన్ దరఖాస్తు నమ నాను సిద్ధం చేయడం జరుగుతంది. శాసనసభ్యులు , శాసనమండలి సభ్యులతో విస్తృత స్థాయి చర్చలు జరపడం. మిగిలి ఉన్న ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులతో సంభాషణలు పూర్తి చేయడం. ఇప్పటివరకు జరిగిన అన్ని చర్చల సమగ్ర నివేదికను, మినిట్స్ను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమర్పించాలని నిర్ణయించారు.

# ఎల్నినో తరుణంలో ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

**హైదరాబాద్,ఆగస్టు18(నినాదం):**



ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శా▯స్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగుతున్నందున 'తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ' అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటి మట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణెళి నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు. మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కిష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సవిక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు. అయితే జలాశయాల్లో కనిపించే స్థూల నిల్వ శాతాలను మాత్రమే చూపించి పరిస్థితి ఎంతో ఆశాజనకంగా ఉందన్న భావన కలిగించవద్దని అధికారులను మంత్రి హెచ్చరించారు. స్థూల సామర్థ్యం ఎంత? లైవ్ స్టోరేజ్ ఎంత? వాస్తవంగా వినియోగించగల నీరు ఎంత? ఇప్పటికే కేటాయించిన అవసరాలు ఎంత? వాటన్నింటినీ మినహాయించిన తర్వాత సాగునీటికి మిగిలేది ఎంత? అన్న వివరాలు ప్రతి నివేదికలో స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. 2025, 2026 సంవత్సరాల నిల్వలు, ప్రవాహాలను తులనాత్మకంగా అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. Tగిలిన ఖరీఫ్ కాలంలో ప్రభుత్వం ముందున్న లక్ష్యం స్పష్టమని మంత్రి పేర్కొన్నారు. నమ్మదగిన ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకొని నిలువునా ఉన్న పంటలను కాపాడాలని, ప్రవాహాలపై అనిశ్చితి ఉన్న జలాశయాల్లో నీటిని జాగ్రత్తగా సంరక్షించాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు పారదర్శకంగా తెలియజేయాలని ఆదేశించారు. వైరా రిజర్వాయర్ పరిస్థితిని ప్రత్యేకంగా సవిక్షించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, గోదావరి జలాలతో తిరిగి నింపుకునే అవకాశం ఉన్నప్పుడు సాగునీటి విడుదలలో జాప్యం ఎందుకు జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు. సహజ ప్రవాహాలపై మాత్రమే ఆధారపడే జలాశయాల్లో నీటిని పొదుపుగా వినియోగించడం అవసరమేనని, కానీ నమ్మదగిన ప్రత్యామ్నాయ వనరుల నుంచి తిరిగి నింపుకునే అవకాశం ఉన్న చోట సాగునీటిని అనవసరంగా నిలిపివేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. దేవాదుల, నిజాంసాగర్, స్వర్ణ, సదర్మట్ ఆనకట్ట, రామడుగు, బుగ్గలవాగు, రామపల్లి, పాలెంవాగు, గౌరవవరం, పోచారం, రాజీవ్ సాగర్, నెలవాయి, వట్టివాగు, నల్లవాగు, పాల్వాయి పురుషోత్తంరావు (ఎర్రవాగు), చెల్మెల వాగు (ఎన్టీఆర్ సాగర్) ప్రాజెక్టుల పరిధిలో అందుబాటులో ఉన్న నీటి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, సాగునీటి విడుదలకు అవకాశం ఉన్నచోట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సింగూరు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డ్యామ్కు అవసరమైన మరమ్మతులు, పటిష్టీకరణ పనులను వేగవంతం చేయాలని, తాజా నీటి నిల్వలను మరోసారి ధ్రువీకరించి సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇంజినీర్లకు సూచించారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎసఎల్బీసీ) సొరంగం పనుల పురోగతిని కూడా మంత్రి సవి క్షించారు. ఈ సమయంలో ప్రతి టీఎంసీకి లెక్క ఉండాలి... ప్రతి విడుదలకు శా స్త్రీయ కారణం ఉండాలి... ప్రతి నిర్ణయంలో రైతు ప్రయోజనం, ప్రజల తాగునీటి భద్రత ప్రతిబింబించాలి' అన్న దిశలో అధికారులు పనిచేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సవి క్షలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇంజినీర్`ఇన్`చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్`ఇన్`చీఫ్ (అడ్మినిస్ట్రేషన్) టి. శ్రీనివాస్, ఇంజినీర్`ఇన్`చీఫ్ (ఓ అండ్ ఎం, క్వాలిటీ కంట్రోల్) ఆర్. మధుసూదన్ రావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సర్ ప్రక్రియను పొడిగించాలి



టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్లైన్స్తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఎలఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్తో చాలా మంది ఎనుమరేషన్ పామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు. దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వశ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం వికు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతి పౌరుడి ఓటు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోందని అన్నారు. హైదరాబాద్ నగరంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) అనేక ప్రాంతాల్లో ఓటర్ల ఇళ్లకు వెళ్లలేదని మహేశ్కుమార్ గౌడ్ ఆరోపించారు. ముఖ్యంగా పేదలు, వలస కూలీల ఓట్లే పెద్ద సంఖ్యలో తొలగించారని విమర్శించారు. 2002 నాటి ఓటర్ల జాబితా ఎంతమందికి అందుబాటులో ఉందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎలాంటి కారణం లేకుండా 73 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించిందని మహేశ్కుమార్ గౌడ్ ఆరోపించారు. మొత్తంగా 92 లక్షల ఓట్లను ప్రశ్నార్థకం చేశారని పేర్కొన్నారు. డీలిమిటేషన్, పోలింగ్ కేంద్రాల మార్పు కారణంగా 2002 నాటి ఓటర్ల వివరాలతో ప్రస్తుత జాబితాను సరిపోల్చడంలో అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. 2002 నాటి ఓటర్ల జాబితాతో ముడిపెట్టకుండా అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని మహేశ్కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. లక్షలాది మంది ఓట్లను తొలగించి ప్రజాస్వామ్య దేశంగా ఎలా చెప్పుకుంటామని మహేశ్కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణ పక్రియలో జరిగిన తొలగింపులపై సమగ్రంగా పరిశీలించి అర్హులైన ఓటర్లకు తిరిగి ఓటు హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

సంఘాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.తెలంగాణలో ఎసఐఆర్కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో తెలంగాణలో ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లను తొలగించిందని

# తప్పుచేసి ఇప్పుడు సారీ చెబితే ప్రజల బాధలు తీరుతాయా..

- అధికారుల పేర్లు చెప్పి ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోకూడదు
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు
- 22 ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేసి, ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి...
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి, ఆగస్టు 18(నినాదం):** తప్పు చేసి ఇప్పుడు సారీ చెబితే ప్రజల బాధలు తీరుతాయా, భూములను జాబితాలో చేర్చింది ఎవరు? ఎవరు ఆదేశాలతో చేర్చారు? అధికారుల పేర్లు చెప్పి ప్రభుత్వం బాధ్యతను ఇచ్చి తప్పించుకోకూడదని, 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిన భూములను ప్రజల నుంచి కొత్తగా దరఖాస్తులు తీసుకోకుండా, వారిని కార్యాలయాల చుట్టూ తిప్పకుండా స్వయంగా పరిశీలించి తొలగించాలని మాజీ మంత్రి హరీష్‌రావు కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చిన భూములను వెంటనే తొలగించి, ప్రజలకు క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో కీలక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, నందికంటి శ్రీధర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కొత్త సమస్యలను సృష్టిస్తోందని, రాత్రికి రాత్రే కాలనీలకు, కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేరిస్తే ప్రజలు ఎక్కడికి పోవాలి?" అని ప్రశ్నించారు. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యుఎల్సీను రద్దు చేసిన తర్వాత అనేక భూములు పట్టా భూములుగా మారి, ఏళ్లుగా ప్రజలు వాటిపై హక్కులతో నివసిస్తున్నారని తెలిపారు. ఇన్నేళ్లుగా లేని సమస్యను ఇప్పుడు ఎందుకు సృష్టించారని ప్రశ్నించారు. రంగారెడ్డిలో జీవో 7500 ద్వారా మినహాయింపు పొందిన భూములు, మేడ్చల్‌లో వేలాది భూములు, హెచ్ఎండిఏ , హుడా పరిధిలోని భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించారు. ప్రజలకు ముందస్తు సమాచారం లేకుండా భూములను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. భూమిని విక్రయించేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే వరకు తమ భూమి 22ఏ జాబితాలో ఉందనే విషయం కూడా ప్రజలకు తెలియడం లేదన్నారు. తిలక్‌నగర్‌కు చెందిన అశోక్ అనే వ్యక్తి తన 450 గజాల ఇంటిని విక్రయించేందుకు వెళ్లిన సమయంలో అది నిషేధిత జాబితాలో ఉన్నట్లు తెలిసిందని, ఈ ఘటన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు ఉదాహరణగా పేర్కొన్నారు.

బిగ్ టీవీ జర్నలిస్ట్ అశోక్ తనకు ఎదురైన సమస్యను సోషల్ మీడియా ద్వారా వెల్లడించారని, ఆయన ఒక్కరే కాకుండా అనేక మంది జర్నలిస్టులు, సామాన్య ప్రజలు ఇదే తరహా సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా సక్రమంగా పనిచేయడం లేదని విమర్శించారు. 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూముల వివరాలు, తొలగించిన భూముల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచి వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ సంబంధిత మంత్రిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజల్లో అనుమానాలు మరింత బలపడతాయని అన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పు చేసిన కాంగ్రెస్ నాయకులను చట్టపరంగా బాధ్యులను చేస్తాం. 22 ఏ నిషేధిత భూముల సమస్యపై అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు అండగా నిలుస్తాం అని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, 22ఏ సమస్యతో బాధపడుతున్న వారు తమ సమస్యలను బీఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అనంతరం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో 22ఏ నిషేధిత భూముల జాబితా కారణంగా 30 వేల కుటుంబాలు తీవ్ర ఇబ్బందిగా ఎదుర్కొంటున్నాయని, ఎన్నో ఏళ్లుగా పేద, మధ్యతరగతి ప్రజలు కష్టపడి సంపాదించి కొనుగోలు చేసిన భూములను అవసరాల కోసం విక్రయించేందుకు వెళ్లినప్పుడు అవి 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నాయని తెలియడంతో రిజిస్ట్రేషన్ జరగక ఫీవర్ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల వివాహాలు ఉన్నత విద్య, వైద్య ఖర్చులు, ఇతర అత్యవసర అవసరాల కోసం తమ సొంత ఆస్తులను విక్రయించుకోవాలనుకున్న రిజిస్ట్రేషన్లు జరగక ప్రజలు నష్టపోతున్నారని, ప్రభుత్వం ఈ సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి 22ఏ నిషేధిత జాబితాను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, జగదీష్ గౌడ్, శిరీష జితేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జీకే హనుమంతరావు, జె.ఎ.సి. వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, భాగ్యనంద్ రావు, ఉస్మాన్, శివ కుమార్ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చిన్నం శ్రీనివాస్, రమేష్, రాజు యాదవ్, శోభన్ బాబు, ఢిల్లీ పరమేష్, సురేష్, బాలకృష్ణ, ఫరీద్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, జక్కుల కిరణ్, అనిల్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ యాదవ్, కిట్టు, బిక్షపతి, కనకరాజు, ఖలీల్, భాగ్యనందరావు, దినేష్, నవాబ్, మహేష్, మారుతి ప్రసాద్, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, 22 ఏ నిషేధిత జాబితా బాధితులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 20లోపు పీఆర్సీ ప్రకటించి అమలు చేయాలి


- నర్రా శేఖర్ రెడ్డి



**చింతపల్లి, ఆగస్టు 18 (నినాదం):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) పిలుపు మేరకు చేపట్టిన నాలుగు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఆదర్శ, సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం విధులకు హాజరయ్యారు. భోజన విరామ సమయంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఇదే సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ సానుకూల స్పందన రాకపోవడంతో అనివార్యంగా నాలుగు దశల పోరాట కార్యక్రమాన్ని ప్రకటించాల్సి వచ్చిందన్నారు. ఆగస్టు 20లోపు పీఆర్సీ నివేదికను తెప్పించి, 01.07.2023 నుంచి పీఆర్సీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులతో పాటు సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ మినిమం టైం స్కేల్‌ను వెంటనే వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ పోస్టులను భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని కోరారు. రేషనలైజేషన్ జీఓ 25ను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను, 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులను కేటాయించాలని అన్నారు. గురుకులాలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 హెడ్ కింద వేతనాలు చెల్లించాలని, అందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల కుదింపు ప్రక్రియను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీఓ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని ఆయన కోరారు. పీఆర్సీ అమలు చేసేంత వరకు జిల్లాలోని ఉపాధ్యాయులందరూ ప్రతిరోజూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని నర్రా శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆగస్టు 20లోపు ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వెలువడకపోతే ఆగస్టు 21న జిల్లా కేంద్రాల్లో, ఆగస్టు 29న రాష్ట్ర కేంద్రంలో వేలాది మంది ఉపాధ్యాయులతో మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల నరసింహ, జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి, జిల్లా ఎఫ్‌డబ్ల్యూఎఫ్ బాధ్యులు గనిమళ్ళ శ్రీరాములు, గోన దేవకుమార్, మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్ బాబు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్ కొండ్రపల్లి మోహన్, సీనియర్ నాయకులు దొడ్డి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# 22ఏలో పొరపాటున నమోదైతే పరిశీలిస్తాం

- ప్రజలు ఆందోళన చెందవద్దు
- రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి



**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 18 (నినాదం) :** ప్రభుత్వ భూములు, ఆస్తులు మినహా 22ఏ నిషేధిత జాబితాలో పొరపాటున నమోదైన పట్టా భూములను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగదని ఆయన భరోసానిచ్చారు. మంగళవారం శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ రికార్డుల నిర్వహణ, 22ఏ జాబితాకు సంబంధించిన అంశాలు, ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులు, రికార్డుల సవరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 22ఏ జాబితాలో నమోదైన భూములకు సంబంధించి కొన్ని సందర్భాల్లో పాత, కొత్త సర్వే నంబర్ల మార్పులు, సరిహద్దులు, భూముల విభజన తదితర వివరాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కేవలం ఒకే రికార్డును ఆధారంగా కాకుండా, పహాణీలు, రిజిస్ట్రేషన్ రికార్డులు, పాత సర్వే నంబర్లు, సర్వే రికార్డులతో పాటు హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయస్థానాల తీర్పులను కూడా పరిగణనలోకి తీసుకుని వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు.

**యూఎల్‌సీ, హెచ్ఎండీఏ భూములపై ప్రత్యేక పరిశీలన**

పట్టణ ప్రాంతాల్లో గతంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ కు సంబంధించిన భూముల రికార్డులను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జీవో 765 వంటి ప్రభుత్వ ఉత్తర్వులు, గతంలో జరిగిన విముక్తి (డిప్రెషన్) ప్రక్రియలను పరిశీలించి అర్హత ఉన్న భూములపై నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే హెచ్ఎండీఏ పరిధిలోని భూములకు సంబంధించి కూడా రికార్డులను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో భూ రికార్డులను సవరించుకోనివారు లేదా సంబంధిత ప్రక్రియ పూర్తి కానివారు.. నిబంధనల ప్రకారం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, రెవెన్యూ అధికారులను సంప్రదించి తమ భూ రికార్డులను పరిశీలించుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న రికార్డులు, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

Chola
Enter a better life

# చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, C54 & 55, సూపర్ B-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032. T.N.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ ఛార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 8(6) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్నిబట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/ న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు)**, ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **https://www.cholamandalam.com & www.auctionfocus.in**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] [illegible] | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు): **HL05CTP000062838** 1. శ్రీ/ఎంఎస్ గంగ్ కేతావత్ 2. శ్రీ/ఎంఎస్ కేతావత్ సరోజ చిరునామా (ఇరువురి నివాసం): 1-120, మైసిగండి, కడ్తాల్, మహబూబ్‌నగర్, తెలంగాణ, తుల్జా భవానీ దేవాలయం, కందుకూరు, తెలంగాణ - 509358 మరియు సర్వే నెం. 383, ప్లాట్ నెం. 18 కడ్తాల్, మైసిగండి, రంగారెడ్డి, తెలంగాణ, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, కుడి వైపు కందుకూరు -509358. | తేది: 28.05.2026 నాటికి రూ. 20,21,798/- (రూపాయలు ఇరవై లక్షల ఇరవై ఒక వేల ఏడు వందల తొంభై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండలం, మైసిగండి గ్రామ పంచాయతీ క్రింద, కడాల్ గ్రామంలో గల సర్వే నెం. 383లో పడ్‌సూరి ప్యారడైజ్‌లోని 176 చ.గ.ల విస్తీర్ణము ఖాళీ ప్లాట్ నెం. 18 యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల భూమి, **పడమర:** 33 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 19, **దక్షిణం:** ప్లాట్ నెం. 17. పైన తెలిపిన సంవత్సరం, నెల, రోజున డిపాజిటర్ సాక్షిగా అతను/ ఆమె స్వయంగా సంతకంచేసారు. | [illegible] | రూ. 53,10,000/- (రూపాయలు యాభై మూడు లక్షల పది వేలు మాత్రమే) / రూ. 5,31,000/- (రూపాయలు ఐదు లక్షల ముప్పై ఒక్క వేలు మాత్రమే) | 22.09.2026 న మ.02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపుతో) |
| 2. | రుణ ఖాతా నం.(లు): **HL23DCH000107110** 1. శ్రీ/ఎంఎస్ పస్నీరు మధులత 2. శ్రీ/ఎంఎస్ పస్నీరు కుమార్ చిరునామా (ఇరువురి నివాసం): ఇం.నెం. 12-1-201, ప్లాట్ నెం. 130/131 రోడ్ నెం. 10, కృషి నగర్ బండ్లగూడ, ఢిల్లీ వాలా స్వీట్స్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ - 500068 మరియు ఫ్లాట్ నెం.401, మూడవ అంతస్తు, ఇం.నెం. 10-6-286/401, ప్లాట్ నెం.లు 40 మరియు 41, వార్డు నెం.10, బ్లాక్ నెం.6, సాయి నగర్ కాలనీ, జిహెచ్ఎంసి, సిరి సాయి రెసిడెన్సీ, లింగోజిగూడ గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500035. | తేది: 28.05.2026 నాటికి రూ. 20,08,835/- (రూపాయలు ఇరవై లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై ఐదు మాత్రమే) | జిహెచ్ఎంసి, ఎల్‌బి నగర్ సర్కిల్ క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, లింగోజిగూడ గ్రామం, సాయినగర్ కాలనీ, బ్లాక్ నెం. 6, వార్డు నెం. 10లో గల సర్వే నెం. 2లోని ప్లాట్ నెం.లు 40 మరియు 41లపై 507 చ.గ.లలో 21 చ.గ.లు లేదా 17.56 చ.మీ.ల విస్తీర్ణము భూమి అవిభాజ్యవాటాతో 640 చ.అ.లు (కామన్ ఏరియాలతో కలిపి) ప్లింత్ ఏరియా కలిగిన సిరి సాయి రెసిడెన్సీ పేరు గల సదరు కాంప్లెక్స్‌లో మున్సిపల్ ఇం.నెం. 10-6-286/401 (పిటిఐఎన్ 1031003524) గల 3వ అంతస్తులో ఫ్లాట్ నెం. 401 యావత్తు. **మొత్తం భూమికి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 38 & 39, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 42 మరియు ప్లాట్ నెం. 37 భాగము, **పడమర:** 30' వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ నెం. 401 సరిహద్దులు: ఉత్తరం:** మెట్లు మరియు ప్యాసేజ్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశము, **తూర్పు:** ఫ్లాట్ నెం. 2(402), **పడమర:** ఖాళీ ప్రదేశము. | [illegible] | రూ. 24,64,000/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై నాలుగు వేలు మాత్రమే) / రూ. 2,46,400/- (రూపాయలు రెండు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందలు మాత్రమే) | 22.09.2026 న మ.02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపుతో) |
| 3. | రుణ ఖాతా నం.(లు): **HL05MIR000056304 & HL31MIR000124167** 1. శ్రీ/ఎంఎస్ పుట్టూరి శ్యామ్‌సుంధర్ రెడ్డి (అలియాస్) శ్యామ్‌సుంధర్ రెడ్డి పుట్టూరి 2. శ్రీ/ఎంఎస్ పుట్టూరి గీత (అలియాస్) గీత పుట్టూరి చిరునామా (ఇరువురి నివాసం): క్ర. సం. 1 & 2 కోసం : ఇం.నెం. 3-103/ఏ, పెద్దగూడెం, సిర్సనగండ్ల, పెద్దవూర మండలం, నల్గొండ జిల్లా, స్కూల్ దగ్గర, నల్గొండ, తెలంగాణ-508266. మరియు: ఇం.నెం.3-103/బి, 409/3, పెద్దగూడెం, పెద్దవూర నల్గొండ, 508266. | తేది: 15.05.2026 నాటికి రూ. 37,84,851/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఎనభై నాలుగు వేల ఎనిమిది వందల యాభై ఒకటి మాత్రమే) | డాక్యుమెంట్ నెం.1324 ఆఫ్ 2024, ఎస్ఆర్ఓ నిడమనూరు క్రింద నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం, శిరసానగండ్ల గ్రామం వద్దగల 544.05 చ.గ.ల విస్తీర్ణానికి సర్వే నెం.409/3 లో నివాస ఇల్లు ప్లాట్. **సరిహద్దులు: తూర్పు:** సిసి రోడ్డు, **పడమర:** కున్‌రెడ్డి లుట్మాక రెడ్డి భూమి, **ఉత్తరం:** ప్రభుత్వ పాఠశాల, **దక్షిణం:** పుట్టూరి నారాయణరెడ్డి భూమి. | [illegible] | రూ. 49,69,000/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల అరవై తొమ్మిది వేలు మాత్రమే) / రూ. 4,96,900/- (రూపాయలు నాలుగు లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందలు మాత్రమే) | 22.09.2026 న మ.02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపుతో) |
| 4. | రుణ ఖాతా నం.(లు): **HL04ALG000054698** 1. శ్రీ/ఎంఎస్ నిఖిల్ కుమార్ అలిసరి 2. శ్రీ/ఎంఎస్ చంద్ర అలిసరి (అలియాస్) చంద్రకాంత్ అలిసరి 3. అలిసరి జ్యోతి చిరునామా (అందరి నివాసం): ఇం. నం. 6-3-364, సావర్కర్ నగర్, నల్గొండ-508 001, ఆర్యసమాజం దగ్గర, నల్గొండ, తెలంగాణ-508001; మరియు: ప్లాట్ నెం. 42 (దక్షిణం వైపు), సర్వే నెం. 434/ఎ3, 434/బి & 435/ఎ, 435/బి, వార్డ్ నెం. 4, బ్లాక్ నెం. 11, చైతన్య పూరి కాలనీ, గంధవారిగూడెం ఏరియా, నల్గొండ టౌన్, మైసయ్య ఫంక్షన్ హాల్ దగ్గర, నల్గొండ-508 001. | తేది: 08.05.2026 నాటికి రూ. 24,02,582/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల రెండు వేల ఐదు వందల ఎనభై రెండు మాత్రమే) | ఆర్‌సిసితో రూఫ్, 1153.00 చ.అ.ల ప్లింత్ ఏరియా, 140.00 చ.గ.లు = 117.05 చ.మీ.ల ప్లాన్ ప్రకారం మొత్తం ఏరియాకు చెందిన నివాసపు జోన్‌లో సర్వే నెం.లు 434/ఎ3, 434/ఎ, 435/ఎ & 435/ఎ లలో ప్లాట్ నెం.42 (దక్షిణ భాగం)లో మున్సిపల్ డోర్ నెం. 4-11-108/47/ఆర్11 గల ఇల్లు. **సరిహద్దులు: ఉత్తరం:** ఇతరుల ప్లాట్ నెం.42 యొక్క భాగము, **దక్షిణం:** ప్లాట్ నెం.43, **తూర్పు:** ప్లాట్ నెం.69, **పడమర:** 30'.0" వెడల్పు రోడ్డు. | [illegible] | రూ. 32,55,300/- (రూపాయలు ముప్పై రెండు లక్షల యాభై ఐదు వేల మూడు వందలు మాత్రమే) / రూ. 3,25,530/- (రూపాయలు మూడు లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ముప్పై మాత్రమే) | 22.09.2026 న మ.02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపుతో) |
| 5. | రుణ ఖాతా నం.(లు): **LAP1HBD000197519** 1. శ్రీ/ఎంఎస్ ఎంగండ్ల ప్రవీణ్ కుమార్ 2. శ్రీ/ఎంఎస్ ఎనుగండుల మణెమ్మ ఇరువురి (ఇరువురి చిరునామా): ఇంటి నం. 3-47/9/బి, గోకుల నగర్, మెదక్ రోడ్, సర్నాపూర్ అమ్మ హాస్పిటల్, మెదక్, తెలంగాణ - 502313. మరియు: ఇంటి నం. 3-47/9/బి, సర్వే నం. 734/2/బి2 మరియు 734/2/బి2/3, సర్నాపూర్ మున్సిపాలిటీ, ఎన్.ఎ. సర్నాపూర్ గ్రామం, సర్నాపూర్ మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ-502313. | తేది: 13.04.2026 నాటికి రూ. 21,02,129/- (రూపాయలు ఇరవై ఒక లక్షల రెండు వేల నూట ఇరవై తొమ్మిది మాత్రమే) | **ఆస్తి షెడ్యూల్ - 1 :** మెదక్ జిల్లా, సంగారెడ్డి, మెదక్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్.ఆర్.ఓ సర్నాపూర్ అధికార పరిధి క్రింద మెదక్ జిల్లా, సర్నాపూర్ మండలం, సర్నాపూర్ పట్టణం & మున్సిపాలిటీ లోగల సర్వే నం. 734/2/ఎ2/3 లలో 28 చ.గ.లు లేదా 23.02 చ.మీ.ల.కు సమానమైన విస్తీర్ణం స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** గొల్ల మల్లేష్ ప్లాట్, **దక్షిణం:** 18 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** కొనుగోలు దారుని ప్లాట్, **పడమర:** విక్రయదారుని ప్లాట్. **ఆస్తి షెడ్యూల్ - 2 :** మెదక్ జిల్లా, సంగారెడ్డి, మెదక్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్.ఆర్.ఓ సర్నాపూర్ అధికార పరిధి క్రింద, మెదక్ జిల్లా, సర్నాపూర్ మండలం, సర్నాపూర్ పట్టణం & మున్సిపాలిటీ లోగల సర్వే నం. 734/2/ఎ2 లలో 151.25 చ.గ.లు విస్తీర్ణం ప్లింత్ ఏరియా ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, 1361.25 చ.అ.లు. మరియు మొదటి అంతస్తు, 1361.25 చ.అ.లు మొత్తం 2722.5 చ.అ.లతో ఇంటి నం. 3-47/9/బి, పిటిఐఎన్ నం. 1225105320 గల స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** గొల్ల మల్లేష్ భూమి, **దక్షిణం:** 18 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** దత్తు ప్లాట్, **పడమర:** కమ్మరి శ్రీ ప్రసాద్ ప్లాట్. | [illegible] | రూ. 57,86,129/- (రూపాయలు యాభై ఏడు లక్షల ఎనభై ఆరు వేల నూట ఇరవై తొమ్మిది మాత్రమే) / రూ. 5,78,612.90 (రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల పన్నెండు మరియు పైసలు తొంభై మాత్రమే) | 22.09.2026 న మ.02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపుతో) |
| 6. | రుణ ఖాతా నం.(లు): **HL10SDD000027977** 1. శ్రీ/ఎంఎస్ మొహియుద్దీన్ ఖాదర్ 2. శ్రీ/ఎంఎస్ మస్రత్ బేగం చిరునామా (ఇరువురి నివాసం): ఇం.నెం.1-154 మోమిన్‌పేట్ గ్రామం మరియు మండలం, మోమిన్‌పేట్, మసీద్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 501202. మరియు: ప్లాట్ నెం.లు 14&15, సర్వే నెం.341 మోమిన్‌పేట్ గ్రామం & గ్రామపంచాయతీ, మోమిన్‌పేట్ మండలం, వికారాబాద్ జిల్లా, మజీద్, కె.వి. రంగారెడ్డి 501202. | తేది: 08.05.2026 నాటికి రూ. 20,79,259/- (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై తొమ్మిది వేల రెండు వందల యాభై తొమ్మిది మాత్రమే) | తెలంగాణ, వికారాబాద్ జిల్లా, మోమిన్‌పేట మండలం వద్దగల 436.99 చ.గ.ల మొత్తం విస్తీర్ణంతో భూమి ఏరియా, 253.66 చ.గ.ల భూమి ఏరియా విస్తీర్ణంతో ప్లాట్ నెం.15 & 183.33 చ.గ.ల భూ విస్తీర్ణంతో ప్లాట్ నెం.14, సర్వే నెం.341 గల ఖాళీ ప్లాట్, **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.13, **పడమర:** పొరుగువారి భూమి, **ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు. పైన తెలిపిన సంవత్సరం, నెల, రోజున డిపాజిటర్ సాక్షిగా అతను/ ఆమె స్వయంగా సంతకంచేసారు. | [illegible] | రూ. 81,66,764/- (రూపాయలు ఎనభై ఒక్క లక్షల అరవై ఆరు వేల ఏడు వందల అరవై నాలుగు మాత్రమే) / రూ. 8,16,676.40 (రూపాయలు ఎనిమిది లక్షల పదహారు వేల ఆరు వందల డెబ్బై ఆరు మరియు పైసలు నలభై మాత్రమే) | 22.09.2026 న మ.02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపుతో) |

తనిఖీ తేది & సమయం : 18.09.2026 న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-

పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 21.09.2026 న సా.05.00 గం॥ల వరకు.

* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారులు శ్రీ మొహమ్మద్ ఇమ్రాన్, మొబైల్ నం. 9640992929, ఇమెయిల్ ఐడి : mohammedimrana@chola.murugappa.com / శ్రీ వడ్డే శ్రీనివాస్ రెడ్డి, మొబైల్ నం. 9502143193, ఇమెయిల్ ఐడి : vaddesr@chola.murugappa.com వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

తేది: 18.08.2026
ప్రదేశం: రంగారెడ్డి/ నల్గొండ/ మెదక్/ వికారాబాద్, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

## ఫారం నం. INC-26

(కంపెనీలు (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30 అనుసరిస్తూ)
కంపెనీ నమోదిత కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడం కోసం వార్తా పత్రికలో ప్రచురించుటకు ప్రకటన
**కేంద్ర ప్రభుత్వం, రీజినల్ డైరెక్టర్, సౌత్‌ఈస్టర్న్ రీజియన్ డైరెక్టరేట్ సమక్షములో**
3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500068, తెలంగాణ రీజియన్
కంపెనీలు (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30(5)(ఎ) మరియు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13(4), కంపెనీల చట్టం, 2013 విషయంలో
మరియు
ఓడ్నోనిక్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నమోదిత కార్యాలయం : పి నెం 36, ఇ.నెం. 4-22/1, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500068 వద్ద కలిగి ఉన్న విషయంలో
...పిటిషనర్

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టము 2013లోని సెక్షన్ 13 క్రింద 17.08.2026న జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో జారీ చేసిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పులను ఖరారు చేయమని కోరుతూ కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని **"తెలంగాణ రాష్ట్రం"** నుండి **"మహారాష్ట్ర రాష్ట్రం"** కు మార్చుటకు వీలు కల్పిస్తూ, కేంద్ర ప్రభుత్వం వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ప్రతిపాదించినారు.
కంపెనీ నమోదిత కార్యాలయం తెలిపిన మార్పు యొక్క ప్రతిపాదనకు ఎవరైనా ప్రభావితం అగు వ్యక్తి యొక్క ఆసక్తి, ఏవైనా అభ్యంతరములు ఉన్నచో వారి వ్యతిరేకతకు సంబంధించి తగిన నిరూపణతో అతను/ ఆమె యొక్క ఆసక్తి స్వభావం తెలుపుతూ అఫిడవిట్ ద్వారా మద్దతుతో అతను/ ఆమె ఆక్షేపణలను రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సంబంధిత **రీజినల్ డైరెక్టర్, సౌత్‌ఈస్టర్న్ రీజియన్ డైరెక్టరేట్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500068, తెలంగాణ రీజియన్** చిరునామా వద్ద **రీజినల్ డైరెక్టర్** కు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజులలోపుగా పంపవలెను లేదా అందజేయుటకు కారణం తెలుపుతూ లేదా ఇన్వెస్టర్ కంప్లైంట్ ఫారం దాఖలు చేయడం ద్వారా కంపెనీ యొక్క **MCA-21 పోర్టల్ (www.mca.gov.in)** కు కూడా పంపవచ్చును మరియు పిటీషనర్ / దరఖాస్తుదారు కంపెనీ కాపీని క్రింద తెలిపిన కంపెనీ యొక్క నమోదిత కార్యాలయమునకు కూడా పంపవలెను:
**"పి నెం 36, ఇ.నెం. 4-22/1, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ - 500068, ఇండియా"**

దరఖాస్తుదారు తరపున మరియు కొరకు
ఓడ్నోనిక్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సం/- యోగేష్ నారాయణ్ పాటిల్
డైరెక్టర్
DIN: 02000679

తేది: 18.08.2026
ప్రదేశం: హైదరాబాద్

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VI ADDITIONAL JMFC: MEDCHAL & MALKAJGIRI DISTRICT, UPPAL, AT: MEDIPALLY.**
**O.S.NO. 405 OF 2026.**

Between:
1) BANDI NAGA LAKSHMI, w/o. Late Bandi Samba Siva Rao, aged about 63 years, Occupation: House Wife,
2) BANDI KALYAN KUMAR, S/O Late Bandi Samba Siva Rao, Aged about 45 years, occupation: Private employee,
3) BANDI KRISHNA CHAITANYA, S/O Late Bandi Samba Siva Rao, Aged about 42 years, occupation: Private employee,
The above all are Permanently, R/o. H. No. 3-11-30/A, Mallapur, KLReddy Nagar, Uppal, Ranga Reddy,Telangana 500076.
..... PLAINTIFFS
And
1) The tahsildar,
Uppal Mandal & Municipality,
Medchal & Malkajigiri District.
2) All Concerned
..DEFENDANT Nos. 1 & 2

PUBLICATION
Please take that the above-named petitioners have filed above suit for declaration of legal heirs of the deceased Bandi Samba Siva Rao Died on 7/4/2026. The said petition was posted on 7/8/2026 for any objections over the petition and for appearance. Your requested to be present before the abovementioned court **on 7/9/2026 at 10.30 a.m.** in person or through an advocate. Failing which you will be set exparte, and petition will be proceeded against you in your absence.

By order of court.
**S. Arun Satya Prasad, Advocate,**
Secunderabad. PH: 8008059359.
Counsel for plaintiffs.

## ఇందిరా నగర్ బస్తీ కరెంట్ సమస్యలు పరిష్కరించాలని వినతి



**రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( నినాదం ):** రాజేంద్రనగర్ సర్కిల్ 123 డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ బస్తీ లో ఎదుర్కొంటున్న విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బస్తీ వాసులు విద్యుత్ శాఖ ఎస్ ఈ వినతి పత్రాన్ని అందించారు. మంగళవారం బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు హరీష్ గౌడ్ మాట్లాడుతూ.... ఇందిరా నగర్ బస్తీ లో దాదాపు 400 కుటుంబాలు నివాసం ఉంటున్నారని, వారికి సరైన విద్యుత్ సరఫరా సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఈ విషయాన్ని ఏ ఈ రమేష్ దృష్టి కి తీసుకెళ్లారని పేర్కొన్నారు. బస్తివాసుల సమస్యల తీవ్రత ను గుర్తించిన ఎస్ ఈ , విద్యుత్ సమస్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే బతికి మెరుగైన సరఫరా అందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రెసిడెంట్ లక్ష్మణ్, శివకుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే కృష్ణారావు పర్యటన

### మౌలిక వసతుల కల్పనకు పీఠపీట



**కూకట్ పల్లి, ఆగస్టు 18 (నినాదం) :** కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్ ఈ-బ్లాక్‌లో మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో నెలకొన్న రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారంపై అధికారులతో చర్చించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత రాకుండా చూస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం కాముని చెరువు అభివృద్ధి పనులను పరిశీలించి, హెచ్ఎండీఏ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు నాలా రిటర్నింగ్ వాల్ పనులను త్వరగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి రాజీ పడబోమన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అల్లాపూర్ డివిజన్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు విజయ వంతంగా చేపట్టామని గుర్తుచేశారు. అయితే, అప్పట్లో మంజూరైన నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో పడిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, వీరారెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ డి పి ఎస్ అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా క్రైమ్ టీంకు శిక్షణ




**వికారాబాద్, ఆగస్టు 18(నినాదం ):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా ఐ పి ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా క్రైమ్ టీం అధికారులకు ఎన్ డి పి ఎస్ కేసులపై ప్రత్యేక అవగాహనా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ డి పి ఎస్ కేసుల దర్యాప్తు విధానం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మార్గాల గుర్తింపు, నిందితులపై నిఘా, సాంకేతిక ఆధారాల వినియోగం, మాదకద్రవ్యాల స్వాధీనం మరియు చట్టపరమైన నిబంధనలపై అధికారులకు అవగాహన కల్పించారు. జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా మరియు వినియోగాన్ని అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా పకడ్బందీగా పనిచేయాలని, అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు మరియు నెట్‌వర్క్‌లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ సూచించారు. డ్రగ్ ఫ్రీ క్రైమ్ ఫ్రీ వికారాబాద్ లక్ష్యంతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, జిల్లా క్రైమ్ టీం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత



**మల్కాజిగిరి, ఆగస్టు 18( నినాదం):** నిత్యం సమాజ సేవలో భాగస్వాములవుతున్న కార్మికులను గౌరవించుకోవడం మనందరి బాధ్యతని మౌలాలి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ అన్నారు. శ్రావణ మాస బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని మౌలాలి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ నివాసంలో బోనాల వేడుకలను భక్తిశ్రద్దలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. మౌలాలి ప్రాంతంలోని పని చేస్తున్న జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

# అడ్వాన్స్ టెక్నాలజీతో విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం





## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మణుగూరు ఆగస్టు 18 (నినాదం):** రాష్ట్రంలో ఐటిఐ-ఏ టి సి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో అత్యున్నత పురస్కారం సాధించిన విద్యార్థులను విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనులు మరియు భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ఉన్న ఐటిఐ-ఏ టి సి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో అత్యుత్తమైన టెక్నాలజీతో వాహనాలు తయారు చేసిన విద్యార్థులను ఆయన అభినందిస్తూ, వారు తయారు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ వాహనాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 119 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఉన్నాయని, ఈ సెంటర్లో నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వము 4వేల కోటి రూపాయలు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోచింగ్ తీసుకునే విద్యార్థుల మధ్య ఇన్వెన్షన్ పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విదేశీయులైన జపాన్, జర్మనీ టాటా కం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. మణుగూరు ఏటీసీ సెంటర్లో విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రికల్ వాహనాలను పరిశీలించి, విద్యార్థులు సృజనాత్మకతను తయారు చేసిన వాహనాలతో చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అలాగే ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచర్ తప్పకుండా అమలు చేస్తున్నారని అని పేర్కొన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఎన్నికల హామీలు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో, లక్ష ఉద్యోగాలను నిరుద్యోగులకు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఐటిఐ ఐటిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో చదివే విద్యార్థులకు, నెలకు ₹2,000 స్టైఫండ్ పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వము ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని వాటికి నెల నెల 6000 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ప్రసంగిస్తూ సింగరేణి గనులు, బి టీ పి ఎస్, భారజల కర్మాగారం, బూర్గంపాడు మండలం లో ఐటిసి పేపర్ మిల్లు, పాల్వంచలో నవభారత్, కేటీపీఎస్ వంటి పరిశ్రమలు ఉన్నందున స్థానిక యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందిస్తే విస్తృత స్థాయి ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు. మణుగూరు ఏటీసీ సెంటర్లో 244 మంది ఉండగా అందులో ఐటిఐలో 168 మంది, మొత్తం 412 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే ఇందులో 50 మంది శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్లకు అభినందన పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ అంకిత్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కాలేజీ ఎడిసి కాలేజీలకు సంబంధించిన ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్సు సిబ్బంది పాల్గొనగా, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు సర్పంచులు పాల్గొన్నారు.



# ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు సరి చూసుకోవాలి

### ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ ప్రతినిధులు తోడ్పడాలి

### అర్హులందరూ ఓటర్లుగా ఉండేందుకు సహకరించాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల బ్యూరో ఆగస్టు 18( నినాదం )** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించినందున, ఓటర్లందరూ పోలింగ్ స్టేషన్ల వారీగా ఉన్న లిస్టులో తమ పేర్లను సరి చూసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఐఆర్ పై జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు, పుట్టిన తేదీ, చిరునామా, తదితర అంశాలు తప్పుగా నమోదయి ఉన్నవాళ్లు సెప్టెంబర్ 16వ తేదీలోగా తమ అభ్యంతరాలను తెలియజేస్తే సంబంధిత అధికారులు సరి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 63,925 మంది ఓటర్లు ఎన్యుమరేషన్ పత్రాలను ఫిలప్ చేసి ఇవ్వలేదని, వీరంతా అర్హులైన ఓటర్లై ఉంటే సంబంధిత అధికారులను సంప్రదిస్తే తుది ఓటరు జాబితాలో నమోదవుతారని చెప్పారు. అదే విధంగా సుమారు 1.25 లక్షల మంది ఓటర్లు అనమలిస్ లిస్టులో ఉన్నారని, వీరంతా ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి సమర్పించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎవరికైనా ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత తహసీల్దారుల, ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తారని పేర్కొన్నారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగింపబడకుండా ఉండేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఇతర అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల భోజనంపై ఫిర్యాదులు

### పవన్ సాయి ఎంటర్ప్రైజెస్ మెస్‌లో తనిఖీలు

**కొత్తగూడెం ఆగస్టు 18 (నినాదం):** కార్మికులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రతపై ఫిర్యాదులు రావడంతో సింగరేణి కొత్తగూడెం ఏరియా వి కే సి ఎం ఓపెన్ కాస్ట్ గని ఆవరణలో పవన్ సాయి ఎంటర్ప్రైజెస్ మెస్‌లో ఆహార భద్రతాధికారులు తనిఖీలు నిర్వహించారు. కార్మిక సంఘాల నాయకుల ఫిర్యాదు మేరకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శరత్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. మెస్‌లో తయారు చేస్తున్న ఆహారం, వంటశాల పరిసరాలను పరిశీలించిన అధికారులు పలు ఆహార పదార్థాల నమూనాలను సేకరించారు. భోజనం తయారీలో వినియోగిస్తున్న వివిధ రకాల ముడి సరుకులను కూడా పరీక్షల నిమిత్తం సేకరించినట్లు తెలిసింది. మెస్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.



**గతంలోనూ పురుగులపై ఆందోళనలు.. చర్యలు ఎక్కడ?**

పవన్ సాయి ఎంటర్ప్రైజెస్ మెస్‌లో గతంలోనూ భోజనంలో పురుగులు కనిపిస్తున్నాయని, అపరిశుభ్రమైన ఆహారం అందిస్తున్నారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేసినట్లు కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. అప్పట్లోనే ఫిర్యాదులు వచ్చినప్పటికీ తగిన చర్యలు ఎందుకు తీసుకోలేదనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. తాజాగా నిర్వహించిన తనిఖీల్లో సేకరించిన ఆహార నమూనాల పరీక్షల ఫలితాలు, అధికారుల తదుపరి చర్యలపై కార్మికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గతంలో ఇదే మెస్ లో వంట చెరకుగా అడవిలోని కలపను వాడుతున్నారని అటవీ అధికారులు, డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్స్ వాడుతున్నారని రెవిన్యూ అధికారులు దాడులు నిర్వహించగా సదరి యాజమాన్యం వారిని మేనేజ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇప్పుడు కూడా సదరు యాజమాన్యం అధికారులను మేనేజ్ చేసి తమ తప్పులు బయటికి రాకుండా చూసుకుంటుందా అనే అనుమానాలను కార్మిక సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇటువంటి వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని, కార్మికుల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశం కావడంతో మెస్ నిర్వహణపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 (నినాదం)** సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాగించిన పోరాటాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని, అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం సమాజానికి చిరస్మరణీయమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ముఖ్య అతిథిగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,...... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు లభించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, ఆయన చూపిన సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, సమాజంలో వివక్షకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషిని నేటి తరానికి తెలియజేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, బిసి సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, గౌడ కుల సంఘాల నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులర్పించారు.



# మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు18(నినాదం):** మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక సమానత్వం, బడుగు–బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. జానయ్య, నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, పోలంపల్లి నాగరాజు గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, గజ్జెల్లి వెంకన్న, నూతి సత్యనారాయణ గౌడ్, వూడుగు శ్రీనివాస్ గౌడ్, బొలిగాని శ్రీనివాస్ గౌడ్, బిచ్చాల తిరుమలరావు గౌడ్, మారగాని సుదర్శన్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్, మూడు ముంతల గంగరాజు గౌడ్, కొమిలి శ్రీనివాస్ గౌడ్, జి. శ్రీనివాసరావు, మార్కం లింగయ్య గౌడ్, దాసరి శ్రీరాములు గౌడ్, అల్లిక అంజయ్య, పగడాల నాగరాజు, గుడిద శ్రీనివాస్, వట్టికూటి ఉమాదేవి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, రుద్ర ప్రదీప్, మొక్క శేఖర్ గౌడ్, బిసి కుల సంఘ నాయకులు, వెనుకబడిన తరగతుల కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నినాదం దినపత్రికలో వచ్చిన వార్త కథనానికి వివరణ



**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 (నినాదం)** నాగర్ కర్నూల్ వక్ఫ్ బోర్డు లో ఏమి జరుగుతుంది.. ? అనే శీర్షికతో కథనాన్ని మంగళవారం ప్రచురించడం ప్రచురించడం జరిగింది ఆటోనగర్ పేరుతో యువత నుంచి లక్షల్లో వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయని వచ్చిన వార్తలో వాస్తవం లేదని నాగర్ కర్నూల్ వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు నాసర్ మోయిుద్దీన్ ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. వక్ఫ్ కమిటీపై కొంతమంది బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. 2016లో నాగనూలు రోడ్డు నగల స్థలంలో ఆటోనగర్ నిర్మాణానికి ముందు వరసలో దుకాణ సముదాయం కోసం కొందరు డిపాజిట్ చేసి రసీదులు పొందారని అందులో తీసుకున్న మొత్తానికి రసీదులు ఇచ్చామని ఈ మొత్తం వ్యవహారంలో ఎవరికైనా సందేహాలు ఉంటే ఆఫీస్ కార్యాలయంలో సంబంధిత అకౌంటెంట్ ను కార్యాలయ పని వేళలో సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఆటోనగర్ దుకాణ సముదాయం నిర్మించడానికి అడ్డంకులు అవరోధాలు ఎదురయ్యాయని అందువల్ల ఆలస్యం జరిగిన మాట వాస్తవం అని వక్ఫ్ బోర్డ్ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు జరిగిన నిబంధనలకు అనుగుణంగా అనుమతులతోనే జరుగుతాయని అన్నారు. ఆటోనగర్ దుకాణ సముదాయ నిర్మాణ పనులను కమిటీ ఏకాభిప్రాయంతో చేపడతారే తప్ప ఏ ఒక్కరి ఏకపక్ష నిర్ణయాలతో జరగదని అన్నారు. ఎవరో ఒత్తిళ్ల మేరకు గాని సొంత ప్రయోజనాల కోసం గానీ కమిటీ పని చేయదని స్పష్టం చేశారు. వక్ఫ్ కమిటీ పై బురద జల్లి ప్రయోజనం పొందాలనే ప్రయత్నాలు చేస్తున్నారని తమకు అనుకూలమైన వారితో ఫిర్యాదులు చేయిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని అన్నారు.





# కూరగాయలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలి

### నానో యూరియా అమ్మకాలు పెరగాలి... ఆయిల్ పామ్ పంటలతో మంచి ఆదాయం

### పామ్ తోటల్లో అంతర పంటలు కూడా సాగు చేయొచ్చు: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల బ్యూరో ఆగస్టు 18 (నినాదం)** యూరియాను అధిక మొత్తంలో వినియోగిస్తుండడంతో వ్యవసాయ క్షేత్రాలు సారవంతతను కోల్పోతున్నాయని, అన్నదాతలు నానో యూరియా ఎక్కువగా వినియోగించేలా వాటి అమ్మకాలు పెరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని మన గ్రోమోర్, రైతు అగ్రో ట్రేడర్స్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల విత్తనాలు, ఎరువుల విక్రయాలు, వాటి ధరల గురించి నిర్వాహకులతో మాట్లాడారు. వివిధ స్టాక్ రిజిస్టర్ లను, పెస్టిసైడ్స్ నిల్వలను పరిశీలించారు. రైతులు ఎక్కువగా నానో యూరియా వినియోగించేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్ నినో నేపథ్యంలో వర్షాలు తక్కువగా కురుస్తుండడంతో రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన కూరగాయలు, తదితర సాగుపై ఎక్కువగా దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. పెస్టిసైడ్స్, సీడ్స్, ఫర్టిలైజర్స్ దుకాణాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ అంతకుముందు మల్దకల్ మండలంలోని అమరవాయి, పెద్దొడ్డి గ్రామాల్లోని పలువురు రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో పామ్ మొక్కలను అధికారులతో కలిసి నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ క్షేత్రాల్లో అంతర పంటలుగా ఆరుతడి పంటలను సాగు చేసి కూడా అదనపు ఆదాయాన్ని పొందవచ్చన్నారు. జిల్లాలో పామ్ పంటల సాగు పెరిగేలా సంబంధిత అధికారులు రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్ పామ్ పంటలకు మంచి డిమాండ్ ఉండడంతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ సమీపంలోని నీటి కుంట, డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ ను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఉద్యానవన శాఖ అధికారి రాజ్ కుమార్, రాజశేఖర్, ఆయిల్ ఫేడ్ కార్పొరేషన్ అధికారులు కరుణశ్రీ, మంజునాథ్, అమరవాయి సర్పంచ్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ రంగన్న, ఇతర అధికారులు, రైతులు, తదితరులున్నారు.

# ఉప సర్పంచ్ లింగం కుటుంబానికి అండగా జిల్లా ఉప సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు



**కల్వకుర్తి ఆగస్టు 18 (నినాదం)** వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామ ఉప సర్పంచ్ కొమ్ము లింగం బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నాగర్ కర్నూలు జిల్లా ఉప సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, వెల్దండ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు బసనమోని శ్రీనుతో కలిసి వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి వెల్దండ మండల ఉపసర్పంచుల సహకారంతో రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, మండల ఉప సర్పంచ్ సంఘం ఉపాధ్యక్షులు అల్వాల్, రాచూరు గ్రామ ఉప సర్పంచ్ గణేష్, పెద్దాపురం ఉపసర్పంచ్ ప్రసాద్, నారాయణపురం ఉపసర్పంచ్ నరేష్, బైరాపూర్ ఉపసర్పంచ్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేర్పించడంలో నిజామాబాద్ జిల్లా నంబర్ వన్



**నిజామాబాద్ ప్రతినిధి, అగస్టు 18 (నినాదం):** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేర్పింపులో నిజామాబాద్ జిల్లా నంబర్ వన్ స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ ని టీవీయువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా. రామావత్ లాల్ సింగ్, టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు జిల్లా విద్యాశాఖాధికారి చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా అభినందించారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని పెంపొందిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను అందించాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం జిల్లాలోని విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది సమిష్టికృషికి నిదర్శనమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, నాణ్యమైన విద్య అందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారుల చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీవీయువి నాయకులు సుభాష్, సందీప్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఎల్ఐసీ ఏజెంట్ మల్లయ్యకు ఎల్ఐఏఎఫ్ఐ నాయకుల నివాళులు




**గద్వాల ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం)** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని సీనియర్ ఎల్ఐసీ ఏజెంట్ ఉండేకారి మల్లయ్య పార్థివ దేహానికి హైదరాబాద్ డివిజన్ ఎల్ఐఎఎఫ్ఐ నాయకులు నివాళులు అర్పించారు. హైదరాబాద్ డివిజన్ ఎల్ఐఏఎఫ్ఐ ప్రెసిడెంట్ సుదర్శనం, గూడె శీనయ్య, దేవేందర్ తదితరులు అయిజ పట్టణానికి వచ్చి మల్లయ్య పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.అదే విధంగా మల్లయ్య కుటుంబ సభ్యులకు హైదరాబాద్ ఎల్ఐఏఎఫ్ఐ యూనియన్ తరఫున అందించిన రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని గద్వాల్ బ్రాంచ్ ఎల్ఐఏ ఎఫ్ఐ ప్రెసిడెంట్ కె. ఆనంద్, సెక్రటరీ మురళీకృష్ణ, ట్రెజరర్ దేవేందర్ ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా ఎల్ఐఏ ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ.. మల్లయ్య ఎన్నో ఏళ్లుగా ఎల్ఐసీ ఏజెంట్‌గా, ప్రెసిడెంట్‌గా పనిచేస్తూ ప్రతి ఒక్కరితో బీమా చేయిస్తూ ఎంతో మంది కుటుంబాల్లో ఆనందాన్ని నింపారని కొనియాడారు. ఆయన హఠాన్మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామనిఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అనంతరం మల్లయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఇన్సూరెన్స్ సంస్థ తరపున అందించిన రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని పేదలకు అన్నదానం చేసేందుకు వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్, ఎల్ఐసి ఐసిఈయు కార్యదర్శి బంగి రంగారావు, సీనియర్ ఏజెంట్ మిత్రులు శ్రీనివాస్ గౌడ్, రజాక్, గోవింద రాజులు శెట్టి, వెంకటేశ్వర్లు, పెద్ద ఇస్మాయిల్, నాగరాజు, ఉస్మాన్, రాముడు, జయపాల్, మల్లికార్జున్ గౌడ్, కె పీ మల్లికార్జున, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు)ను సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)** లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా సందర్భాన్నిబట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ సంబంధిత రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు)**, ఎగ్జిక్యూ), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అసైనీ(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు(సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనత స్వభావం | [E & F] రిజర్వు ధర (రూ.లలో) | బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం(లు): LAP1MED000125659 1. శ్రీ / శ్రీమతి నక్కా జోసెఫ్ 2. శ్రీ / శ్రీమతి నక్కసమేల్ 3. శ్రీ / శ్రీమతి నక్కా శ్వేత 4. శ్రీ / శ్రీమతి విజయరాజ్ ఎస్. **చిరునామా (క్ర.సం. 4 మినహా అందరి నివాసం)**: ఇం.నెం. 4-4 కోనాపూర్ గ్రామం, రామాయంపేట మండలం, మెదక్ జిల్లా, మెయిన్ రోడ్, మెదక్, తెలంగాణ-502102; **మరియు: (క్ర.సం. 1 నుండి 4 వరకు సాదారణ చిరునామా)**: ఇం.నెం. 4-1, కోనాపూర్ గ్రామం & జిపి, కోనాపూర్, రామాయంపేట్, మెదక్, సిఎస్ఐ చర్చ్ రోడ్, తెలంగాణ-502 101; **మరియు: (క్ర.సం. 4 కొరకు మాత్రమే)**: ఇం. నెం. 4-69, కోనాపూర్ గ్రామం, రామాయంపేట మండలం, మెదక్ జిల్లా, మెయిన్ రోడ్, మెదక్, తెలంగాణ-502 102, భారతదేశం. | 26.11.2025 నాటికి రూ. 20,12,873/- (రూ. ఇరవై లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల డెబ్బై మూడు మాత్రమే) | మెదక్ జిల్లా, రామాయంపేట మండలం, కోనాపూర్ గ్రామంలోని ఇంటి నంబర్ 4-1 పిటిఐఎన్ నం. 320679300393 వద్ద ఉన్న ఆస్తి; దీని మొత్తం విస్తీర్ణం 243.77 చదరపు గజాలు లేదా 203.81 చదరపు మీటర్లు. ఇందులో 589.62 చదరపు అడుగులలో ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా మరియు 277.5 చదరపు అడుగుల ఏసిసి ఫ్లింత్ ఏరియా కలిగిన ఏసిసి మరియు ఆర్‌సిసి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం** 21 అడుగుల వెడల్పు గల జిపి రోడ్డు; **దక్షిణం:** కుతురు సుమంత్ కుమార్ గారి ఖాళీ స్థలం తర్వాత 2 అడుగుల వెడల్పు గల 'వారసంధి' (సందు); **తూర్పు:** పిడబ్ల్యూడి రోడ్డు; **పడమర:** మందరపు సంజీవ గారి ఇంటి తర్వాత 4 అడుగుల వెడల్పు గల 'వారసంధి'. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 34,68,150/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల నూట యాభై మాత్రమే) | రూ. 3,46,815/- (రూపాయలు మూడు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల పదిహేను మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 2. | రుణ ఖాతా నం(లు): HL25ZRD000151232 1. శ్రీ / శ్రీమతి బైండ్ల బాలరాజు 2. శ్రీ / ఎమ్మెల్యే బైండ్ల సర్విములు 3. శ్రీ / శ్రీమతి బైండ్ల లక్ష్మి **చిరునామా: (అందరి నివాసం)** : ఇం.నం. 1-5-6, శివాజీ నగర్, నారాయణఖేడ్, పోస్టాఫీసు దగ్గర, మెదక్, తెలంగాణ-502 286; **మరియు:** ఇం.నెం. 1-5-6, నారాయణఖేడ్ మునిసిపాలిటీ, ఎన్‌ఎ, నారాయణఖేడ్ గ్రామం, నారాయణఖేడ్ మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-502 286. | 09.01.2026 నాటికి రూ. 20,77,033/- (రూ. ఇరవై లక్షల డెబ్బై ఏడు వేల ముప్పై మూడు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ పట్టణం మరియు మండలం పరిధిలోని సర్వే నంబర్ 48/1/2లో 120 చదరపు గజాల స్థలంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఆర్‌సిసి ఇంటి నం. 1-5-6, పిటిఐ నం. 1241100717 కలిగిన ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** భూమయ్య ఇల్లు; **పడమర:** ఫారూఖ్ ఇల్లు; **ఉత్తరం:** కమలమ్మ ఇల్లు; **దక్షిణం:** సి.సి. రోడ్డు మరియు ఫారూఖ్ ఇల్లు. డిపాజిట్ చేసినవారు పైన తెలపిన రోజు, నెల మరియు సంవత్సరంలో సాక్ష్యంగా అతను/ఆమె తమ చేవ్రాలు చేశారు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 41,44,500/- (రూ. నలభై ఒక లక్ష నలభై నాలుగు వేల ఐదు వందలు మాత్రమే) | రూ. 4,14,450/- (రూ. నాలుగు లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల యాభై మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 3. | రుణ ఖాతా నం(లు): HL25NIZ000144519 1. శ్రీ / శ్రీమతి గుజరాతీ గంగా మోహన్ 2. శ్రీ / శ్రీమతి గుజరాతీ అక్షయ్ 3. శ్రీ / శ్రీమతి గుజరాతీ రజిత **చిరునామా (అందరి నివాసం)** : ఫ్లాట్ నెం. 507, గంగాస్థాన్ ఫేస్ నం. 2, రోడ్-9, శ్రీ చైతన్య అపార్ట్‌మెంట్, దీపక్ గార్డెన్, నిజామాబాద్, తెలంగాణ- 503 001; **మరియు:** ప్లాట్ నెం. 1, 2 & 3, ఎల్‌పి నం. 9/2006, సర్వే. నం. 8/ఎ, 8/బి, 8/బి2, 10/ఎ, 10/బి1, 10/బి2, 10/సి, 11/ఎ & 11/బి, గంగాస్థాన్ వద్ద ఉంది విలేజ్‌గూపన్‌పల్లి, ఇప్పుడు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, గూపన్‌పల్లి, గంగాషన్ దగ్గర ఫేజ్ 3, కమాన్ నిజామాబాద్, తెలంగాణ-503 003. | 09.01.2026 నాటికి రూ. 23,41,482/- (రూ. ఇరవై మూడు లక్షల నలభై ఒక వేల నాలుగు వందల ఎనభై రెండు మాత్రమే) | నిజామాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, గంగాశతన్ గోపాల్‌పల్లి గ్రామం మరియు మండలంలోని సర్వే నంబర్లు 8/ఎ, 8/బి, 8/బి2, 10/ఎ, 10/బి1, 10/బి2, 10/సి, 11/ఎ, 11/బి పరిధిలో, ఎల్.పి. నం. 9/2006 ప్రకారం ప్లాట్ నంబర్లు 1, 2, 3 లలో 460.75 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడిన ఆర్‌సిసి భవనం గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల రోడ్డు; **పడమర:** ప్లాట్ నంబర్లు 1 & 3 లోని కొంత భాగం; **ఉత్తరం:** ప్లాట్ నంబర్లు 2 & 3 లోని కొంత భాగం; **దక్షిణ:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు మరియు ప్లాట్ నంబర్ 1 లోని కొంత భాగం. డిపాజిట్ చేసినవారు పైన తెలపిన రోజు, నెల మరియు సంవత్సరంలో సాక్ష్యంగా అతను/ఆమె తమ చేవ్రాలు చేశారు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 1,45,42,200/- (రూ. ఒక కోటి నలభై ఐదు లక్షల నలభై రెండు వేల రెండు వందలు మాత్రమే) | రూ. 14,54,220/- (రూ. పద్నాలుగు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల ఇరవై మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 4. | రుణ ఖాతా నం(లు): X0HLSDD00002837951 1. శ్రీ / శ్రీమతి సంద్రు అనిల్ కుమార్ 2. శ్రీ / శ్రీమతి సంద్రు లక్ష్మి **చిరునామా (ఇరువురి నివాసం)** : ఇం. నం. 3-39, చందూరు, కొడిపల్లి మండలం చందూరు, మెదక్, సర్నాపూర్, ఆంధ్రప్రదేశ్-502 314; **మరియు:** ప్లాట్ నెం. 11, సర్వే. నం. 292, 331, 333 200 చ. గజాలు, కల్పకుంట, సంగారెడ్డి, నటరాజ్ థియేటర్, సంగారెడ్డి-502 001. | 09.01.2026 నాటికి రూ. 26,81,792/- (రూ. ఇరవై ఆరు లక్షల ఎనభై ఒక వేల ఏడు వందల తొంభై రెండు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి పట్టణం, మండలం మరియు జిల్లా సంగారెడ్డి మున్సిపాలిటీ టిహెచ్‌ఆర్ సిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కల్పకుంట వద్ద ఉన్న, సర్వే నంబర్లు 292, 331 మరియు 333లలోని ఓపెన్ ప్లాట్ నంబర్ 11 విస్తీర్ణం 200 చదరపు గజాలు లేదా 167.3 చదరపు మీటర్లు, మరియు ఇది జతచేయబడిన ప్లాన్‌లో చూపబడిన విధంగా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: **ఉత్తరం:** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నంబర్ 18, **తూర్పు:** ప్లాట్ నంబర్ 12 మరియు **పడమర:** ప్లాట్ నంబర్ 1. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 65,42,100/- (రూ. అరవై ఐదు లక్షల నలభై రెండు వేల వంద మాత్రమే) | రూ. 6,54,210/- (రూ. ఆరు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల పది మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 5. | రుణ ఖాతా నం(లు): HL05ODA000061457 1. శ్రీ/ శ్రీమతి పసుపులేటి రాజ శేఖర్ 2. శ్రీ / శ్రీమతి పసుపులేటి జానకమ్మ **చిరునామా: (ఇరువురి నివాసం)** : ఇం. నం. 7-227, మేళ్లచెరువు, హైస్కూల్ బ్యాక్ స్ట్రీట్, హుజూర్‌నగర్, తెలంగాణ-508 246; **మరియు:** సర్వే నం. 9, 10, 11, 12, 13, 21, 447, 448, 449 & 450, ప్లాట్ నెం. 666, ఇం. నెం. 1-485, చింతలపాలెం మండలం, తమ్మవరం గ్రామపంచాయతీ, హుజూర్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం, తమ్మవరం గ్రామం, కొత్త కాలనీ, లాస్ట్ స్ట్రీట్, హుజూర్‌నగర్-508 246. | 26.11.2025 నాటికి రూ. 20,48,457/- (రూ. ఇరవై లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందల ఏభై ఏడు మాత్రమే) | సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండలం, తమ్మవరం గ్రామం మరియు రెవెన్యూ పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు: సర్వే నంబర్లు 9, 10, 11, 12, 13, 21, 447, 448, 449, 450 ల పరిధిలోని బ్లాక్ నం. 1, ప్లాట్ నం. 666లో, 242 చదరపు గజాల స్థలంలో నిర్మించబడిన, 250 చదరపు అడుగుల విస్తీర్ణం ఆర్‌సిసి కలిగిన ఇంటి నంబర్ 1-485 గల ఆస్తి యావత్తు. భవన వయస్సు: 02 సంవత్సరాలు. **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల గ్రామ పంచాయతీ బజార్; **పడమర:** ఆలూరి శంబమ్మ స్థలం; **ఉత్తరం:** బండారు గురవయ్య స్థలం; **దక్షిణం:** బండారు వీరయ్య స్థలం. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 14,69,975/- (రూ. పద్నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు మాత్రమే) | రూ. 1,46,997.50 (రూ. ఒక లక్ష నలభై ఆరు వేల తొమ్మిది వందల తొంభై ఏడు మరియు యాభై పైసలు మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 6. | రుణ ఖాతా నం(లు): HL01AON000019752 1. శ్రీ / శ్రీమతి శివానందం చేపూరి 2. శ్రీ / శ్రీమతి సుభాషిణి చేపూరి **చిరునామా: (ఇరువురి నివాసం)** : ఇం.నెం. 10-900001/1, ఆదర్శ్ నగర్, పోత్రెడ్డి, పల్లె, పిఆర్ పల్లి, చౌరస్తా, మెదక్, కాకతీయ నగర్ దగ్గర, సంగారెడ్డి, తెలంగాణ-502 295; **మరియు:** ఫ్లాట్ నం. 501, వెస్ట్ ఫేసింగ్, 5వ అంతస్తు, సీనియర్ హైట్స్, సర్వే నెం. 167/ఇ, పోతిరెడ్డి పల్లి VI, సంగారెడ్డి మండలం మరియు జిల్లా. కాకతీయ నగర్ దగ్గర, సంగారెడ్డి-502 001. | 09.01.2026 నాటికి రూ.25,82,708/- (రూ. ఇరవై ఐదు లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల ఎనిమిది మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పోతిరెడ్డిపల్లి వద్ద గల సర్వే నంబర్ 167/ఇ లోని ఎస్. ఆర్. హైట్స్ అనే నివాస సముదాయంలో, ఐదవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నంబర్ 501; దీని మొత్తం విస్తీర్ణం (కామన్ ఏరియా, కార్ పార్కింగ్ మరియు ఇతర సౌకర్యాలతో కలిపి) 1250 చదరపు అడుగులు; అలాగే, మొత్తం 884 చదరపు గజాల స్థలంలో 44.2 చదరపు గజాల అవిభాజ్య వాటాగా గల భూమి యావత్తు. సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: **భూమి సరిహద్దులు: తూర్పు:** జి. పాపయ్య భూమి; **పడమర:** జి. రామ లక్ష్మి భూమి; **ఉత్తరం:** పక్క ప్లాట్; **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు. **ఫ్లాట్ నం. 501 సరిహద్దులు: తూర్పు:** ఖాళీ ప్రదేశం; **పడమర:** కారిడార్ & ఫ్లాట్ నం. 502; **ఉత్తరం:** కారిడార్ & లిఫ్ట్; **దక్షిణం:** ఖాళీ ప్రదేశం. డిపాజిట్ చేసినవారు పైన తెలపిన రోజు, నెల మరియు సంవత్సరంలో సాక్ష్యంగా అతను/ఆమె తమ చేవ్రాలు చేశారు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 37,12,500/- (రూ. ముప్పై ఏడు లక్ష పన్నెండు వేల ఐదు వందలు మాత్రమే) | రూ. 3,71,250/- (రూ. మూడు లక్షల డెబ్బై ఒకటి వేల రెండు వందల యాభై మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 7 | రుణ ఖాతా నం(లు): LAP1JAG000029183 1. శ్రీ / శ్రీమతి నరేష్ బొడిగె 2. శ్రీ / శ్రీమతి లహరి బొడిగె (అలియాస్) లహరి నరేష్ బొడిగె 3. మిస్టర్ / శ్రీమతి బొడిగె భవానీ (అలియాస్) బొడిగె గంగా భవాని **చిరునామా: (అందరి నివాసం)**: ఇం. నం. 4-89, రామన్నపేట్ గ్రామం, నూకపల్లె మండలం, మల్లియాల్, జిల్లా. జగిత్యాల, గ్రామ పంచాయితీ దగ్గర, మల్లియాల్, తెలంగాణ-505 452; **మరియు:** ఇం. నం. 188/ఎ. ఇం. నం. 4-2-71/5/1, గ్రామం జగిత్యాల మండలం, జగిత్యాల జిల్లా. జగిత్యాల, నటరాజ్ థియేటర్ దగ్గర, జగిత్యాల్-505 327. | 10.02.2026 నాటికి రూ. 21,28,645/- (రూ. ఇరవై ఒక లక్ష ఇరవై ఎనిమిది వేల ఆరు వందల నలభై ఐదు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, జగిత్యాల గ్రామం మరియు మండలంలో ఉన్న, సర్వే నంబర్ 188/ఎ లోని 187.00 చదరపు గజాల విస్తీర్ణంలో గల నివాస గృహ ఆస్తి ఇంటి నంబర్ 4-2-71/5/1. ఇందులో ఆర్‌సిసి పైకప్పుతో కూడిన జి+2 దీనిలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ విస్తీర్ణం 960.81 చదరపు అడుగులు, మొదటి అంతస్తు నిర్మాణ విస్తీర్ణం 1035.00 చదరపు అడుగులు మరియు రెండవ అంతస్తు నిర్మాణ విస్తీర్ణం 1035.00 చదరపు అడుగులు గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 24 అడుగుల వెడల్పు గల రోడ్డు; **పడమర:** ఈశ్వరయ్య గారి ఇల్లు; **ఉత్తరం:** ఈశ్వరయ్య గారి స్థలం మరియు రోడ్డు; **దక్షిణం:** 60 అడుగుల వెడల్పు గల రోడ్డు. డిపాజిట్ చేసినవారు పైన తెలపిన రోజు, నెల మరియు సంవత్సరంలో సాక్ష్యంగా అతను/ఆమె తమ చేవ్రాలు చేశారు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 50,78,700/- (రూ. యాభై లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందలు మాత్రమే) | రూ. 5,07,870/- (రూ. ఐదు లక్షల ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 8. | రుణ ఖాతా నం(లు): HL05EIL000038344 1. శ్రీ / శ్రీమతి ధమని శ్రీనివాస్ 2. శ్రీ / శ్రీమతి అన్నపూర్ణ ధమ్మని **చిరునామా: (అందరి నివాసం)**: ఇం. నం. 2-9-110/జి/1/ఎ పార్ట్, బర్టన్ గూడ మచ్చ బొల్లారం, సికింద్రాబాద్, రేసాలబజార్ బస్ స్టాప్, తిరుమలగిరి, తెలంగాణ-500010; **మరియు:** సర్వే నం. 39, ప్లాట్ నెం. 6, ఇం. నెం. 2-9-110/జి/1/ఎ, పార్ట్ బర్టన్, గూడ మాచా బొల్లారం గ్రామం అల్వాల్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, రేసాలబజార్ బస్ స్టాప్, తిరుమలగిరి-500 010. | 10.02.2026 నాటికి రూ. 26,54,685/- (రూ. ఇరవై ఆరు లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల ఎనభై ఐదు మాత్రమే) | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కొత్తగా ఏర్పడ్డ అల్వాల్ మండలం, మచ్చ బొల్లారం గ్రామం, బర్టనుడ వద్ద ఉన్న సర్వే నంబర్ 39లోని ఫ్లాట్ నంబర్ 39లో, 258.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస గృహ ఆస్తి ఇంటి నంబర్ 2-9-110/జి/1/ఎ, భాగం యావత్తు. సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: **తూర్పు:** ప్లాట్ నంబర్ 2 భాగం; **పడమర:** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నంబర్ 1; **దక్షిణం:** ప్లాట్ నంబర్ 5. డిపాజిట్ చేసినవారు పైన తెలపిన రోజు, నెల మరియు సంవత్సరంలో సాక్ష్యంగా అతను/ఆమె తమ చేవ్రాలు చేశారు | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 1,18,41,030/- (రూ. ఒక కోటి పద్దెనిమిది లక్షల నలభై ఒక్క వేల ముప్పై మాత్రమే) | రూ. 11,84,103/- (రూ. పదకొండు లక్షల ఎనభై నాలుగు వేల నూట మూడు మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 9. | రుణ ఖాతా నం(లు): HL05EIL000049434 1. శ్రీ / శ్రీమతి నసీమ్ బాను 2. శ్రీ / శ్రీమతి మహమ్మద్ కాదర్ **చిరునామా: (ఇరువురి నివాసం)** : ఇం. నం. 4-6-21/85, రామ్ రెడ్డి నగర్, నాచారం, ఉప్పల్, కె.వి.రంగా రెడ్డి, జనప్రియ నివాస్ దగ్గర, ఉప్పల్, తెలంగాణ-500076; **మరియు:** సర్వే. నం. 5, 6, 13 & 14, ఇం. నం. 4-6-21/85, ప్లాట్ నెం. 85 బాబా నగర్, నాచారం ఉప్పల్ రంగా రెడ్డి, జనప్రియ నివాస్ దగ్గర, ఉప్పల్-500 076. | 10.02.2026 నాటికి రూ. 26,34,770/- (రూ. ఇరవై ఆరు లక్షల ముప్పై నాలుగు వేల ఏడు వందల డెబ్బై మాత్రమే) | తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి కప్రా సర్కిల్ పరిధిలోని నాచారం, బాబా నగర్‌లో ఉన్న నివాస ఇంటి నం. 4-6-21/85; ఇది సర్వే నంబర్లు 5, 6, 13, 14లలోని ప్లాట్ నం. 85లో 100 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. దీనిలో జి+1 అంతస్తులు ఆర్‌సిసి పైకప్పుతో కూడిన 1232 చదరపు అడుగులో నిర్మించబడిన నివాస గృహం యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నం. 85/ఎ; **పడమర:** ప్లాట్ నం. 84; **ఉత్తరం:** ఇరుగుపొరుగు వారి స్థలం; **దక్షిణం:** 25 అడుగుల వెడల్పు గల రహదారి. డిపాజిట్ చేసినవారు పైన తెలపిన రోజు, నెల మరియు సంవత్సరంలో సాక్ష్యంగా అతను/ఆమె తమ చేవ్రాలు చేశారు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 53,66,880/- (రూ. యాభై మూడు లక్ష అరవై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై మాత్రమే) | రూ. 5,36,688/- (రూ. ఐదు లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 10. | రుణ ఖాతా నం(లు): HL04KHL000017982 1. శ్రీ / శ్రీమతి గుంజి గురవయ్య 2. శ్రీ / శ్రీమతి గుంజి రమాదేవి 3. శ్రీ / శ్రీమతి సురేష్ జెల్లా **చిరునామా: (క్ర.సం. 1 & 2 నివాసం)** : ఇం.నం. 3-3, బిల్లుపాడు, తల్లాడ, బిల్లుపహాడ్, ఖమ్మం, తల్లాడ-507167; **మరియు: (చిరునామా క్ర.సం. 3 కొరకు మాత్రమే)**: ఇం.నెం. 7-114, జవహర్ నగర్ సత్తుపల్లి, సత్తుపల్లె, తెలంగాణ-507 303 భారతదేశం; మరియు: (క్ర.సం. 1 నుండి 3 కొరకు): ఇం. నం. 1-236/2, సర్వే నం. 890/ఎఎ, తల్లాడ రూరల్ & మండలం, ఖమ్మం, తల్లాడ-507 167. | 25.06.2024 నాటికి రూ. 20,15,062/- (రూ. ఇరవై లక్షల పదిహేను వేల అరవై రెండు మాత్రమే) | ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, తల్లాడ గ్రామంలోని సర్వే నంబర్ 890/ఎబి (డాక్యుమెంట్ ప్రకారం 890/ఎఎ) పరిధిలో ఉన్న, 242.00 చదరపు గజాల విస్తీర్ణం మరియు 1-236/2 నంబర్ గల నివాస గృహం యావత్తు. ఇందులో ఆర్‌సిసి నిర్మాణం 417.71 చదరపు అడుగులు మరియు టిన్ షీట్ నిర్మాణం 175.96 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి. : **సరిహద్దులు: తూర్పు:** టి. వెంకటేశ్వరరావు స్థలం; **పడమర:** బొడ్డు కృష్ణ స్థలం; **ఉత్తరం:** కె. రంగారావు స్థలం; **దక్షిణం:** గ్రామ పంచాయతీ రోడ్డు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 20,19,330/- (రూ. ఇరవై లక్షల పంతొమ్మిది వేల మూడు వందల ముప్పై మాత్రమే) | రూ. 2,01,933/- (రూ. రెండు లక్షల ఒక వెయ్యి తొమ్మిది వందల ముప్పై మూడు మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 11 | రుణ ఖాతా నం(లు): HL05SNG0000616572 1. శ్రీ / శ్రీమతి రఫీక్ మహమ్మద్ 2. శ్రీ / శ్రీమతి సహీదా బేగం **చిరునామా: (క్ర.సం. 1 & 2 ఇరువురి నివాసం)** : 2-90/5, ఇబ్రహీంపల్లె, మసీదు దగ్గర, రంగారెడ్డి, తెలంగాణ-501 503; **మరియు:** సర్వే నం. 62/1 / ప్లాట్ నెం. 3 (ఉత్తర భాగం), ఇబ్రహీంపల్లె ఒమర్ ఫారూక్ కాలనీ, ఎస్.ఎ. గార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర, చేవెళ్ల రంగారెడ్డి-501 503. | 14.01.2026 నాటికి రూ. 45,95,583/- (రూ. నలభై ఐదు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల ఎనభై మూడు మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, ఇబ్రహీంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని ఒమర్ ఫారూఖ్ కాలనీలో, సర్వే నంబర్ 62/1లో ఉన్న 298 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నంబర్ 3 ఖాళీ స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు; **పడమర:** పి. మల్లారెడ్డి స్థలం; **ఉత్తరం:** ప్లాట్ నంబర్ 4; **దక్షిణం:** ప్లాట్ నంబర్ 3/భాగం. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 97,32,523/- (రూ. తొంభై ఏడు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల ఇరవై మూడు మాత్రమే) | రూ. 9,73,252.30 (రూ. తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల ఇరవై రెండు మరియు ముప్పై పైసలు మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 12. | రుణ ఖాతా నం(లు): HL05SDD000071063 1. శ్రీ/శ్రీమతి రామదాస్ ఖిన్లా విస్లావత్ 2. శ్రీ/శ్రీమతి అంజలి విస్లావత్ (అలియాస్) అంజలి రామదాస్ విస్లావత్ **చిరునామా (క్ర.సం. 1 & 2 ఇరువురు)**: ఇంటి నం. 4-12-465/19, మధు కాలనీ, వికారాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 501 101; **మరియు:** ఓపెన్ ప్లాట్ నం. 4/భాగం (ఉత్తర వైపు), వీధి నం. 66/భాగం, విస్తీర్ణం 50 చదరపు గజాలు లేదా 41.80 చదరపు మీటర్లు (మొత్తం 99.68 చదరపు గజాలు లేదా 83.34 చదరపు మీటర్లలో), వార్డు నం. 4, బ్లాక్ నం. 11, రామయ్యగూడ, వికారాబాద్, కె.వి. రంగారెడ్డి - 501 121. | 14.01.2026 నాటికి రూ. 23,29,858/- (రూ. ఇరవై మూడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల ఏభై ఎనిమిది మాత్రమే) | వికారాబాద్ జిల్లా, తెలంగాణలోని వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలో, రామయ్యగూడలోని ఇంటి నం. 4-11-3/ఎ సమీపంలో ఉన్న సర్వే నం. 66/భాగం లోని 99.68 చదరపు గజాల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ నం. 4/భాగం (ఉత్తర వైపు) యావత్తు. సరిహద్దులు ఈ విధంగా ఉన్నవి: **తూర్పు:** ప్లాట్ నం. 3; **పడమర:** ప్లాట్ నం. 5; **ఉత్తరం:** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు; **దక్షిణం:** ప్లాట్ నం. 4. డిపాజిట్ చేసినవారు పైన తెలపిన రోజు, నెల మరియు సంవత్సరంలో సాక్ష్యంగా అతను/ఆమె తమ చేవ్రాలు చేశారు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 35,42,910/- (రూ. ముప్పై ఐదు లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల పది మాత్రమే) | రూ. 3,54,291/- (రూ. మూడు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల తొంభై ఒకటి మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 13. | రుణ ఖాతా నం(లు): HL22HBD000076138 1. శ్రీ / శ్రీమతి కస్తూరి కుమారస్వామి 2. శ్రీ / శ్రీమతి కస్తూరి రాజయ్య 3. శ్రీ / శ్రీమతి చామంతి కస్తూరి **చిరునామా: (క్ర.సం. 1 నుండి 3 వరకు కామన్ చిరునామా)**: 10-10-హెచ్ఎ0001 హనుమాన్ ఎన్ఎ, ఎఆర్ హుస్నాబాద్, కరీంనగర్ తెలంగాణ-505467, ప్రభుత్వ పాఠశాల సమీపంలో, హుస్నాబాద్, తెలంగాణ-505467; **మరియు:** ప్లాట్ నెం. 75, సర్వే. నం. 6/ఎ/బి/డి/ఇ/జి - భాగాలు, శ్రీ లక్ష్మి కాలనీ, ఫేజ్-iii, దమ్మాయిగూడ మునిసిపాలిటీ, పెట్రోల్ పంప్ దగ్గర, అహ్మద్‌గూడ గ్రామం, కీసర మండలం, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-501 301. | 09.01.2025 నాటికి రూ. 41,34,976/- (రూ. నలభై ఒక లక్ష ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై ఆరు మాత్రమే) | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్‌గూడ (బండ్లగూడ) గ్రామం, "శ్రీ లక్ష్మి కాలనీ ఫేజ్-III"లో ఉన్న సర్వే నంబర్లు 6/ఎ/బి/డి/ఇ/జి భాగాల పరిధిలోని ప్లాట్ నం. 75లో ఉన్న పాక్షికంగా పూర్తయిన నివాస గృహం స్లాబ్ విస్తీర్ణం 1150 చదరపు అడుగులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి నిర్మాణం, ప్లాట్ విస్తీర్ణం 133.33 చదరపు గజాలు లేదా 111.46 చదరపు మీటర్లు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 74; **దక్షిణం:** 25 అడుగుల వెడల్పు గల రోడ్డు; **తూర్పు:** ప్లాట్ నం. 67; **పడమర:** 25 అడుగుల వెడల్పు గల రోడ్డు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 40,91,440/- (రూ. నలభై లక్షల తొంభై ఒక వేల నాలుగు వందల నలభై మాత్రమే) | రూ. 4,09,144/- (రూ. నాలుగు లక్షల తొమ్మిది వేల ఒక వంద నలభై నాలుగు మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 14. | రుణ ఖాతా నం(లు): HL05MIR000043151 & HL31MIR000102037 1. శ్రీ / శ్రీమతి గుంజా జానకి రాములు 2. శ్రీ / శ్రీమతి నాగ గుంజా (అలియాస్) నాగ లక్ష్మి గుంజా **చిరునామా: (ఇరువురి నివాసం)** : 4-1508, వి.బి. నగర్ హాలియా, బస్ స్టాండ్ బ్యాక్ సైడ్, అనుముల, తెలంగాణ-508 377; **మరియు:** ఇ. నం. 3-427, అనన్య వెంచర్, హాలియా, అనుముల మండలం, మెయిన్ రోడ్ దగ్గర, నల్గొండ, తెలంగాణ-508 377; **మరియు:** సర్వే నెం.: 193/2, 193/1/3, ప్లాట్ నెం. 71, మాదరిగూడెం గ్రామ పంచాయితీ, అనుముల మానదళం, వెంచర్, అనుముల-508 377. | 23.06.2025 నాటికి రూ. 20,02,103/- (రూ. ఇరవై లక్షల రెండు వేల నూట మూడు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, నిడమనూరు సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని పెరేరు గ్రామం, మదరుగూడెం గ్రామ పంచాయతీ నివాస ప్రాంతంలో ఉన్న ప్లాట్ నం. 1 సర్వే నం. 193/2 మరియు 193/1/3 పరిధిల లో పాక్షికంగా నిర్మించబడిన ఇల్లు విస్తీర్ణం: 106.00 చదరపు గజాలు లేదా 89 చదరపు మీటర్లు. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం. 86; **పడమర:** 32 అడుగుల వెడల్పు గల రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నం. 72; **దక్షిణం:** ఇతరుల ఖాళీ స్థలం. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 16,92,884/- (రూ. పదహారు లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు మాత్రమే) | రూ. 1,69,288/- (రూ. ఒక లక్ష అరవై తొమ్మిది వేల రెండు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | 11.09.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |

**తనిఖీ తేది: 09.09.2026న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యలో** | **కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-**

**బిడ్ / ఇఎండి / పాల్గొనేందుకు అభ్యర్థన లేఖ సమర్పించడానికి చివరి తేదీ: 10.09.2026న సా. 05.00 గం.ల లోపు**

* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు **శ్రీ మహ్మద్ ఇమ్రాన్, మొబైల్ నంబర్ : 9640992929** మరియు **ఇమెయిల్ : mohammedimrana@chola.murugappa.com / శ్రీ వడ్డే శ్రీనివాస్ రెడ్డి, మొబైల్ నంబర్ : 9502143193 & ఇమెయిల్: E-mail ID : vaddesr@chola.murugappa.com** మరియు (క్ర.సం. 14కొరకు మాత్రమే) శ్రీ నూకల సైదులు, **Email: <nukalasaidulu@chola.murugappa.com>, మొబైల్ నంబర్ : No. 9000127308, శ్రీ మహ్మద్ ఇమ్రాన్, ఫోన్ నెం.8870464652, Email: mohammedimrana@chola.murugappa.com** వారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

**తేది: 18-08-2026**
**ప్రదేశం: మెదక్/ సంగారెడ్డి/ నిజామాబాద్/ సూర్యపేట/ కరీంనగర్/ మేడ్చల్-మల్కాజ్‌గిరి/ ఖమ్మం/ వికారాబాద్/ నల్గొండ, తెలంగాణ**

సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున


# ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

**చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం**
**అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు.**
**ఇంకుడు గుంతలు, నీటి కుంటల నిర్మాణానికి ప్రోత్సాహించాలి**
**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





**గద్వాల బ్యూరో ఆగస్టు 18 (నినాదం) :** ప్రతి ఒక్కరి జీవితంలో పదవ తరగతి ఎంతో కీలకమని, విద్యార్థులు ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ మల్దకల్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ను ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ గతేడాది కంటే ప్రస్తుత ఏడాదిలో టాపర్లు పెరగాలని, వంద శాతం ఉత్తీర్ణత వచ్చేలా చదవాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని, గైర్హాజరైతే వివిధ సబ్జెక్టుల తరగతులను కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకుంటే ఎక్కువ రోజులు గుర్తుంటాయన్నారు. అనంతరం కలెక్టర్ ఎఫ్ఏ1 ప్రోగ్రెస్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. వంటగదిని సందర్శించి విద్యార్థులకు మెను ప్రకారం రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని ఆదేశించారు. వండిన పదార్థాలను పరిశీలించారు. గుడ్లను కూడా తప్పనిసరిగా విద్యార్థులకు వడ్డించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల గురించి ఉపాధ్యాయులు కలెక్టర్ కు తెలియజేశారు. అనంతరం మల్దకల్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ కొత్తగా పెన్షన్లు ఇవ్వడం జరిగిందని, ఇంకా అర్హులైన వారుంటే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చేయూత పెన్షన్లు పొందేలా సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని సూచించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జలనిధిలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటల నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, అభివృద్ధి పనులన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ స్థలాల్లో ఎవరైనా అనధికారంగా డబ్బాలు ఏర్పాటు చేస్తే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతులు తీసుకున్న వారు సక్రమంగా నిర్దేశిత అద్దెలు చెల్లించడం వలన పంచాయతీకి ఆదాయ వనరులు పెరుగుతాయన్నారు. గ్రామంలో పనిచేస్తున్న మల్టీపర్పస్ కార్మికుల వివరాలను తెలుసుకొని వారికి సకాలంలో జీతాలను చెల్లించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, పంచాయతీ కార్యదర్శి అర్జున్, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

# ఆడబిడ్డల ఆర్థిక భరోసా ఆత్మగౌరవాన్ని నిలిపింది కేసీఆర్

**కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ ఆపే కుట్రచేస్తే అంతు తెలుస్తాం**
**తులం బంగారం ఎగ్గొట్టేందుకు కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలకు ఎసరు..?**
**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపాటు**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు18 (నినాదం) :** ఆడబిడ్డల ఆర్థిక భరోసా, ఆత్మగౌరవాన్ని నిలిపిన కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలను ఆపే కుట్ర చేస్తే ప్రభుత్వ అంతు తెలుస్తామని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ కుట్రలపై బీఆర్ఎస్ కదనభేరి పేరుతో మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తమ హక్కులు కాపాడుకోవడానికి, కేసీఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఉప్పెనల తరలివచ్చిన మహిళలను అభినందిస్తున్నానని చెప్పారు. అనాడు ఆడపిల్లల ఆత్మగౌరాన్ని, ఆర్థిక భరోసా నిలబెట్టడానికి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలు ప్రారంభించారని కానీ నేటి రేవంత్ రెడ్డి తను ఇచ్చిన హామీ తులం బంగారంపై మహిళల నుండి వస్తున్న నిరసనను తట్టుకోలేక హైకోర్టులో వేసిన పిటిషన్ లకు కౌంటర్ దాఖలు చేయకుండా నిర్లక్ష్యం చేసి కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాల రద్దుకు కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. బాల్య వివాహాలు నిరోధించడానికి, పేదప్రజల పేగు బంధాన్ని కాపాడడా నికి 2014 అక్టోబర్ 14 న రూ. 50,116 రూపాయలతో ప్రారంభించి రూ. 1,00116 రూపాయలకు పెంచి కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలు కొనసాగించారని అన్నారు. 2014 నుండి 2023 వరకు13లక్షల 50వేల మందికి రూ. 14వేల కోట్లు కేసీఆర్ ఇచ్చారని గుర్తు చేశారు. కరోనా కాలంలో కూడా కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలతో పాటు లక్షలాది మంది మహిళలకు కేసీఆర్ కిట్టు అందించారని కొనియాడారు. 30రోజులలో స్టే పై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం ఉన్నా ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుతం నిరక్ష్యం చేసిందని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. దశల వారీగా పథకాన్ని రద్దు చేయడానికి కాంగ్రెస్ పార్టీ 2024 నుండి 2025 వరకు1లక్షా 58వేల మందికి, 2025 నుండి 2026 వరకూ కేవలం 86 వేల మందికి మాత్రమే కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలు అందించిందని ఆయన దుయ్యబట్టారు. కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలు కొనసాగిస్తూ కేసీఆర్ కిట్టు, రైతు బీమా పథకాలు పునరుద్ధరించాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

**పెంచుతామన్న ఆసరా పింఛన్ల జాడ ఏది?**

అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసరా పింఛన్లు రూ. 4000, దివ్యాంగులకు రూ. 6000, ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని రేవంత్ మోసం చేశారని, మోసం చేసిన రేవంత్ రెడ్డినీ మహిళలు గల్లా పట్టి నిలదీయాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఒకవేళ ఎన్నికల ముందు ఇస్తామని ముందుకు వస్తే బకాయి పడ్డ మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు.

**రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షేమ పథకాల అమలులో విఫలం**

కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేశారని, రేవంత్ పాలనలో విధ్వంసం జరుగుతున్నదని చెప్పారు. అన్ని రంగాలను అగ్రభాగంలో కేసీఆర్ నిలిపారని, చంద్రబాబు హయాంలో రూ. 75 రూపాయల పింఛన్, ఒకరు చనిపోతే ఒకరికి పింఛన్లు ఇచ్చేవారని, వై.ఎస్.ఆర్ హయాంలో రూ. 200 పింఛన్ ఇచ్చారన్నారు. తెలంగాణ తోనే అభివృద్ధి సాధ్యమని కేసీఆర్ నమ్మి రాష్ట్రాన్ని సాధించారని, అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ. 200 నుండి రూ. 2000 లకు పింఛన్లు పెంచారన్నారు. వృద్ధులకు, దివ్యాంగులందరికి 44 లక్షల మందికి పింఛన్లు అందించారని నిరంజన్ రెడ్డి చెప్పారు. దివ్యాంగులకు రూ. 4000, ఒంటరి మహిళలకు రూ. 2000 కేసీఆర్ ఇచ్చారని, అలవికాని అబద్ధాలతో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రజలను ముంచారని ఆయన మండిపడ్డారు. ఏలినో పేరిట సాగు నీళ్లు అందించకుండా రైతులను మోసం చేస్తుందని. శ్రీశైలం ప్రాజెక్టులో చివరి నీటి బొట్టు కూడా వాడుకునే సౌకర్యం ఉన్నా రేవంత్ నిర్లక్ష్యంతో 5 టి.ఏం.సి లు ఆంధ్రా దోచుకెళుతుందని, 200 రోజులు మోటర్లు నడిపితే మన భూములు సస్యశ్యామలం అవుతాయని వివరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీనీ తిట్టడం తప్పితే ప్రజల ప్రయోజనాలు పట్టవని, పోతిరెడ్డిపాడు సందర్శనను ఆంధ్రా పోలీసులు అడ్డుకున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ హక్కులు కాపాడడానికి వెళితే అక్రమంగా అడ్డుకున్నారని, సగం వర్షాకాలం ముగిసిన వ్యవసాయాని కి నీళ్లు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దని చెప్పారు. ఆదిత్యా దాసు అనే ఆంధ్రా అధికారిని రేవంత్ తన దగ్గర పెట్టుకొని తెలంగాణ హక్కులకు భంగం కలిగిస్తున్నారని, అధికారులు ప్రజల పక్షాన పని చేయాలని, ప్రభుత్వానికి వంతపాడే అధికారుల అంతు తెలుస్తామని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పడావ్ పెట్టడం సహించ మని, దీనిపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, కె. మాణిక్యం, మహిళా సర్పంచులు శోభా, పద్మ, రాజమ్మ, నందిమల్ల శారద, నాగమ్మ, షెమీం, కౌన్సిలర్స్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, స్వాతి హరిబాబు, శిరీష రమేష్ గౌడ్, ఏర్వ అరుణ శ్రీనివాసులు, శంకరమ్మ బాబు నాయక్, విజయ్ కుమార్, రఘువర్ధన్ రెడ్డి, దేవర్ల నరసింహ, మాధవ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్, జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్, స్టార్ రహీమ్, సమద్, ఆరీఫ్, ఫజల్, వెంకట్ సాగర్, సూర్యవంశం గిరి, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, మాజీ సర్పంచి శారద, కుమ్మరి యాదమ్మ సత్యం, బాల్ చంద్రయ్య, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి..

**నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష**
**భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జే. జీవన్ కుమార్ తీర్పు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో ఆగస్టు 18 (నినాదం):** మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జే. జీవన్ కుమార్ మంగళవారం తీర్పు వెలువరించారు. కాటారం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో ములుగు జిల్లా మల్లూరు శివారు మొట్లగూడెం గ్రామానికి చెందిన ఎలగొండ నవీన్‌పై నేరం రుజువు కావడంతో కోర్టు ఈ శిక్ష విధించింది. మల్హర్‌రావు మండలానికి చెందిన మైనర్ బాలిక హనుమకొండలో ఇంటర్ చదువుతున్న సమయంలో నవీన్‌ను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైంది. ప్రేమిస్తున్నానని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని చెప్పి 2021 ఏప్రిల్ 3న బాలికను ఇంటి నుంచి పిలిపించాడు. కాటారం మండలం బస్వాపూర్‌కు చేరుకున్న బాలికను సమ్మక్క ములుగు జిల్లా ప్రస్తా మేడారం బర్లగూడెంలోని తన స్నేహితుడి ఇంటికి తీసుకెళ్లి మూడు రోజుల పాటు నిర్బంధించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం తన స్వగ్రామమైన మొట్లగూడెంకు తీసుకెళ్లి మరో రెండు రోజుల పాటు అదే విధంగా దాడికి పాల్పడ్డాడు.

**పటిష్ట ఆధారాలతో ఛార్జిషీట్**

కుమార్తె కనిపించకపోవడంతో బాధితురాలి తండ్రి కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి కాటారం ఎస్ఐ సాంబమూర్తి కేసు నమోదు చేశారు. అప్పటి కాటారం డీఎస్పీ బోనాల కిషన్ దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం లభ్యమైన సాక్ష్యాధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో లైజన్ ఆఫీసర్ జె. వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్ కె. రమేష్ సాక్షులను హాజరుపరిచారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎన్. విష్ణువర్ధన్ రావు, వెంకట్రామ్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది.

**పోలీసు అధికారులకు ఎస్పీ అభినందనలు**

కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసిన ప్రస్తుత కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జునరావు, ఎస్ఐ శ్రీనివాస్, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ రాజు, లైజన్ ఆఫీసర్ జె. వెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కె. రమేష్, లీగల్ సపోర్ట్ ఆఫీసర్ జే. రజితతో పాటు అప్పటి దర్యాప్తు అధికారులను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ముష్కరుల కదలికలపై కన్నేయాలి!

సంపాదకీయం

గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన వెనక ల్‌ఖైదా అనుబంధ సంస్థల ప్రమేయం ఉన్నట్లు అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి. ఐక్యరాజ్య సమితి కూడా దీనిని గుర్తించింది. భారత్‌లో దాడులకు అల్‌ఖైదా పథకాలు రచిస్తోందని, అనుబంధ సంస్థలను ప్రోత్సహిస్తోందని అంటున్నారు. ఢిల్లీ ఎర్రకోట ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. ఎనఎస్‌జీ, ఎనఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారత దేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటికిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. తరవాత ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇస్లామిక్ టెర్రరిస్టులు లక్ష్యం భారత్ దాడులు జరిగిన ప్రతిసారీ రుజువు అవుతూనే ఉంది. ఈ విషయంలో వారికి గట్టి బుద్ధి చెప్పకపోతే దేశం మరిన్ని దాడులకు గురికాక తప్పదు. ఇదిలావుంటే పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ హిందువులపై అక్కసు వెళ్లగక్కారు. దేశ విభజన సమయంలో దాదాపు 30 శాతంగా ఉన్న హిందువులు ఇప్పుడు 3 శాతానికి పడిపోయారు. బెదిరింపులు, ఒత్తిళ్లతో మతమార్పిళ్లు చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. పాక్‌లో ఇప్పుడున్న 3శాతం మంది హిందువుల ను పాక్ ముస్లింలు భరించే స్థితిలో లేరని జర్దారీ చేసిన వ్యాఖ్యలు మనకు ఓ హెచ్చరిక లాంటివి. ఈ క్రమంలో ప్రతి ఉగ్రదాడి వెనక పాక్ హస్తం ఉండడంతో పాటు, నిరంతరం అది ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూనే ఉంది. ఇటీవవల పాక్‌కు చెందిన మాజీమంత్రి ఒకరు లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్‌కు శిష్యుడినని ప్రకటించుకున్నారు. ఇవన్నీ కూడా తేలికగా తీసుకోరాదు. కేవలం ఆపరేషన్ సిందూర్‌తో ఇది సమిసి పోలేదని గుర్తించాలి. ఎప్పటికప్పుడు దాడుల ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి కదలికలను ప్రజలు కూడా గుర్తించాలి. మన పక్కన ఎవరు ఏం చేస్తున్నారో కన్నేసి ఉంచాలి. ఎందుకంటే మత మార్పిళ్లు, దాడులు ఆయుధంగా ఇస్లామిక్ ఉగ్రవాదులు నిరంతరం పంజా విసురుతూనే ఉన్నారు. పుణెలో టిఎసిఎస్ కంపెనీలో మతమార్పిడికి ఎలాంటి కుట్రలు చేశారు చూశాం. ఇవన్నీ ఓ పద్ధతి ప్రకారం జరుగుతున్నాయి. ఇలాంటి ముష్కరులకు మనదేశంలో ఉండే స్థానం లేకుండా చేయాలి. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఏదో రకంగా ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదులతో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడుతున్నారు. ఇకపోతే గతంలో ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండడం మంచిది. ఎవరు ఎలా ఉంటున్నారో గుర్తించాలి. వారి నయవంచక మాటలకు నమ్మి మోసపోవద్దు. ముఖ్యంగా ఎక్కడెక్క ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయిలో ప్రజజలు అప్రమత్తంగా ఉండాలి. కొత్తగా వస్తూ పోతున్న వారి కదలికలను గుర్తించాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా అధికారుల బాధ్యతలను భుజాన వేసుకోవాలి. దుర్ఘటనలు జరిగిన తరవాత చింతించే బదులు అనుమానంతో మన పనులు మొదలు పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకోకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండడం అలవర్చుకోవాలి. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉన్నవారు కూడా మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని గతంలో రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థలు వేటాడుతూనే ఉన్నాయి. పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం వివిధ రూపాల్లో మనపై నిరంతరం దాడులకు పురమాయిస్తోంది. ఈ దేశంపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు మనదేశం ఏమయినా ఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, మెట్రో స్టేషన్లలో ప్రజలే అనుమానంతో పరిశీలన చేయాలి. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం.

## ప్రపంచ సమస్యలకు పరిష్కార ఔషధం

# సమానవత్వమే !

(19 ఆగష్టు "ప్రపంచ మానవత్వ దినోత్సవం" సందర్భంగా)

**జీవకోటిలో మనిషి మాత్రమే ప్రత్యేక జీవి. మాట్లాడగలడు. జంతువులన్నీ నాలుగు లేదా అంత కన్న ఎక్కువ కాళ్లతో భూమికి సమాంతరంగా శరీరాన్ని కలిగి ఉంటాయి. మనిషి మాత్రం రెండే కాళ్లతో ధరిణిపై నిటారుగా నిలబడి ఆకాశాన్ని ముద్దాడే ప్రయత్నం చేస్తున్నాడు. విపరీతంగా ఆలోచించటంలో ఘనుడు. సహాయం చేయగల సమర్థుడు. పరహితం కోరగలడు. వర్తమానాన్ని మార్చగల ప్రబుద్ధుడు. భవిష్యత్తును తనకు అనుకూలంగా మర్చుకోగలడు. స్వార్థం పెరిగితే హింసకు కూడా వెనుకాడడు. మనిషి ప్రకృతి ప్రేమికుడు. ప్రాణికోటి మనుగడకు ప్రకృతి గొడుగు పడుతుంది. అలాంటి ప్రకృతిని సహితం స్వార్థ మానవుడు తనకు అనుకూలంగా మార్చుకుంటూ, పర్యావరణ విధ్వంసం చేయగలడు. పగలు ప్రతీకారాలు రగిలితే యుద్ధాలు చేయగలడు. మానవ జాతిని సంక్షోభంలోకి నెట్టగలడు. మన చుట్టు జరుగుతున్న మంచి చెవులకు మనమే బాధ్యులు అని మరిచిన అతి తెలివి నవ్య నరుడికే సొంతం. జీవితంలో ఎదురయ్యే జయాపజయాలకు సూత్రధారులు కూడా మానవులే.**

స్వచ్ఛందంగా ఆపన్నహస్తం ఇవ్వడం మానవత్వం:

మనిషిని మనిషి ఆదుకుంటే మానవత్వం. మానవత్వం విరబూయడమే దివ్యత్వం. మనిషిని మనిషి ద్వేషిస్తే, రక్తపాతం. మానవత్వం నశించిన నర రూపం రాక్షసత్వానికి ప్రతినిధి. మనిషిని మనిషి దోచుకుంటే అరాచకత్వం. నరున్ని నరుడు నరుక్కుంటే రాక్షసత్వం. నేటి ఆధునిక డిజిటల్-ఏఐ యుగంలో జరుగుతున్న అవాంఛనీయ యుద్ధాలు, సంక్షోభాలు, విపత్తులు, వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం కూడా నవతరం నరుడే అనడంలో సందేహం లేదు. ప్రమాదం లేదా అపాయంలో ఉన్న మనిషిని ఆదుకునే చేతులు దైవ సమానం. ప్రమాదకర దుస్థితుల్లో ఉన్న మానవాళి ఆకలి తీర్చడం, ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం, బాధల్లో మానవీయ చేయూతను ఇవ్వగల వీరులు కొందరే ఉంటారు. అలాంటి నిస్సహాయ మానవాళిని రక్షించడానికి, మరో జీవితం ఇవ్వడానికి నడుం బిగించే మానవతావాదులను శాంతి స్థాపకులు లేదా పీస్ కీపర్స్ అనే పేర్లతో ఐరాస పిలవడం జరుగుతోంది. తమ ప్రాణాలను సహితం లెక్కచేయకుండా సాయం అందించే మానవతా మూర్తులకు పాదాభివందనాలు సమర్పించినా తక్కువే. అలాంటి మానవీయ సేవకులు కొన్ని సందర్భాల్లో తమ ప్రాణాలను కూడా కోల్పోవడం విచారకరం.




ప్రపంచ మానవతా దినోత్సవం-2026 ఇతివృత్తం :

19 ఆగష్టు 2003 రోజున బాగ్దాద్ నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన బాంబు పేలుడులో 22 మంది మరణించడం, అందులో మానవీయ సేవకులు కూడా ఉండడం కడు విచారకరం. యుద్ధాలు, విపత్తులు, కరువు కాటకాలు, అశాంతియుత వాతావరణాలు, ఆకలి చావులు లాంటి సంక్షోభ సమయాల్లో ఇతరుల ప్రాణాలను కాపాడే విధుల్లో తమ ప్రాణాలను కోల్పోతున్న మానవతామూర్తుల అమరత్వాన్ని, త్యాగాలను, నిస్వార్థ సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 19 ఆగష్టు రోజున "ప్రపంచ మానవత్వ దినోత్సవం" లేదా "వరల్డ్ హుమానిటేరియన్ డే"గా పాటించడం 2009 నుంచి కొనసాగుతున్నది. "వరల్డ్ హుమానిటేరియన్ డే-2026" సందర్భంగా "ప్రపంచ సంఘీభావాన్ని దృఢ పరచడం - స్థానిక పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం" అనే ఇతివృత్తాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలాంటి మానవతామూర్తుల సేవలను గుర్తించడం, వారిని సన్మానించుకోవడం, మనం కూడా మానవత్వాన్ని ప్రదర్శించడం, అలాంటి నిస్వార్థ సేవకులకు నిధులు సమకూర్చడం లాంటి కార్యక్రమాలు ఈ వేదికగా ప్రచారం చేయడం జరుగుతున్నది. ఐరాస స్వచ్ఛంద సేవా బృందాలు, రెడ్ క్రాస్, రోటరీ, లయన్స్ అంతర్జాతీయ సంస్థల ద్వారా సేవా మూర్తులు అభాగ్య జనులను కాపాడటంలో ముందుకు రావడం ముదావహం. నేడు జరుగుతున్న గాజా - ఇజ్రాయిల్ యుద్ధంలో 408 మంది మానవతా మూర్తులు ప్రాణాలను కోల్పోవడం సోచనీయం. ఐరాస నియమించిన ప్రతి 50 మంది స్వచ్ఛంద సేవకుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోతున్నట్లు గణాంకాలు నిర్ధారిస్తున్నాయి.

మానవతా మూర్తులను కాపాడుకోవాలేమా !

2019లో జరిగిన 277 ఘటనల్లో సిరియా, సూడాన్, కాంగో, ఆఫ్ఘనిస్థాన్, యెమెన్, మాలి లాంటి పేదరిక దేశాల్లో 483 మంది స్వచ్ఛంద సేవకులపై జరిగిన దాడుల్లో 125 మంది ప్రాణాలు కోల్పోగా, ఇతరులు గాయపడ్డారు. ఐరాస వివరాల ప్రకారం, 1,009 దాడుల్లో 199 మంది ఆరోగ్య కార్యకర్తలు మరణించగా, 628 మంది సేవకులు గాయపడడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో 29 మిలియన్ల పిల్లలకు మీసిల్స్ టీకాలు, 6.9 మిలియన్ల శిశువులకు పోషకాహారం అందించడం, 32 మిలియన్ల ప్రజలకు సురక్షిత తాగు నీరు అందించడం, 93 మిలియన్ల మానసిక రుగ్మత కలిగిన పిల్లలకు చేయూత ఇవ్వడం, 42 మిలియన్ల సాదు జంతువులకు టీకాలు లేదా చికిత్సలు అందించడం జరిగింది. విశ్వవ్యాప్తంగా ప్రతి ఏట దాదాపు 211 మిలియన్ల ప్రజలు ప్రకృతి వైపరీత్యాలు, సంక్షోభాల సుడిగుండాల్లో చిక్కి ఆపన్నహస్తం కోసం ఐరాస మానవతా మూర్తుల వైపు జాలిగా చూడడం గమనార్హం.


మానవత్వం ప్రకటించడానికి ముహూర్తాలు ఉండవు. మన ముందు జరిగే ప్రతి అన్యాయం, అవాంఛనీయ ఘటనను ప్రతిఘటించడానికి మనం కూడా స్వయం సేవకుల వలె మారాలి, మానవీయ చేతులను అవసరార్థులకు అందించాలి. ఆసుపత్రి వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, పోలీసు యంత్రాంగం, పారిశుద్ధ్య సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల సేవకులు, మునిసిపల్ సిబ్బంది లాంటి మానవతా మూర్తులు నిత్యం ప్రజల శ్రేయస్సు కోరి అమూల్య సేవలను అందించి, మానవతా పుష్పాల సుగంధాలను వెదజల్లాలి. మనిషిని దేవుడిగా మార్చగల సామర్థ్యం నిస్వార్థ మానవీయ సేవలకు ఉన్నదని గమనించాలి. సానుభూతికి బదులుగా సహానుభూతిని ప్రదర్శించి మనిషిలోని దైవత్వాన్ని తట్టి లేపాలి. ప్రపంచ సమస్యలకు దివ్య ఔషధం మానవత్వమే అని రుజువు చేయాలి. చెట్టంత పెరిగి చెట్టు వలె పరహితం కోరి బతకడం అలవర్చుకోవాలి. లోకమంతా మానవతా మూర్తులతో నిండిపోయి, రాక్షసత్వాన్ని తుద ముట్టించాలి, మానవత్వ పరిమళాలను వెదజల్లాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

# పలు భావాల సమాహారం ఫొటోగ్రఫీ

**నాగరికంగా మనిషి ఎదగటం మొదలైన దశలో మానవుడికి తాను చూస్తున్న వాటిని వారసత్వ సంపదగా అందించాలనే కోరిక ఉండేది. కోరిక నుండి ఉద్భవించిన మహాద్భుతమే ఫోటోగ్రఫీ. ఎక్కడో రాతి గుహల గోడల మీద సూర్యకాంతి పడిన చోట నల్లగా మారటం గమనించి, కొన్ని రసాయనాలు వెలుతురు పడిన మేర నల్లటి ఆకృతిని ఏర్పరుస్తాయన్న విషయం అర్థంచేసుకుని క్రమంగా ఫొటోగ్రఫీ ఆవిర్భావానికి బీజం వేసాడు మానవుడు.**




ఎన్నో భావాలను ఒక్క చిత్రంతో తెలిపే గొప్పదనం ఒక్క ఫొటోగ్రఫీకి ఉంది. ఈ ఆధునిక కాలంలో మానవ జీవితంతో ఫొటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉంది. ఫొటోగ్రఫీకి శతాబ్దాల చరిత్ర ఉంది. రసాయనాలతో రూపొందించిన ప్లేటుపై కాంతిచర్యతో ఓ రూపాన్ని బంధించడాన్ని ఫొటోగ్రఫీ అంటారు. రెండు గ్రీకు పదాల కలయికే ఫొటోగ్రఫీ. "ఫోటో అంటే చిత్రం", "గ్రఫీ అంటే గీయడం" అని అర్థం. ఫొటోగ్రఫీ అంటే కాంతితో చిత్రాన్ని గీయడం. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుకు తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాల క్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్త పుంతలు తొక్కుతోంది. ఫాన్స్‌కు చెందిన లూయిస్ జే.ఎం.డాగ్యూరే 1837లో ఫొటోగ్రఫీ ప్రాసెస్‌ను కనుగొన్నారు. 1839 జనవరి 9న ఫెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ డాగ్యురే టైప్ ప్రాసెస్‌ను అధికారికంగా ప్రకటించింది. పూర్తి రూపం ఇచ్చి ఫొటోగ్రఫీ అనే ప్రక్రియను ప్రపంచానికి తెలియజెప్పేందుకు ఆ తర్వాత మరో 280 సంవత్సరాలు పట్టింది. ఈ మధ్యలో ఎందరెందరో పరిశోధకులు ప్రయోగాత్మకంగా దృశ్యాన్ని లోహం మీద బంధించేందుకు ప్రయత్నాలు చేశారు. కానీ చివరికి ఆ ఖ్యాతి దక్కింది ఎల్.జె.ఎల్. కు, 1837 ఫ్రెంచి ప్రభుత్వం ఆకాడమీ ఆఫ్ సైన్సెస్ వారి ముందు డాగురే తాను కనుగొన్న ఒక కొత్త పరి కరాన్ని ప్రదర్శించాడు. బయటవున్న చిత్రాన్ని ఒక నల్లటి ఫలకంపై ముద్రించి, ఆ పైన దానిని ప్రాసెస్' చేసి ఆ చిత్రాన్ని శాశ్వతంగా ప్రదర్శించ గలిగినదే ఆ ప్రక్రియ. అది జరిగింది జనవరి 9, 1839. ఆ అద్భుత మైన ఆవిష్కారానికి హక్కులు పరిశోధకుడికి ఇచ్చారు. అయితే ఇది ఒక వ్యక్తి హక్కు కాకూడదని భావించిన ఫ్రాన్స్ ప్రభుత్వం, ఆ పాటోగ్రఫీ పేటెంట్ తాను కొనుగోలు చేసి, ప్రపంచానికి ఉచిత బహుమతిగా ప్రకటించిన తేదీ ఆగష్టు 19, 1839. అలా ప్రపంచమంతా పోటోలు తీసుకునే హక్కును పొందిన ఆ తేదీని ప్రపంచ పాటోగ్రఫీ దినోత్సవంగా జరుపు కుంటారు. తొలిరోజుల్లో ఫోటోలు తీయించుకొనేందుకు మనుషులు భయపడేవారంటే నమ్మగలరా! తొలినాటి కెమెరా ఫోటో కావాలంటే దాని ఎదురుగా మనిషి 45 నిమిషాల పాటు కదలకుండా కూర్చోవాలి. అయితే ఆ 'రాకాసి' (కెమెరా) మనిషి లోని శక్తిని లాగేస్తుందని, ఫోటో తీయించుకుంటే జీవ శక్తి తగ్గిపోయి త్వరగా మరణిస్తారని భావించి నాడు ప్రజలు భయంతో దూరంగా సాగి పోయారు. ఫోటోలు తీయించుకుంటే ఆయుర్దాయం తగ్గుతుందనే నమ్మకం మన దేశంలోనూ చాలాకాలం ఉండేది. మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. కేవలం బ్రిటిష్ రాజు, జమీందారులు, సిపాయిలు మాత్రమే దీనిని ఉపయోగించేవారు. 1977 నుంచి ఫొటోగ్రఫీ సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. భారత్‌లో మొట్టమొదటిసారిగా లాలా దీనదయాళ్ ఫొటోగ్రఫీకి శ్రీకారం చుట్టారు. సమయం, సందర్భం ఏదైనా, నేడు ఫోటో లేని జీవితం ఊహించుకోలేం. ఎన్నో భావాలను ఒక్క చిత్రంతో తెలిపే గొప్పదనం ఒక్క ఫొటోగ్రఫీకి ఉంది. ఈ ఆధునిక కాలంలో మానవ జీవితంతో ఫొటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉంది. అప్పుడే పుట్టిన పసిబిడ్డ నుండి, అంతిమ యాత్ర వరకు ప్రతి దశ కెమెరాతో బంధించాల్సిందే. ఇప్పుడు ప్రతి సెల్ ఫోన్ ఒక కెమెరా. సెల్ ఫోన్ వున్న ప్రతి ఒక్కరూ ఫొటోగ్రాఫిలో నైపుణ్యం పొందుతున్నారు. ఫోటోగ్రాఫర్ తీసే ఫోటో చూస్తే కలిగే ఆనందం వేరు. నలుపు తెలుపు అయినా, సప్త వర్ణాలతో తీసింది అయినా మనసును తట్టి తీరుతుంది. అలా ఆవిర్భవించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవానికి ఏ యేటి కాయేడు ఆదరణ పెరుగుతోంది. ఎందరెందరో కెమెరాతో ట్రిక్కులు చేస్తున్నారు. తమ సృజనను ప్రదర్శి స్తున్నారు. ప్రతి సంవత్సరపు ఫోటో గ్రాఫిక్ దినోత్సవం కొత్త కొత్తగా కొనసాగుతోంది. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఏటా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఫోటో ప్రదర్శనతో పాటు, ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ పోటీలలో గెలుపొందిన వారికి అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**9440595494**

## విశేష రాజకీయ అనుభవ శాలి

# శంకర దయాళ్ శర్మ

**ఆగస్టు 19. దివంగత రాష్ట్రపతి ఎస్.డి.శర్మ జయంతి**



శంకర్ దయాళ్ శర్మ (ఆగస్టు 19, 1918—డిసెంబర్ 26, 1999) ప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, ఒక ప్రముఖ న్యాయవాది, రాజకీయ వేత్త, అసాధారణమైన విద్యార్హతలు కలిగిన పండితులు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులలో ఆయన ఒకరు. ఆయన భారత క్రియాశీల రాజకీయాలలో విశేష అనుభవం కలిగి, ఎన్నో ఉన్నత స్థానాలను నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో మంత్రిగా, రాష్ట్ర కాంగ్రెస్, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా, రాష్ట్రాల గవర్నరుగా, దేశ ఉప రాష్ట్రపతిగా, సర్వోన్నత పదవి రాష్ట్రపతిగా విధులు నిర్వహించిన విశేష అనుభవ శాలి. 1940 లలో తమ రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.1940 వ దశకంలో శర్మ భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. అదే దశకంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరి చివరి వరకూ అదే పార్టీకి విధేయులుగా ఉన్నారు. 1942 లో జరిగిన చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమంలో, స్వదేశీ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనడం ప్రారంభించిన వెంటనే శంకర్ దయాళ్ శర్మ కాంగ్రెస్ జాతీయ కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన భారత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాట కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారు.

భోపాల్ నగరంలో 1918, ఆగస్టు 19న జన్మించిన శర్మ సెయింట్ జాన్ కళాశాల, ఆగ్రా కళాశాల, అలహాబాద్ విశ్వ విద్యాలయం, లక్నో విశ్వ విద్యాలయం, ఫిట్జ్ విలియం కళాశాల, కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం, లింకన్స్ ఇన్, హార్వర్డ్ న్యాయ పాఠశాల మొదలైన అనేక విద్యా సంస్థల్లో విద్య నభ్యసించారు. శర్మ లక్నో విశ్వ విద్యాలయంలో 9 సంవత్సరాలు న్యాయ శాస్త్రాన్ని బోధించారు. తరువాత కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయంలో న్యాయ శాస్త్రాన్ని బోధించారు. శర్మ 1992 నుండి 1997 వరకు రాష్ట్రపతిగా, 1987 నుండి 1992 వరకు రామస్వామి వెంకటరామన్ రాష్ట్రపతిగా ఉన్నపుడు, ఉప రాష్ట్రపతిగా పనిచేసారు. అంతకు పూర్వం 1950 నుండి 1952 వరకు భోపాల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు.1952 లో అప్పటి భోపాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారి. 1956లో భోపాల్ మిగతా చిన్న రాష్ట్రాలతో కలిసి మధ్యప్రదేశ్ ఏర్పడేవరకూ ముఖ్యమంత్రిగా పనిచేశారు. విద్యా శాఖ, న్యాయ శాఖ మొదలైన అనేక శాఖల్లో కేంద్ర మంత్రిగా, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా పనిచేసారు.1960లలో ఇందిరా గాంధీ బలమైన మద్దతు దారుగా, ఆమె కాంగ్రెస్ పగ్గాలు చేపట్టడాన్ని సమర్థించారు. ఆమె ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో అనేక మంత్రి పదవులు నిర్వహించారు. 1972-74 మధ్యలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు.1974-77 మధ్యలో కమ్యూనికేషన్ల శాఖా మంత్రిగా పనిచేశారు.1984 లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు . పంజాబ్‌లో ఎన్నికల తర్వాత, 1985 లో శర్మ పంజాబ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. న్యాయవాద వృత్తిలో ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ సంఘం నుండి లివింగ్ లెజెండ్స్ ఆఫ్ ది లా అవార్డును అందుకున్నారు. ఆయన జీవిత చరమాంకంలో తీవ్ర అనారోగ్యానికి గురై, 1999 అక్టోబరు 9 న విపరీతమైన గుండెపోటుతో ఢిల్లీలో తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతిక కాయాన్ని విజయ్ ఘాట్ వద్ద ఖననం చేశారు.

# దిమాగీ నక్సల్స్..మరో పార్టీ పుట్టుక

**ప్రధాని నోట మాటరావడం ఆలస్యం..**


## సోషల్ మీడియాలో ఉత్పన్నం

న్యూఢిల్లీ, నినాదం:

కాక్రోచెస్ అంటూ సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా కాక్రోచ్ జనతాపార్టీ పుట్టుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తన సత్తా చాటింది. ఇప్పుడు ఇలాంటిదే మరో పార్టీ పుట్టుకు వచ్చింది. సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించామని.. దిమాగీ నక్సల్స్ మాత్రం మిగిలారంటూ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా కొత్తపార్టీ పుట్టుకువచ్చింది. మోదీ ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోనే దిమాగీ నక్సల్ అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో తెరిచిన పార్టీ ఖాతాలకు అనూహ్య ఆదరణ లభించింది. ఇన్‌స్టాలో 1.81 లక్షలమంది, ఎక్స్‌లో 7000 మంది ఆ ఖాతాలను అనుసరించారు. ఇన్‌స్టాలో దిమాగి నక్సల్ జనతా పార్టీ అనే పేరుతో ఖాతాలు తెరిచారు. యువత ప్రశ్నించడమే కాదు, సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా వెతకాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఐఐటీ ఢిల్లీ యాభై ఏడవ స్నాతకోత్సవంలో చేసిన వ్యాఖ్యల సంగతి ఎలా ఉన్నా యువత ప్రశ్నిస్తూనే ఉంది. సమస్యలకు పరిష్కారాం చూపాలని ప్రధాని మోడీ అనడం చూస్తుంటే..పాలకులు ఎందుకన్న ప్రశ్న ఉదయిస్తోంది. నిజానికి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది? అధికారంలో ఉన్న పాలకులదాకాదా అన్నది తేల్చాలి. 2014లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు యువతకు ఎన్నో ఆశలు కల్పించింది. ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, తయారీ రంగం విస్తరణ, పెట్టుబడుల పెంపు, అవినీతి నిర్మూలన, నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి అంశాలపై ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ మరచిపోవడం మోడీకి తగదు. ఇవన్నీ పక్కన పెట్టి దిమాగీ నక్సల్స్ అని మేధావులను దూషించడం కూడా సరికాదు. ఇప్పటివరకు యువతకు ఎన్ని ఉద్యోగాలు వచ్చాయంటే.. చెప్పలేం. ఆందోళనలు చేస్తున్న యువతను చూసైనా పాలకులు కళ్లు తెరవాలి. పేపర్ లీకేజీలతో విద్యార్థుల ఆశలపై నీల్లు చల్లడం వల్లనే కదా యువత ఆందోళన బాట పట్టింది. నీట్ వివాదం ఈ పరిస్థితికి ఒక ఉదాహరణ మాత్రమే. విద్యార్థులు నెలల తరబడి ఆందోళనలు చేస్తే, వారి సమస్యలను వినడం, విచారణ జరిపించడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం లాంటి పనులను ప్రభుత్వం చేయడం లేదు. పైగా నిరసనకారులకు 'పరిష్కారం వి రే చూపండి' అని చెప్పడం ద్వారా ఏం సందేశాన్ని ఇవ్వదలుచుకున్నారో మేడీ చెప్పాలి. ఈ చర్య నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వం పాలనా బాధ్యతలు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా ఉంది. పరిష్కారం చూపాలంటే ముందు యువతకు అధికారంలో భాగస్తామ్యం కల్పించాలి. నిజానికి యువత కోరుతున్నది కూడా ఈ దేశ అభివృద్ధిలో తమను కూడా భాగస్వాముల్ని చేయమని, తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించమని అంటున్నారు. తద్వారా వికసిత భారత్‌లో తమను కూడా భాగస్వాములను చేయమంటున్నారు. ఇవి ఏవీ జరగకుండా, అన్నింటికీ దూరంగా ఉంచడం వల్ల అభివృద్ధి ఎలా జరుగుతుందని అనుకుంటున్నారో వివరించాలి. యువత ప్రశ్నలు నీట్‌కే పరిమితం కావాల్సిన అవసరం లేదు. పెరుగుతున్న విదేశీ అప్పు, ధరలు, నిరుద్యోగం, అవినీతి ఆరోపణలు, పరిపాలనలో జవాబుదారీతనం, రాజకీయ ఫిరాయింపులు, దర్యాప్తు సంస్థలు, ఎన్నికల వ్యవస్థ వంటి కీలక సంస్థల స్వతంత్రతపై వ్యక్తమవుతున్న సందేహాలు.. ఇవన్నీ ప్రశ్నించాల్సిన అంశాలే. అయితే ప్రభుత్వం తన అధికారాన్ని ప్రశ్నను అణచడానికి కాకుండా, సమస్యను పరిష్కరించడానికి వినియోగిస్తే అసలు సమస్యే ఉండదు. కానీ ప్రభుత్వ ధోరణి అలా కనిపించడం లేదు. యువత పరిష్కారాలు చూపాలి, అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నించకూడదు అంటే కుదరదు. అందుకుఏ దిమాగీ నక్సల్ అనగానే పార్టీ పుట్టుకు వచ్చింది. ఇది ఓ రకంగా ప్రశ్నించడానికే అనుకోవాలి. ప్రశ్నలకు నాయకులు పరిష్కారాలు చూపించడానికి సిద్ధంగా ఉండాలి.

పొత్తి కడుపు లోపలి పొరకు ఇన్ఫెక్షన్ సోకితే

# శరీరంలో కనిపించే లక్షణాలు



**నిర్లక్ష్యం చేయొద్దంటున్నడాక్టర్!**

*పొత్తి కడుపు లోపలి పొరను పెరిటోనియం అంటారు. అంటే పొట్ట లోపల ఉండే భాగాల్ని, అంతర్గత అవయవాల్ని కప్పి ఉంచే పొర అని అర్థం. దీనికి ఇన్ఫెక్షన్ సోకితే పెరిటోనిటిస్ అంటారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకూడదని డాక్టర్లు అంటున్నారు. ఈ సమస్య వస్తే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స విధానాల గురించి తెలుసుకుందాం.*

**పెరిటోనిటిస్ ప్రధాన లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి: మొదట స్వల్పంగా మొదలై, హఠాత్తుగా తీవ్రమై తగ్గకుండా ఉండే నొప్పి. నొప్పి తీవ్రతకు కూర్చోవడం కూడా కష్టమవుతుంది.
కడుపు ఉబ్బరం, గట్టిపడటం: కడుపు వాచిపోయి, బిగుతుగా మారి, తాకితే తీవ్రమైన నొప్పి రావడం
మలబద్ధకం లేదా పేగుల స్తబ్దత (ఘుతీఘ్రీవ్అఎ ఆశ్రీవబం): పేగుల కదలికలు తాత్కాలికంగా ఆగిపోవడం.
డీహైడ్రేషన్ లక్షణాలు: నాలుక, పెదాలు ఎండిపోవడం, వేగంగా శ్వాస తీసుకోవడం.
వాపు , విపరీతమైన అలసట.
వేగవంతమైన గుండె స్పందన
తీవ్రమైన జ్వరం, చలి.

**ప్రధాన కారణాలు ....**

పెరిటోనిటిస్ ప్రధానంగా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల వల్ల లేదా అంతర్గత రసాయన ద్రవాలు లీక్ అవ్వడం వల్ల వస్తుంది.
సెకండరీ ఇన్ఫెక్షన్లు – చాలా సాధారణం)
పొట్టలోని ఇతర అవయవాలు దెబ్బతిని, వాటిలోని ఇన్ఫెక్షన్ పెరిటోనియం పొరకు పాకినప్పుడు ఇది వస్తుంది.
అపెండిసైటిస్ పగిలిపోవడం
పేగుల్లో రంధ్రాలు పడటం (డైవర్టికులైటిస్ ).
కడుపులో అల్సర్లు ముదిరి కడుపు గోడకు రంధ్రం పడటం
గర్భాశయ నాళం పగలడం కడుపు శస్త్రచికిత్సల వల్ల ఇన్ఫెక్షన్ రావడం లేదా ఏదైనా బలమైన గాయం తగలడం.

**ప్రైమరీ ఇన్ఫెక్షన్లు**

ఇది నేరుగా పెరిటోనియంలోనే మొదలవుతుంది.
కాలేయ వ్యాధులు , గుండె వైఫల్యం లేదా క్యాన్సర్ వల్ల కడుపులో నీరు చేరినప్పుడు ఇన్ఫెక్షన్ రావడం.
కిడ్నీ సమస్యలకు చేసే పెరిటోనియల్ దయాలసిస్ లేదా ఫీడింగ్ ట్యూబ్‌ల ద్వారా బ్యాక్టీరియా లోపలికి చేరినప్పుడు.
కెమికల్ పెరిటోనిటిస్
శరీరంలోని ఆమ్లాలు, ద్రవాలు బయటకు లీక్ అయి పెరిటోనియంపై పడినప్పుడు ఇన్ఫెక్షన్, వాపు వస్తుంది.
ప్యాంక్రియాస్ నుంచి ఎంజైమ్‌లు లీక్ అవ్వడం .
పిత్తాశయం నుంచి బైల్ (పిత్త రసం) లీక్ కావడం.
కడుపులో నుంచి యాసిడ్ లీక్ అవ్వడం.
సమయానికి చికిత్స అందకపోతే:
సెప్సిస్, సెప్టిసీమియా: రక్తంలో ఇన్ఫెక్షన్ వ్యాపించి ప్రాణాపాయం కలగడం.
డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత.
కిడ్నీ పనితీరు దెబ్బతినడం
పేగుల్లో అడ్డంకులు ఏర్పడటం.

**రోగ నిర్ధారణ పరీక్షలు**

వైద్యులు కడుపును భౌతికంగా పరీక్షించడంతో పాటు కింది పరీక్షలు చేస్తారు.
రక్త పరీక్షలు: ఇన్ఫెక్షన్ తీవ్రతను బట్టి తెల్ల రక్త కణాల సంఖ్య పెరుగుదలను గుర్తించడం.
ఇమేజింగ్ పరీక్షలు: అల్ట్రాసౌండ్, స్కాన్ లేదా పారాసెంటెసిస్ కడుపులో చేరిన ద్రవాన్ని సూది ద్వారా తీసి ల్యాబ్‌లో పరీక్షించడం.



చాలీచాలని బతుకులు...

# స్ట్రీట్ వెండర్స్ జీవన మెతుకులు



- కుటుంబ పోషణకోసం... రోడ్లు వీధుల వెంట వ్యాపారం
- రెక్కాడితే గాని... డొక్కాడని గరీబు బతుకులు
- సహాయ పడాలంటున్న.. జవహర్ నగర్ స్ట్రీట్ వెండర్స్

**జవహర్ నగర్ ఆగస్టు 18 (నినాదం):** **చాలీచాలని బతుకులు కుటుంబ పోషణ కోసం రోడ్లు వీధుల వెంట వ్యాపారులు చేసుకునే జవహర్ నగర్ వీధి వ్యాపారుల దుస్థితి. జవహర్ నగర్ లో వీధులు పార్కులు రవాణా కేంద్రాలు నిర్మాణ స్థలాల సమీపంలోని బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించబడుతున్నటువంటి ప్రజా ప్రదేశాలలో వస్తువులను అమ్ముకొని జీవనం సాగిస్తున్న పేద మధ్య తరగతి ప్రజల జీవన విధానం మనం నిత్యం గమనిస్తూనే ఉన్నాం. జవహర్ నగర్ ప్రాంతంలో వీధి వ్యాపారుల దుస్థితి: కాలం మారినా ప్రపంచం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్నా హైదరాబాద్ హైటెక్ యుగం వైపు పరిగెత్తుతున్నా జవహర్ నగర్ లోని వీధి వ్యాపారుల పరిస్థితి గుంతలో పడ్డ బొంత లా తయారయింది. పొట్టకూటి కోసం రోజంతా కష్టించే వారి బతుకులు బాగు చేసేందుకు ఏ ఒక్కరూ ముందుకు వచ్చి మేమున్నామంటూ భరోసా ఇవ్వలేని రాజకీయ వాతావరణం. వెరసి జవహర్ నగర్ లోని వీధి వ్యాపారుల పరిస్థితి.**

**వీధి వ్యాపారాలు:** జవహర్ నగర్ లో సుమారుగా 100కు పైగా కాలనీలో విస్తరించి మెగా కార్పొరేషన్ గా ఏర్పడ్డాక ప్రజల అవసరాల కోసం వీధి వ్యాపారాలు ఎక్కువగా రోడ్ల వెంబడి, కాలనీల వెంబడి నిత్యం జరుగుతుండగా వీధి వ్యాపారుల బ్రతుకులు మాత్రం అగమ్య గోచరంగా తయారయ్యాయి. వీధి వ్యాపారులు సరసమైన వస్తువుల సేవలను అందించడం ద్వారా జవహర్ నగర్ పట్టణంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. అయినప్పటికీ వారి జీవితాలు ఆర్థిక అభద్రత అస్థిరమైన పరిస్థితులు ఆరోగ్య పరిస్థితులు ప్రమాదాలు సామాజిక వివక్ష తదితర సామాజిక రుగ్మతలతో బాధపడుతున్నారు.

**డైలీ ఫైనాన్స్ కష్టాలు:** మూలిగే నక్క మీద తాటి పండు పడ్డచందంగా అసలే ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న వారికి డైలీ ఫైనాన్స్ రుణ ఉచ్చులో చిక్కుకుంటున్నారు.
సామాజిక నిరాధారణ: వీధి వ్యాపారాలు తరచుగా నైపుణ్యం లేని వారుగా లేదా చదువు లేని వారుగా ముద్ర పడినందువల్ల వీరు సమాజంలో ఎక్కువగా వివక్షతకు గురవుతున్నారు.

**వ్యాపారాల్లో మహిళలే అధికం:** జవహర్ నగర్ వీధులు ప్రధాన రోడ్ల వెంబడి చిరు వ్యాపారం నిర్వహించేది ఎక్కువగా మహిళలే కావడం గమనార్హం. కూరగాయల నుండి మొదలుకొని పువ్వులు పండ్లు రెడీమేడ్ గాజులు ఫ్యాన్సీ వస్తువులు, చేపలు, తదితర వస్తువుల్ని ఎక్కువగా విక్రయించేది మహిళలే వీరు తమ వస్తువులను తదితరాలను తక్కువ ధరకు విక్రయిస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

**దుర్భర జీవితం:**
జవహర్ నగర్ పట్టణ వీధుల్లో వీధి వ్యాపారుల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా మారింది. అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులు తో తెచ్చిన సామాగ్రిని విక్రయిస్తుండగా సరైన అమ్మకాలు లేక నష్టాలు వెంటాడుతున్నాయి.

**వీధి వ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వీధి వ్యాపారుల సమస్యలను తీర్చడంలో సానుకూలంగా ఉంది. వీధి వ్యాపారుల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది. జవహర్ నగర్ లో వీధి వ్యాపారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. తోటకూర వజ్రేష్ యాదవ్. ( జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు). ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం వీధి వ్యాపారుల పట్ల వీధి వ్యాపారుల అభివృద్ధి కోసం వీధి వ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడి వారికి జీవన సౌకర్యాలు కల్పించాలని జవహర్ నగర్ ప్రజలు కోరుకుంటున్నారు.

### చాలీచాలని బతుకులు...



ఈ వ్యాపారంలో పూట గడవడం కష్టంగా ఉంది. సూపర్ మార్కెట్లు పెద్దపెద్ద కూరగాయల మార్కెట్ స్టాళ్లు, బిగ్ బాస్కెట్ లాంటి హైటెక్ మార్కెట్లు రావడం వల్ల మా వీధి వ్యాపారాలు సరిగ్గా నడవట్లేదు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

–వక్కలగూడెం నిర్మల ( కూరగాయల వ్యాపారి ప్రగతి నగర్)


### సుదూర ప్రాంతాల నుంచి వచ్చాం...




దూర ప్రాంతమైన ఉత్తరప్రదేశ్ నుండి పొట్ట చేత పట్టుకొని జవహర్ నగర్ వచ్చాం. పోటీ తీవ్రంగా ఉంది దినసరి సరుకులకే డబ్బుల్లేక అప్పు తెచ్చుకొని చాట్ బండారు నడుపుతున్నాను.

–నరేష్ సింగ్ పరిహార. ( అంబేద్కర్ నగర్ చాట్బండార్ వ్యాపారి)

### ఆన్లైన్ వ్యాపారాల వల్ల గిరాకీలు సరిగా లేవు...



ఆన్లైన్ వ్యాపారాల వల్ల మా గిరాకీలు సరిగా నడవట్లే, దినసరి కూలీ కూడా గిట్టుబాటు కావట్లేదు గిరాకి లేక కూరగాయలు ఎండిపోతున్నాయి.

–లలిత కూరగాయల వ్యాపారి (గబ్బిలాల పేట).

ఫైర్ సేఫ్టీపై ఆధునిక సాంకేతికతలతో

# కొత్త ప్రమాణాలు



**హైదరాబాద్ బ్యూరో,ఆగస్టు 18 (నినాదం) :** హైదరాబాద్‌లో క్రెడై , నారెడకోతెలంగాణ, ఎఫ్ ఎస్ ఏ ఐ హైదరా బాద్ చాప్టర్ సంయుక్తంగా తెలంగాణ విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ సహకారంతో 'ప్రొవిజనల్ ఎన్‌ఓసీ విధానం––ఆధునిక ఫైర్ సేఫ్టీ టెక్నాలజీలు'పై వర్క్‌షాప్ నిర్వహించారు. రెసిడెన్షియల్, కమ ర్షియల్, ఆసుపత్రులు, హోటళ్లు, విద్యాసంస్థలు, హై–రైజ్ భవనాల్లో అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రొవిజనల్ ఎన్ ఓసీ ప్రక్రియను సరళీకరించే అంశాలపై చర్చించారు. ఒకే ప్రాజెక్టు లోని పలు బ్లాకులకు ఒకే ప్రొవిజనల్ ఎన్‌ఓసీ జారీ చేసే విధానాన్ని కూడా శాఖ పరిచయం చేసింది. అగ్నిమాపక పంపులు, నీటి నిల్వలు, జనరేటర్ల పనితీరును రియల్‌టైమ్‌లో పర్యవేక్షించే సెన్సర్లు, ఆధునిక పొగ గుర్తింపు, స్మోక్ మేనేజ్‌మెంట్, ఆటోమేటెడ్ ఫైర్ సప్రెషన్ టెక్నాలజీల వినియోగంపై నిపుణులు అవగాహన కల్పించారు. తెలం గాణ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డీజీ విక్రమ్ సింగ్ మన్, ఐపీఎస్ మాట్లాడుతూ.. ప్రొవిజనల్ ఎన్‌ఓసీలు కేవలం పరిపాలనా ప్రక్రియ కాదని, భవన నిర్మాణంలోనే ఫైర్ సేఫ్టీని భాగం చేయడానికి అవి కీలకమని అన్నారు. డిజిటల్ పారదర్శకతతో అనుమతుల ప్రక్రియను సులభతరం చేస్తూనే ఆధునిక భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. క్రెడై హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జైదీప్ రెడ్డి, నారెడకో తెలంగాణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి కొప్పుల, ఎఫ్ఎస్ ఏ ఐ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు మనోజ్ వాహి తదితరులు పాల్గొని ఆధునిక ఫైర్ సేఫ్టీ టెక్నాలజీలను నిర్మాణ దశ నుంచే అమలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు.




క్రెడిట్ కార్డ్ యూజర్లకు

# షాకిచ్చిన ఆక్సిస్ బ్యాంక్

క్రెడిట్ కార్డ్ యూజర్లకు యాక్సిస్ బ్యాంక్ ఊహించని ఝలక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డు లావాదేవీలు, లేట్ పేమెంట్ ఛార్జీల వంటివి వాటిల్లో కీలక మార్పులు చేసింది. రూ.50 వేలకు మించి లేట్ పేమెంట్ చేస్తే భారీగా ఛార్జీలు చెల్లించాల్సి రావచ్చు. ఆగస్టు 28వ తేదీ నుంచే ఈ కొత్త రూల్స్ అమలులోకి తీసుకొస్తున్నట్లు తెలిపింది. క్రెడిట్ కార్డులకు సంబంధించిన 5 కీలక మార్పుల గురించిన వివరాలు తెలుసుకుందాం.ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ తమ క్రెడిట్ కార్డ్ యూజర్లకు ఊహించని షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డ్ నిబంధనలలో భారీ మార్పులు ప్రకటించింది. ఈ సవరించిన నిబంధనలు ఆగస్టు 28, 2026 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు తెలిపింది.

# ఐపీవో కోసం ఎగబడిన ఇన్వెస్టర్లు..




లిస్టింగ్ గెయిన్స్ కోసం చూస్తున్న ఇన్వెస్టర్లు ఐపీఓల కోసం ఎగబడుతున్నారు. టెలివిజన్ రంగానికి చెందిన సన్‌షైన్ పిక్చర్స్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ కోసం వచ్చిన కేవలం 90 నిమిషాల్లోనే 100 శాతం బిడ్లు రావడం గమనార్హం. మదుపరుల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. 54 లక్షలకు పైగా బిడ్లు దాఖలయ్యాయి. సబ్‌స్క్రిప్షన్ ముగిసే నాటికి పలు రెట్లు బిడ్లు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి ఈ ఐపీఓ గురించిన వివరాలు తెలుసుకుందాం.
సన్‌షైన్ పిక్చర్స్ ఐపీఓకు అనూహ్య స్పందన
90 నిమిషాల్లోనే సబ్‌స్క్రిప్షన్ పూర్తి
54 లక్షలకు పైగా బిడ్లు
ప్రముఖ ఫిల్మ్ అండ్ టెలివిజన్ నిర్మాత, దర్శకుడు విపుల్ షా ప్రమోట్ చేస్తున్న సన్‌షైన్ పిక్చర్స్ పబ్లిక్ ఇష్యూకు ఇన్వెస్టర్ల నుంచి అనూహ్యమైన ఆదరణ లభించింది. రూ. 282 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఆగస్టు 18, 2026 మంగళవారం ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైంది. బిడ్డింగ్ ప్రారంభమైన కేవలం 90 నిమిషాల్లోనే ఐపీఓ పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయి రికార్డ్ సృష్టించింది. ముఖ్యంగా రిటైల్ ఇన్వెస్టర్లు ఈ ఐపీఓలో షేర్ల కొనుగోలుకు విపరీతంగా పోటీపడ్డారు.
సన్‌షైన్ పిక్చర్స్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్‌కు వచ్చిన తొలి 90 నిమిషాల వ్యవధిలోనే బిడ్డింగ్ పూర్తయింది. ఎన్ఎస్ఈలోని డేటా ప్రకారం 54.59 లక్షల షేర్లకు గానూ గంటన్నరలోనే 54.86 లక్షల బిడ్లు దాఖలయ్యాయి. రిటెయిల్ కోటా 1.49 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 1.16 రెట్ల మేర సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ కంపెనీ ఇప్పటికే యాంకర్ మదుపరుల నుంచి రూ. 84.64 కోట్ల నిధులను సమీకరించింది.
షేరు ధరలు ఇలా
సన్‌షైన్ పిక్చర్స్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 18వ తేదీన మొదలై ఆగస్టు 20వ తేదీ వరకు కొనసాగనుంది. ఒక్కో షేరు ధర రూ. 342 నుంచి రూ. 360గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ. 282 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా ఐపీఓకు వచ్చింది. ఈ ఐపీఓ ద్వారా 48 లక్షల ఫ్రెష్ షేర్లు, 30.37 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తున్నారు. విపుల్ అమృతలాల్ షా, షెఫాలీ విపుల్ షా ప్రమోటర్లుగా తమ వాటాలను ఆఫర్ ఫర్ సేల్ (ఠాఖీూ) ద్వారా విక్రయిస్తున్నారు. ఈ కంపెనీ షేర్లు ఆగస్టు 25, 2026న స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కానున్నాయి. కనీసం 41 షేర్లు (ఒక్కో లాట్ విలువ సుమారు రూ. 14,760) కొనుగోలు చేయాల్సి ఉంటుంది. రూ. 172.80 కోట్ల విలువైన తాజా షేర్లు, రూ. 109.34 కోట్లు విలువైన ఆఫర్ ఫర్ సేల్ ద్వారా షేర్లను విక్రయిస్తున్నారు. ఐపీఓలో షేర్లు దక్కించుకున్న వారికి ఆగస్టు 21న అలాట్మెంట్ ఉంటుంది. ఎన్ఎస్ఈలలో రూ. 165 వద్ద షేర్లు లిస్టయ్యాయి.

# 15 కొత్త ఫ్రాంచైజీలతో దక్షిణాదిలో యాక్టివ్.ఇన్




**హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు 18 (నినాదం) :** ప్రీమియం కిటికీలు, ఫసాడ్‌లు, రైలింగ్‌లు, ఆటోమేషన్, స్మార్ట్ బిల్డింగ్ సొల్యూషన్ల సంస్థ యాక్టివ్ గ్రీన్ ప్రోడక్ట్స్ (యాక్టివ్.ఇన్) దక్షిణ భారతదేశంలో విస్తరణకు సిద్ధమవుతోంది. రానున్న 12––18 నెలల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, గోవాతో పాటు భువనేశ్వర్‌లో 15 కొత్త ఫ్రాంచైజీ అవుట్‌లెట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. బెంగళూరులో సొంత షోరూమ్‌ను ప్రారంభించిన సంస్థ, కర్ణాటకలో కొత్త తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం తెలంగాణలోని సుల్తాన్‌పూర్, పాశమైలారం ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి కొనసాగుతోంది. కంపెనీలో ప్రస్తుతం 400 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. తయారీ, టెక్నాలజీ, సేవా సామర్థ్యాలను విస్తరించి రూ. 1,000 కోట్ల వ్యాపార సంస్థగా ఎదగడమే లక్ష్యమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ముదునూరి వెంకట సుబ్బరాజు తెలిపారు. దక్షిణాది మార్కెట్లలో వేగవంతమైన, నాణ్యమైన సేవలను అందించేందుకు తయారీ సామర్థ్యాలను పెంచుతున్నామని సీఈఓ, డైరెక్టర్ పోతురాజు శ్రీలక్ష్మీ నరసింహారావు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో డిజైన్ డెమోక్రసీ 2026



**హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు 18 (నినాదం) :** దేశంలోని ప్రముఖ డిజైన్ ఫెస్టివల్ డిజైన్ డెమోక్రసీ నాలుగో ఎడిషన్ సెప్టెంబర్ 18 నుంచి 20 వరకు హైదరా బాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుంది. 200కు పైగా డిజైన్ బ్రాండ్లు, 150 మందికి పైగా ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, కళాకారులు, నిపుణులు పాల్గొననుండగా.. 30 వేల మందికి పైగా సందర్శకులు హాజ రవుతారని నిర్వాహకులు తెలిపారు. ఆర్కిటెక్చర్, ఇంటీరియర్స్, ఫర్నిచర్, లైటింగ్, ఆర్ట్, హస్తకళలు, ప్రొడక్ట్ డిజైన్ రంగాల్లో ప్రత్యేక ప్రదర్శనలు, ఇన్‌స్టాలేషన్లు ఏర్పాటు చేయనున్నారు. 'మ్యూ జియం ఆఫ్ తెలంగాణ', 'గ్యాలరీ ఆఫ్ సస్టైనబి లిటీ', 'ది ఆర్ట్ ఎడిట్', 'ది ఫ్యాబ్రిక్ ఆఫ్ డిజైన్' వంటి క్యూరేటెడ్ ఎగ్జిబిషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలవను న్నాయి. 'డీడీ టాక్స్ ', 'డీడీ ఫోకస్ 'లో ప్రముఖ ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, కళాకారులు డిజైన్ భవిష్యత్తుపై చర్చించనున్నారు. భారీ ఆర్ట్ ఇన్‌స్టాలేషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు, కేఫ్‌లు, కాన్సెప్ట్ కిచెన్లు, క్రాఫ్ట్ బార్‌లతో 'ది గౌర్మెట్ జోన్'ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. భారతీయ డిజైన్ ప్రతిభకు వేదిక కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




మళ్లీ పెరిగిన

## బంగారం ధరలు.. స్థిరంగానే వెండి



### ఆగస్ట్ 18న హైదరాబాద్ రేట్లు ఇవే

క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతుండటంతో బంగారం ధరలు కూడా పెరుగుతూనే ఉన్నాయి. కిందటి రోజు స్థిరంగా ఉండగా ఇవ్వాళ మళ్లీ ఎగబాకాయి. మరోవైపు వెండి ధరలు మారకుండా స్థిరంగానే ఉన్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో మాత్రం గోల్డ్, సిల్వర్ రేట్లు ఇంకా పెరిగాయి. ఉదయం 10 గంటల తర్వాత ధరలు మళ్లీ పెరిగే అవకాశాలు ఉన్నాయి. పండగలు, పెళ్లిళ్ల సీజన్ వేళ భారతదేశంలో బంగారానికి మళ్లీ డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. దానికి తగ్గట్టుగానే రేట్లు కొద్ది రోజులుగా ఎగబాకుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా అంతర్జాతీయ ఉద్రిక్తతలే కారణంగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఒక కొలిక్కి రావట్లేదు. హార్ముజ్ జలసంధి నియంత్రణకు సంబంధించి విభేదాలు వస్తున్నాయి. ఇదే సమయంలో అమెరికా నౌకాదళం ఇరాన్ నౌకల దిగ్బంధనం కొనసాగుతుంది. తాజాగా హార్ముజ్ జలసంధి గురించి ఇరాన్, ఒమన్ చర్చలు సాగిస్తుండగా యుఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. తమ ప్రయోజనాల్ని దెబ్బతీస్తే ఒమన్ దేశంపై బాంబుల వర్షం కురిపిస్తానని హెచ్చరించారు. ఇదే సమయంలో తెల్ల జెండా ఎగరేసి ఇరాన్ లొంగిపోవాలని స్పష్టం చేశారు. దీంతో మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు ఆందోళనలను మరింత పెంచాయి. ఇది క్రూడ్ ఆయిల్ ధరల్ని విపరీతంగా పెంచుతోంది. తాజాగా మరో 2 శాతం పెరిగి బ్యారెల్ ముడి చమురు ధర 90 డాలర్లు దాటింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం, వెండి రేట్లు పెరిగాయి. వందేమాతరమే ముందు పాడాలని ఎక్కడా చెప్పలేదు.. మద్రాసు హైకోర్టు కీలక వ్యాఖ్యలు
స్పాట్ గోల్డ్ రేటు ప్రస్తుతం ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్సుకు 4420 డాలర్ల స్థాయిలో ఉంది. ఇక సిల్వర్ రేటు చూస్తే 66 డాలర్లకు చేరింది. డాలరుతో రూపాయి మారకం విలువ ప్రస్తుతం రూ. 95.60 స్థాయిలో ఉంది. చేతిలో చిల్లిగవ్వ లేదు.. హైదరాబాద్ గోల్డ్, సిల్వర్ రేట్లు.. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా దేశీయంగా కూడా రేట్లు పుంజుకున్నాయి. హైదరాబాద్ నగరంలో ఆగస్ట్ 18న పసిడి ధరలు పెరిగాయి. 22 క్యారెట్లకు చెందిన బంగారం ధర తులం ఇప్పుడు రూ. 500 పెరగడంతో రూ. 1,42,700 వద్ద ఉంది. దీనికి ముందటి రోజు స్థిరంగానే ఉంది.

## భవానీ నగర్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నాచారం, ఆగస్టు 18 ( నినాదం ):** నాచారం డివిజన్‌లో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భవానీ నగర్ అండర్ డ్రైనేజ్ మరియు సీసీ రోడ్ల పనులు ప్రారంభమయ్యాయి. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో నాచారం డివిజన్ అధ్యక్షులు నూతలకంటి పర్యవేక్షణలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. భవానీ నగర్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సమస్యలకు పరిష్కారం చూపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమం లో డిసిసి నాయకులు రామ్ రెడ్డి, రాజి రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, ఫస్సిఉద్దీన్, ధర్మ కర్త సునీల్ రెడ్డి, గద్ద క్రాంతి కిషోర్, శంకర్ గౌడ్, పూర్ణిమ, సనా, జూపల్లి రాజేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్ టెక్నిక్ విద్యా విధానంలో 97 జీవోను రద్దు చేయాలి

- పాత పద్ధతికి కొనసాగించాలని నిరసన తెలిపిన విద్యార్థులు
- మద్దతు తెలిపిన బిఆర్ఎస్




**వికారాబాద్, ఆగస్టు 18(నినాదం ):** పాల్ టెక్నిక్ విద్యా విధానంలో జీవో నెంబర్ 97 ద్వారా శక్తి విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం పాల్ టెక్నిక్ విద్యా విధానాన్ని భ్రష్టు పట్టించే యత్నం చేస్తోందని వికారాబాద్ జిల్లా కేంద్రంలో పాల్ టెక్నిక్ విద్యార్థులు నిరసన తెలిపారు. రోడ్డుపై బఠాయించి నిరసన చేయాలాని భావించిన వారికి పోలీసుల ద్వారా విరుద్ధమైనా సాంకేతాలు రావడంతో వారు బ్లాక్ గ్రాండ్ లో నిరసన తెలిపారు. పాల్ టెక్నిక్ విద్యా విధానంలో చేపట్టనున్న మార్పులతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని విద్యార్థులు తెలిపారు. పాల్ టెక్నిక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బిటెక్ ద్వితీయ సంవత్సరంలో చేరే అవకాశన్ని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. నూతన విద్యా విధానంతో పాల్ టెక్నిక్ విలువ తగ్గుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాత పద్ధతినే కొనసాగించాలని కోరారు. విద్యార్థుల నిరసనకు స్థానిక మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ సంఘీభావం తెలిపారు. నిరసనలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన పద్ధతిని విద్యార్థులు నిరాకరిస్తున్న నేపథ్యంలో 97 జీవోను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. పాల్ టెక్నిక్ విద్యా విధానంలో మార్పు హర్షించతగిదిగా లేవని తెలుస్తోందని అన్నారు. విద్యార్థులు కోరినట్లుగా పాత పద్ధతిని కొనసాగించాలని ఆయన అన్నారు. నూతన విధానం కూడా సంబంధిత శాఖలో ఉన్న వందల కోట్ల నిధులను కొల్లగొట్టే యత్నంలో భాగమేనని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్ ను గౌరవించి 97 జీవోను రద్దు చేయాలని పాత పద్ధతిలో పాల్ టెక్నిక్ విద్యా విధానాన్ని కొనసాగించాలని కోరారు.

## ఇంటర్నేషనల్ రికార్డ్‌లో మెరిసిన వికారాబాద్ చిన్నారి సాయి నేత్ర

**వికారాబాద్, ఆగస్టు 18(నినాదం ):** వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం మాలసోమారం గ్రామానికి చెందిన వసంత్ కూతురు చిన్నారి కళాకారిణి సాయి నేత్ర అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి వార్తల్లో నిలిచింది. తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్, సంగీతిక కళానిలయం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన తెలంగాణ తల్లికి వందనం భరతమాతకి అభివందనం, ట్రేడిషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ కార్యక్రమంలో సాయినేత్ర పాల్గొని విశేష ప్రతిభ కనబరిచింది. చిన్న వయసులోనే ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్‌లో పాల్గొని జిల్లా ఖ్యాతిని పెంచడం పట్ల మాలసోమారం గ్రామస్తులతో పాటు వికారాబాద్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, చిన్నారికి అభినందనలు తెలిపారు.




## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

ముమ్మారెడ్డి ప్రేమకుమార్



**కూకట్‌పల్లి, ఆగస్టు 18 (నినాదం) :** కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీ మూడో ఫేస్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద భరతమాత ముద్దుబిడ్డ, తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘ నాయకులు రాజేష్ గౌడ్, వినోద్ గౌడ్‌ల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ప్రేమకుమార్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సామాజిక సమానత్వం కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కోటలు నిర్మించి స్వయంపాలన అందించిన తొలి తెలుగు చక్రవర్తి ఆయన అన్నారు. పాపన్న చూపిన పోరాట స్ఫూర్తిని, తెగువను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. బహుజనుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పోలబోయిన శ్రీనివాస్, పలువురు గౌడ సంఘ నాయకులు, సభ్యులు స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వయ్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**వికారాబాద్, ఆగస్టు 18(నినాదం ):** నిజాం నిరంకుశ పాలను వ్యతిరేకస్తూ తిరుగు బాటు చేసిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని బిసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పాపన్నాగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. సర్వాయి సేవలను కొనియాడారు. అదేవిధంగా ఆయా పట్టణాలల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పలువురు మాట్లాడుతూ నిజాం పాలనను స్వీయ సైన్యంతో ఎదిరించిన వీరుడని అన్నారు. ఆయన స్ఫూర్తితో గౌడ సామాజిక వర్గం ఐక్యం కావాలని అన్నారు. అన్నిరంగాల్లో రాజించి సర్వాయి పాపన్న కళలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్ గౌడ్, బిసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, గౌడ సంఘం నాయకులు వెంకటయ్య గౌడ్, చిన్నయ్య గౌడ్, బుచ్చిరామ్ గౌడ్, కృపాకర్ గౌడ్, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

- పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి
- సెప్టెంబర్‌లో పోచారం, లకడారం సబ్‌స్టేషన్ల ప్రారంభం
- రూ.75 కోట్ల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష



**పటాన్చెరు, ఆగస్టు 18 (నినాదం):** అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావు లేదని.. నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోమని.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిర్ణీత సమయంలో పూర్తి చేయవలసిన గురుతర బాధ్యత తమపై ఉందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, విద్యుత్, విద్య, నీటిపారుదల, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీల పరిధిలో సుమారు రూ. 75 కోట్లతో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రతి పనికి నిర్దేశిత గడువు నిర్ణయించుకొని, ఆ గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై కొరడా**

టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్లపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజల కోసం మంజూరైన నిధులు కార్యాలయాల ఫైళ్లలో ఉండటానికి కాదు.. ప్రజలకు ఉపయోగపడే పనులుగా మారాలి" అని అన్నారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు వారిని బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే వారి స్థానంలో కొత్త కాంట్రాక్టర్లను ఎంపిక చేసి పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఎమ్మెల్యే సూచించారు. అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో పారిశుధ్య పరిస్థితులపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నూతన కాలనీలు, బస్తీల్లో వీధిదీపాల సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వీధిలో వీధిదీపాలు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు. ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీల్లో వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పటాన్చెరు మండలంలోని మూడు గ్రామాలు, గుమ్మడిదల మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్లు, యూజీడీ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం, లకడారం ప్రాంతాల్లో నిర్మించిన నూతన సబ్‌స్టేషన్లను సెప్టెంబర్‌లో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పటాన్చెరు, అమీన్పూర్ సర్కిళ్ల పరిధిలో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు ఆధునిక వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. చేయూత పింఛన్లకు సంబంధించిన అంశాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## భిన్న దృక్కోణాల ద్వారా మానసిక సవాళ్లను పరిష్కరించాలి

గీతం సదస్సులో అభిప్రాయపడ్డ సైకాలజీ నిపుణులు



**పటాన్చెరు, ఆగస్టు 18 (నినాదం):** మానసిక పరిశోధన యొక్క విస్తరిస్తున్న పరిధిని, సంక్లిష్టమైన మానవ, సామాజిక సవాళ్లను అంతర్-విభాగ దృక్కోణాల ద్వారా పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని మానసిక శాస్త్ర నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'అనిశ్చితి కాలంలో మనస్తత్వ శాస్త్రం: అంతర్-విషయ దృక్పథం, ఆవిష్కరణ, ప్రభావం' అనే అంశంపై రెండు రోజుల సదస్సును 17-18 తేదీలలో నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు హైబ్రిడ్ పద్ధతిలో జరిగింది. ఇందులో మనస్తత్వశాస్త్రం, దాని అనుబంధ విభాగాలకు చెందిన పరిశోధకులు, విద్యావేత్తలు, నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనిశ్చితి అనేది వ్యక్తిగత జీవితాలు, కార్యాలయాలు, విద్య, ఆరోగ్యం, సాంకేతికత, సమాజాన్ని అంతకంతకూ ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో, వేగంగా మారుతున్న ఈ వాస్తవాలను మనస్తత్వ శాస్త్రం ఎలా స్పందించగలదో పరిశీలించడానికి సైకాన్ '26 ప్రయత్నించింది. ఈ సదస్సు సమకాలీన మనస్తత్వ శాస్త్ర పరిశోధన, బోధన, ఆచరణపై విభిన్న దృక్కోణాలను ఒకచోట చేర్చి, అంతర్-విభాగ సంభాషణకు ఒక వేదికను కల్పించింది. ఈ సదస్సులో క్లినికల్ సైకాలజీ, సైకోఅనాలిసిస్, సైకోఅనలిటిక్ సైకోథెరపీ, ఆర్గనైజేషనల్ సైకాలజీ, ఎడ్యుకేషనల్ సైకాలజీ, సోషల్ సైకాలజీ, లీగల్-ఫోరెన్సిక్ సైకాలజీ, కాగ్నిటివ్-ఎక్స్ పెరిమెంటల్ సైకాలజీ, ఎన్విరాన్ మెంటల్ సైకాలజీ, హెల్త్ సైకాలజీ, టెక్నాలజీ-ఏఐ వంటి అనేక రంగాలకు సంబంధించిన పరిశోధన పత్రాలను సమర్పించారు. బెర్లిన్ లోని మాక్స్ ప్లాంక్ ఇన్ స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంటుకు చెందిన సెంటర్ ఫర్ అడాప్టివ్ బిహేవియర్ అండ్ కాగ్నిషన్ (ఏబీసీ) డైరెక్టర్ డాక్టర్ గెర్డ్ గిగెరెంజర్ కీలకోపన్యాసం చేశారు. ఆయన భాగస్వామ్యం ఈ సదస్సుకు ఒక అంతర్జాతీయ దృక్కోణాన్ని తీసుకొచ్చింది. అనిశ్చిత వాతావరణంలో మనస్తత్వ శాస్త్రం, నిర్ణయాలు తీసుకోవడం, మానవ ప్రవర్తనపై చర్చలకు నాంది పలికింది. ఈ సదస్సులో మనస్తత్వ శాస్త్రం, దాని అనుబంధ రంగాల లోని విభిన్న విభాగాలకు చెందిన ప్రముఖ వక్తలు కూడా పాల్గొన్నారు. వారిలో కోల్‌కతాలోని ప్రదీప్ సెంటర్ ఫర్ ఆటిజం మేనేజ్‌మెంట్ డైరెక్టర్, సైకాలజిస్ట్ డాక్టర్ మల్లికా బెనర్జీ; కలకత్త విశ్వవిద్యాలయం, సైకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అనిందితా చౌధురి; ముంబై విశ్వవిద్యాలయం, అనువర్తిత మనస్తత్వశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వివేక్ బెల్హేకర్; క్లినికల్ సైకాలజిస్ట్, ఇన్నర్ హొరైజన్స్ వ్యవస్థాపకురాలు సుజాత అమేయ తదితరులు మనస్తత్వ శాస్త్రంలోని సమకాలీన ప్రశ్నలతో మమేకమయ్యేలా పండితోపన్యాసాలు, చర్చల ద్వారా ఇందులో పాల్గొన్న వారికి తోడ్పడ్డారు. సైకాన్ '26 విద్యార్థులకు, పరిశోధకులకు వారి పరిశోధనలను ప్రదర్శించడానికి, సుప్రసిద్ధ పండితులు, నిపుణులతో సంభాషించడానికి, సాంప్రదాయ విజ్ఞాన శాస్త్ర పరిధులను దాటిన దృక్కోణాలతో మమేకమవ్వడానికి అవకాశాలను కల్పించింది. విద్యా, వృత్తి, సాంకేతిక, సామాజిక సందర్భాలలో తలెత్తుతున్న సవాళు,, ఆవిష్కరణలో మానసిక శాస్త్ర పరిజ్ఞానాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను ఈ సదస్సు ప్రత్యేకంగా ప్రస్తావించింది. అప్లైడ్ సైకాలజీ విభాగ అధ్యాపకుల సహకారంతో డాక్టర్ రానితా బసు, డాక్టర్ శ్రీస్నిగ్ధ దిట్టకవి ఈ సదస్సును నిర్వహించారు. వారి సమిష్టి కృషి సైకాన్ '26 విజయవంతమైన నిర్వహణకు, ఈ విజ్ఞాన శాస్త్రంలో అర్థవంతమైన, విద్యాపరమైన చర్చలకు ఒక వేదికను అందించింది.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్



**నాచారం, ఆగస్టు 18 ( నినాదం ) :** నాచారం సర్కిల్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్, కృష్ణానగర్ కాలనీలలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చేపట్టిన బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పనులను చేపట్టి ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా స్థానిక ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడేలా నిర్మాణ పనులను పకడ్బందీగా చేపట్టాలని కోరారు. లక్ష్మీనగర్, కృష్ణానగర్ కాలనీలలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమేష్ బాబు, డీఈ సాయి పృథ్వీ, ఏఈ స్పందన, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై అవగాహన బైక్ ర్యాలీ


- ప్రారంభించిన డీఎంహెచ్‌వో స్వర్ణ కుమారి



**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 18 (నినాదం) :** హెచ్ఐవీ,ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించేందుకు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్' లో భాగంగా మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ స్వర్ణ కుమారి ఈ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవీ,ఎయిడ్స్ (దిశ) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీలో టీజీఎస్ఏసీఎస్ (టిధిఎస్ ఏసిఎస్) ఐసీటీసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కేంద్రాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది, యువత, ఆశా కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, నేకో (ఎన్ఏసీఓ) ప్రతినిధులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని హెచ్ఐవీ,ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. బైక్ ర్యాలీలో హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణ, సురక్షిత జీవన విధానం, పరీక్షలు, చికిత్స, వ్యాధిపై ఉన్న అపోహల తొలగింపు వంటి అంశాలపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. బైక్‌లపై అవగాహన పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శిస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ హెచ్ఐవీ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి పట్ల ఉన్న అపోహలను వీడాలని సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిని వివక్షకు గురిచేయకుండా వారికి గౌరవం, అవసరమైన వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవీ ఎయిడ్స్‌కు సంబంధించిన సందేహాలు, సలహాల కోసం 1097 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ పాపరావు, డీటీవో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీజీఎస్ఏసీఎస్ ఐసీటీసీ కేంద్రాల సిబ్బంది, జిల్లా ఆరోగ్య శాఖ సిబ్బంది, నేకో ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 18 (నినాదం):** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 366వ జయంతి సందర్భంగా చింతల్ డివిజన్ భగత్‌సింగ్ నగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బహుజన బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బిల్లా వెంకటేష్, రోడా మేస్త్రీ నగర్ డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, మోటె శ్రీనివాస్ యాదవ్, అఖిల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ మంజుల్కర్, షాకీర్, చోటు, సలీం, మధు, రఘు, బలరాం తదితరులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


## బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

- అడిషనల్ కలెక్టర్ పాండు
- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**సంగారెడ్డిబ్యూరో, ఆగస్టు 18 ( నినాదం ):** సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ పాండు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమాన హక్కులు, స్వేచ్ఛ లభించాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల కోసం ధైర్యంగా నిలబడిన ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గల సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షులు ప్రభు గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, నాయకులు రాజేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.


## అర్హుల ఇంటి వద్ద పింఛన్ల ధరఖాస్తులు పరిశీలన



**వికారాబాద్, ఆగస్టు 18(నినాదం ):** వికారాబాద్ పట్టణంలోని 27వ వార్డు గంగారంలోని పలువురు వితంతువులు, వికలాంగుల పింఛన్ ధరఖాస్తులను వార్డ్ ఆఫీసర్ తో కలిసి పరిశీలించి వారి వివరాలను మంగళవారం సంతకాలను కౌన్సిలర్ రాకేష్ నమోదు చేయించారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి హర్షం వ్యక్తమైయింది. ఆయనతోపాటు 31వ వార్డు కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్, 31వ వార్డ్ ఆఫీసర్ సంపత్ పాల్గొన్నారు.

## 3.29 కోట్లతో అభివృద్ధి పనులు

శంకుస్థాపన చేసిన పీఏసీ ఛైర్మన్ గాంధీ



**కూకట్ పల్లి, ఆగస్టు 18 (నినాదం) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, శంషిగూడ, పీజేఆర్ నగర్ కాలనీలలో రూ.3 కోట్ల 29 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టి ఎక్కడా రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఎల్లమ్మబండలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రహారీ గోడ నిర్మాణం, దహన వాటిక, స్నానపు గదులు, విశ్రాంతి గదుల ఏర్పాటు ద్వారా చివరి దశ సంస్కారాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కాలనీల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పార్కులు, బతుకమ్మ పార్కుల అభివృద్ధి చేపడుతున్నామని, ప్రతి పార్కులోనూ ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసి వృద్ధులు, పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. ఎల్లమ్మబండ: హిందూ, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటిక ప్రహారీ గోడ నిర్మాణం మరియు అభివృద్ధి పనులు రూ. 135.00 లక్షలు, పీజేఆర్ నగర్ బతుకమ్మ పార్క్ అభివృద్ధి, సుందరీకరణ పనులు రూ. 101.50 లక్షలు, పీజేఆర్ నగర్ కాలనీ పార్క్ సుందరీకరణ, అభివృద్ధి పనులు రూ. 61.50 లక్షలు, శంషిగూడ టాయిలెట్ బ్లాక్ నిర్మాణం పనులు రూ. 31.00 లక్షల ఉదయం తో పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

**కరెంట్ బిల్లులను కార్పొరేషన్‌నే భరిస్తుంది.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్, ఆగస్టు18(నినాదం )** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసే అన్ని గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కార్పొరేషన్ నిర్ణయించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మండపాలకు అయ్యే విద్యుత్ బిల్లులను కార్పొరేషన్ చెల్లిస్తుందని చెప్పారు. నగరంలో ఏటా సుమారు 2 వేల గణేశ్ మండపాలు ఏర్పాటు అవుతున్నాయని, గత మూడేళ్లుగా వాటి విద్యుత్ బిల్లులను తానే చెల్లిస్తున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణేశ్ ఉత్సవాలను నిర్వహించు కోవాలని, ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణలో కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా 21వ డివిజన్ విద్యానగర్‌లోని శ్రీరాంనగర్ కాలనీలో రూ.కోటి మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, మురుగు కాలువ నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.22 వేల కోట్ల నిధులతో పలు పనులు చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్‌కు రూ.840 కోట్ల పట్టణ సవాల్ నిధులు తీసుకొచ్చామని, గతంలో రూ.940 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా సమన్వయంతో పనిచేసి నగర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.అనంతరం 16వ డివిజన్ లక్ష్మీపూర్, మల్కాపూర్ కాలనీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమం లో మేయర్ కోలగాని శ్రీనివాస్, డ్యూప్యూటీ మేయర్ సునీల్ రావు, బాస సత్య నారాయణ రావు, ఎన్నం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ పోరాటం చిరస్మరణీయం

**పాపన్న ఆశయాలను కొనసాగించాలి: మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**



**జమ్మికుంట, ఆగస్టు 18 (నినాదం)** సర్దార్ సర్వాయి పాపన్న 376 జయంతి పురస్కరించుకొని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో గల శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం తో పాటు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొన్నగంటి సంపత్, మాజీ మార్కెట్ చైర్మన్ పోలేని సత్యానారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో సామాజిక సమానత్వం అణగారిన వర్గాల హక్కుల కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తూ భావితరాలకు బంగారు బాటలు వేసిన విధంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అభివర్ణించారు. పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు, కనుమల్ల గణపతి, ఆకుల రాజేందర్ , కోరపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,గండి యాదగిరి, మొగిలిపాక లక్ష్మణ్ గౌడ్, పల్లె శ్రీనివాస్ గౌడ్ ,బండా వెంకన్న, కారుపాకల వెంకన్న తోపాటు తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్

**అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని అధికారులకు ఆదేశం**

**జగిత్యాల ప్రతినిధి.. ఆగస్టు 18(నినాదం)** కొండగట్టు వద్ద కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మంగళవారం పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన.. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సంబంధిత పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రహదారి పరిస్థితి, వాహనాల కదలిక, వాహనాల వేగం తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారించి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, దర్యాప్తును వేగవంతం చేసి వాస్తవాలను వెలికితీయాలని అధికారులను ఆదేశించారు.

**కేసు నమోదు.. దర్యాప్తు కొనసాగింపు**

ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి, ఘటనకు దారితీసిన అసలు కారణాలను గుర్తించాలని అధికారులకు సూచించారు.

**వేగమే ప్రమాదాలకు ప్రధాన కారణం**

వాహనదారులు అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, వాహనాల మధ్య తగినంత దూరం పాటించాలని తెలిపారు. ముఖ్యంగా ప్రధాన రహదారులపై వాహనదారులు మరింత జాగ్రత్తగా ప్రయాణించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.



# భగవద్గీత జ్ఞాన మందిరంలో వైభవంగా సామూహిక కుంకుమ పూజలు

**జమ్మికుంట, ఆగస్టు 18 (నినాదం)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ని భగవద్గీత జ్ఞాన మందిరంలో అమ్మవారి సామూహిక కుంకుమ పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో లలితా పారాయణం, లక్ష్మీ అష్టోత్తర పారాయణం భక్తిపూర్వకంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల ఆధ్యాత్మిక ప్రార్థనలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. అనంతరం అమ్మవారిని వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి భక్తులకు దివ్య దర్శనం కల్పించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.మహిళా భక్తులకు కృతజ్ఞతలు సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళా మాతలందరికీ ఆలయ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మవారి అనుగ్రహం ప్రతి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని, కుటుంబ సభ్యులందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి

**ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి: మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న**



**కరీంనగర్, ఆగస్టు18(నినాదం )** గ్రామాల్లోని సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించేందుకు మండల సమీక్ష సమావేశాలు దోహదపడతాయని కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న అన్నారు. మంగళవారం రోజున కరీంనగర్ రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నరసన్న మాట్లాడుతూ, గ్రామాల వారీగా సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులు వరి సాగుపైనే ఆధారపడకుండా ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రైతుల్లో అవగాహన కల్పించే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలంలో అధిక ఆదాయం అందించే ఆయిల్‌పామ్ సాగును విస్తరించేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి మార్కెట్ కమిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని, ధాన్యం కొనుగోళ్లతో పాటు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. రైతులు తమ సమస్యలను మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి షర్మిల, తహసీల్దార్ లక్ష్మీనరసింహారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అశోక్‌తో పాటు అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**కోరుట్ల, ఆగస్టు 18 (నినాదం):** కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం పాలనకు పునాది వేసిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పాపన్న పోరాటం కేవలం మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకం కాదని ప్రజలను దోపిడీ చేస్తున్న ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిందన్నారు. భారత చరిత్రలో రాజాధికారం ప్రధానంగా వంశపారంపర్యంగా సంక్రమించిన కాలంలో ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం విప్లవాత్మక పరిణామమని తెలంగాణ నేల గర్వించే వీరుడు బీసీల ముద్దుబిడ్డ అన్యాయంపై ఆయుధాన్ని ఎత్తిన యోధుడు సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దిశాలి తెలంగాణ తొలి స్వాతంత్ర సమరయోధులు సమాజ సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలు చీరస్మరణీయమని ఆయన ఆశయాలను మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, కోరుట్ల నియోజక వర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ సెల్ నాయకులు శంకర్ గౌడ్ నాయకులు నజ్జు నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న పోరాటం స్ఫూర్తిదాయకం

**ఆయన ఆశయాలను కొనసాగిద్దాం... కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, ఆగస్టు18(నినాదం)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు, బీసీ, గౌడ సంక్షేమ సంఘాల నాయకులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్మికులకు పరిహారం, కాటమయ్య రక్షణ పరికరాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఐక్యంగా పనిచేస్తూ నియోజక వర్గాల వారీగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, బాలికల విద్యకు ప్రాధాన్యం ఇచ్చి వారు ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని కోరారు.ఎక్సైజ్ శాఖ సమన్వయంతో జిల్లాలోని 3,412 మందికి కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ పరికరాలను అందించినట్లు కలెక్టర్ తెలిపారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, జనగామ జిల్లాలో సర్వాయి పాపన్న నిర్మించిన కోట ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. పాపన్న ఆశయాలు, జీవన విధానం, దూరదృష్టిని నేటి తరానికి తెలియజేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పాపన్న వంటి వీరులు అన్ని వర్గాలకు స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, గౌడ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.




# నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తి

**అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం**

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి**

**కరీంనగర్, ఆగస్టు 18 (నినాదం)** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోషించిన పాత్ర, ఆయన దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో నేతాజీ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.తొలుత నేతాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే దేశభక్తిని పెంపొందించుకున్న నేతాజీ, స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రభావితం చేయడంతో పాటు దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపారని కొనియాడారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి యువతను స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిన ఆయన ధైర్య సాహసాలు ఆదర్శనీయమన్నారు.యువత నేతాజీని ఆదర్శంగా తీసుకుని దేశం పట్ల విధేయత, బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు నేతాజీ వేషధారణలో పాల్గొని దేశభక్తిని చాటారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గేయాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

**రేకుర్తిలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్, ఆగస్టు 18(నినాదం)** బహుజన వీరుడు, పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా రేకుర్తిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రేకుర్తి చౌరస్తాలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు తదితరులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుదగోని మాధవి–కృష్ణ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు, కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "సర్వాయి" పోరాటం స్ఫూర్తిదాయకం

**ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి గౌడ్... ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు**

**జమ్మికుంట, ఆగస్టు 18 (నినాదం)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకమని ఆయన ఆశయాలను అందరం కొనసాగిద్దామని ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ స్టేజి వద్ద గల సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దుబ్బ మల్లన్న ఆలయ చైర్మన్ రవీందర్ బిజెపి నాయకులు ఆకుల రాజేందర్ కనుమల్ల గణపతి కార్మిక సంఘం నాయకులు సామ్రాజ్యం బిజెపి పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్ మాచర్ల రాజు గుర్రం కావ్య పరశురాం గౌడ్ తిరుపతి బత్తుల లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశిని కోటి మారెల్లి మల్లయ్య గౌడ్ మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి




పాపన్న భూస్వాముల పెత్తందారుల అరాచకాలు చూడలేక వాళ్ళు వసూలు చేస్తున్న పనులతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం తిరుగుబాటు చేసి మొగల్ సామ్రాజ్యాన్ని వారి సైనికులను తరిమికొట్టి ఇక్కడే కాదు ఈ ప్రాంతం మొత్తం ఇలాగే ఉందని తెలుసుకొని 12 మంది మిత్రుల తో మొదలైన సైన్యం 12000 మందితో గెరీల సైన్యాన్ని తయారుచేసి గోల్కొండ ఖిల్లా పై యుద్ధం చేసి మొదటి సామ్రాజ చక్రవర్తనం మట్టిగరిపించిన మహనీయుడు సర్దార్ పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. మొగల్ సామ్రాజ్యం చక్రవర్తులను మట్టికరిపించి రాజుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరిపాలించి భూస్వాములను పెత్తందారుల నూకల సామ్రాజ్యాన్ని అక్రమ పన్ను వసూలు చేయకుండా ప్రజల స్వతంత్రంగా హక్కులు కల్పిస్తూ పరిపాలన సాగించాడని తెలిపారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నడిబొడ్డులో ట్యాంక్‌బండ్ వద్ద పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం శుభ సూచకమని అన్నారు. ఇలాంటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్ రాజేశ్వరరావు గౌడ సంఘం నాయకులు నాగపురి రాజు ప్రభాకర్ రాజు నాయకులు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ బొంగుని వీరన్న మారేపల్లి బిక్షపతి శ్రీహరి పంజాల అజయ్ దేశ శ్రీనివాస్ పున్నమి శ్రీను పాత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

భూసేకరణ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు18(నినాదం):** ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. మలహార్ మండలం తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న సేవలు, మందుల లభ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పీహెచ్‌సీకి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాము, తేలు కాటుకు అవసరమైన అత్యవసర ఔషధాలను అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ, భూ వివరాలు, పెండింగ్ అంశాలు, రైతులకు సంబంధించిన సమస్యలు, పరిష్కరించాల్సిన అంశాలపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు సంబంధించిన ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాడిచర్ల డేంజర్ జోన్‌కు సంబంధించిన విచారణ అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. విచారణకు సంబంధించిన రికార్డులు, నివేదికలు, పెండింగ్ అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ అంతకముందు కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థినుల వసతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, ఆరోగ్యం, భద్రత, క్రీడలు తదితర సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ వంట సిబ్బందిని అభినందించారు. కలెక్టర్ వెంట కాటారం ఆర్డీఓ రవీందర్, డీఈఓ రాజేందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ రవి కుమార్, డిటి ఇమామ్ బాషా, వైద్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 18 (నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి న్యాయవాదులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరు సురేష్ కుమార్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల పక్షాన పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ఆనాటి మొఘల్ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని తెలిపారు. జనగామ జిల్లా ఖిలాషాపూర్ గ్రామంలో గౌడ కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్, తన కులవృత్తిని కొనసాగిస్తూనే ఆనాటి పాలకుల అణచివేత, అవమానాలకు వ్యతిరేకంగా బహుజనులను ఏకతాటిపైకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. చిన్న సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని అనేక కోటలను జయించి తన వీరత్వాన్ని చాటుకున్నారని అన్నారు. గోల్కొండ కోటను సైతం స్వాధీనం చేసుకుని తన పరాక్రమాన్ని, ఆత్మగౌరవాన్ని చాటుకున్న వీరుడు పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, బహుజనుల ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సురేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, లేడీ జాయింట్ సెక్రటరీ కంప అక్షయ, ట్రెజరర్ ఇందారపు శివకుమార్, లేడీ ఈసీ మెంబర్ వసంత, న్యాయవాదులు పైతర అజయ్, రాకేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## హనుమకొండ డీపీఆర్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవి



**హనుమకొండ, ఆగస్టు 18, (నినాదం):** హనుమకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా బండి పల్లవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు డీపీఆర్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్‌నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. నూతనంగా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవికి పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వర్ణగిరిలో నృత్య ప్రదర్శన అలరించిన చిన్నారి మహోన్నత



**మిర్యాలగూడ ఆగస్టు 18(నినాదం ):** పట్టణానికి చెందిన సిరిసిరిమువ్వ నాట్యాలయ గురువు కల కొండ రాము ఆధ్వర్యంలో చిన్నారులు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని కళాభారతిలో జరిగిన నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనభరిచిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన రాగిరెడ్డి నవీన్ రెడ్డి సరితల కుమార్తె మహోన్నతకు మెమొంటో ను ఆలయ కమిటీ వారు అందజేశారు. కమిటీ వారి ద్వారా నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులు వచ్చిన భక్తులను ఆకర్షించుకున్నారు.

# ఒక్కొక్క విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షించాలి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ, ఆగస్టు 18, (నినాదం):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒక్కొక్క వైద్య విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకొని బాధ్యతగా వాటిని సంరక్షించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కళాశాల యాజమాన్యం సహకారంతో కాకతీయ వైద్య కళాశాల ప్రాంగణంలో మంగళవారం మెగా ప్లాంటేషన్ వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డా. కస్తూరి శ్రీధర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, అటవీ శాఖ అధికారులు, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహన్ దాస్, ప్రొఫెసర్లు, సీనియర్ వైద్యులు, పూర్వ విద్యార్థులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో వెయ్యికి పైగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే భావనతో మొక్కలను కాపాడితే అవే మనలను కాపాడతాయని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు. తాము వైద్య కళాశాలలో ఐదేళ్లు చదువు పూర్తి చేసే సమయానికి, తాము దత్తత తీసుకున్న మొక్క కూడా ఐదేళ్ల పాటు పెరిగి పెద్దదిగా మారేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించడంతో పాటు అనేక వ్యాధులను నివారించేందుకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అటవీ శాఖ అధికారులు, ముఖ్యంగా ముకుందరెడ్డి, పుల్లశెట్టి, లక్ష్మారెడ్డి తదితరులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, కాకతీయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కళాశాలతో ఇంత బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ, కళాశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. నగరంలో భవిష్యత్తులో బహిరంగ ప్రదేశాలు తగ్గిపోయే పరిస్థితుల్లో కళాశాల ప్రాంగణం నగరానికి కీలకమైన గ్రీన్ లంగ్ స్పేస్‌గా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించి బతికించడం అంతకంటే ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం నాటిన మొక్కలను కనీసం వచ్చే ఏడాది వరకు జాగ్రత్తగా సంరక్షిస్తే వాటి మనుగడ శాతం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించేందుకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు సంబంధిత శాఖలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కాకతీయ వైద్య కళాశాల వంటి విద్యాసంస్థల్లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను విద్యార్థులు, కళాశాల యాజమాన్యం తీసుకోవాలని అధికారులు సూచించారు.

## ఉత్తమ వైద్యుడిగా పురస్కారం పొందిన డాక్టర్ దశరథ్‌కు సన్మానం



**కోదాడ, ఆగస్టు 18 (నినాదం):** కోదాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ దశరథ్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యుడిగా ప్రశంసా పురస్కారం అందుకున్న సందర్భంగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాల్లో డాక్టర్ దశరథ్ ఉద్యమకారుడిగా చురుకుగా పాల్గొని కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ నిరు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రి సేవలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పురస్కారం అందుకోవడం అభినందనీయమన్నారు. డాక్టర్ దశరథ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా సీనియర్ నాయకుడు కుక్కడపు బాబు, చిలుకూరు మండల అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మునగాల మండల అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు, అనంతగిరి మండల అధ్యక్షుడు సైదులు నాయక్, జనార్ధన్‌రావు, గోపాల్, పగిడిపర్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.66 కోట్ల వడ్డీ మాఫీ సంఘాల్లో జమ

- ప్రతి నియోజకవర్గానికి మహిళా సమైఖ్యలకు పెట్రోల్ బంక్‌లు
- జిల్లాకు అల్వాల్ చండూరులో సోలార్ ప్రాజెక్టుల
- నల్గొండ జిల్లా డి.ఆర్.డి.ఏ. పిడి. శేఖర్ రెడ్డి



**మిర్యాలగూడ ఆగస్టు 18 (నినాదం ):** నల్గొండ జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళ సమైక్యలకు పెట్రోల్ బంకులు నడిపేందుకు ఇవ్వనున్నామని జిల్లా డిఆర్డిఏ పిడి వై. శేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ఇందిరా మహిళా శక్తి, జిల్లా మహిళా సమైక్య ద్వారా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకును ప్రారంభించారని, మంచిగా నడుస్తుందని త్వరలోనే షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకులు హెచ్పిసిఎల్, బిపిఎల్, ఐ ఓ సి ఎల్, కంపెనీలలో ప్రభుత్వ నిబంధనలకు అనుసారంగా ముందుకు వచ్చిన వారికి బంకులు ఇవ్వనున్నామని తెలిపారు. మహిళా సమైక్య సభ్యులు రెండు షిఫ్ట్ ల ద్వారా బంకులలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. పెట్రోల్ బంకులు దేవరకొండ చండూర్ నకిరేకల్ మిర్యాలగూడ మండలం తడకమళ్ళ అనుముల ఏర్పాటు చేయనున్నామని, రెవెన్యూ శాఖ ప్రభుత్వ స్థలం కేటాయించిన తదుపరి బంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. తడకమళ్ళ లో బంకు ఏర్పాటు స్థల పరిశీలన మంగళవారం చేయడం జరిగిందన్నారు. నల్గొండ నియోజకవర్గ పరిధిలోని నల్గొండ కనేకల్ తిప్పర్తి మండలాల్లో మహిళా సమైక్యలకు రైస్ మిల్లులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి మండల సమైక్యకు ఒక ఆర్టీసీ బస్సు నడిపేందుకు ఇవ్వగా జిల్లాలో 30 బస్సులు మండల సమైక్యలకు ద్వారా నడుస్తున్నాయని ఇప్పటివరకు 70 వేల రూపాయలు ఆదాయం సమైక్యలకు వచ్చిందన్నారు. నల్గొండ జిల్లాకు రెండు సోలార్ ప్రాజెక్టులు మంజూరయ్యాయని ఆ ప్రాజెక్టులు సైతం మండల మహిళా సమైక్యలకు ద్వారా నడపనున్నామని తెలిపారు. జిల్లాలోని తిరుమలగిరి సాగర్ మండలంలోని అల్వాల్, చండూరు మండల కేంద్రంలో సోలార్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధాన్యం నిలువ చేసేందుకు మహిళా సమైక్యలకు గోదాములను నిర్మించి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మహిళా సమైక్య సంఘాల సభ్యులు లోన్ భీమా పాలసీ సౌకర్యం కల్పించడం జరిగిందని, ప్రమాదవశాత్తు ఎవరైనా మరణించినట్లయితే రెండు లక్షలు, ప్రమాద బీమా పాలసీ లో సభ్యులు ఎవరైనా యాక్సిడెంట్ లో మరణించినట్లయితే 10 లక్షల రూపాయలు భీమా నగదును కుటుంబానికి చెల్లిస్తారని తెలిపారు. జిల్లాలో తొలతగా మహిళా సమైక్య సంఘం సభ్యులకు చిట్యాల మండల కేంద్రంలో హెల్త్ స్కీమును ప్రారంభించామని సంఘంలోని మహిళలందరికీ హెల్త్ చెకప్ పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. 2025 నవంబర్ నాటికి జిల్లాలో 66 కోట్లు వడ్డీ నగదు జమ అయిందని తెలిపారు. జిల్లా మహిళా సమైక్య ద్వారా జిల్లాలో కొత్తగా 90 సంఘాలు ఏర్పాటు చేయవలసి ఉందని, 18 నుంచి 60 సంవత్సరాల మహిళలు సంఘంలో సభ్యులుగా ఉంటారన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు టాయిలెట్ నిర్మాణం కొరకు 12,000 రూపాయలు అందజేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమం ద్వారా 57 లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యం కాగా ఇప్పటికే వర్షాలు పడుతున్న మండలాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మహిళా సమైక్య సంఘం సభ్యులందరికీ "వాట్సాప్ గ్రూప్" ద్వారా ప్రభుత్వం సంబంధించిన ప్రతి సమాచారం అందించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘ సభ్యులు "యాప్" ద్వారా 48 గంటలలో లోన్ సౌకర్యం పొందే విధంగా వారికి అవగాహన సదస్సులు నిర్వహించి తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీఓ రమేష్, ఏపీఎం దిలీప్, ఏపీవో సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సంఘ నిధులపై విచారణ

రూ.26 లక్షల దుర్వినియోగంపై ఆరోపణలు..

విచారణకు హాజరుకాని అధ్యక్షుడు



**కోదాడ, ఆగస్టు 18 (నినాదం):** అనంతగిరి మండలం వాయిల సింగవరం మత్స్య సహకార సంఘంలో రూ. 26 లక్షల నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలు, అవినీతి ఆరోపణలపై మంగళవారం విచారణ జరిగింది. సంఘ సభ్యులు కంటు కృష్ణ, రేవూరి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మత్స్యశాఖ కమిషనర్ ఆదేశాలతో డిప్యూటీ డైరెక్టర్ సుజాత ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో విచారణ చేపట్టారు. సంఘ కార్యవర్గ సభ్యులు, సభ్యులను విచారించి వివరాలు సేకరించారు. 2016లో హైకోర్టు ఆదేశాలు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేసిన ఫోర్‌మెన్ కమిటీ ఓపెన్ టెండర్ ద్వారా చేపలు విక్రయించగా రూ. 26 లక్షలు సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఈ మొత్తాన్ని సూర్యాపేట జిల్లా మత్స్యశాఖ అధికారి ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాలో జమ చేశారు. అనంతరం కోర్టు ఆదేశాలతో సంఘ అధ్యక్షుడు కంటు నాగార్జున రూ. 9 లక్షలు డ్రా చేయగా, మిగిలిన రూ. 16 లక్షలు మత్స్యశాఖ ఖాతాలోనే ఉన్నట్లు వివరించారు. 2021లో నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత సంఘ ఖాతా ప్రారంభించి, రూ. 16 లక్షలను అందులోకి బదిలీ చేయాలని మహాజనసభలో నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. అయితే సభ్యులకు సమాచారం ఇవ్వకుండా, మహాజనసభ నిర్వహించకుండానే తప్పుడు తీర్మానాలతో ఆ మొత్తాన్ని డ్రా చేసి వినియోగించుకున్నారనే ఆరోపణలు వచ్చాయి.

**విచారణకు రాని అధ్యక్షుడు!**

విచారణకు హాజరు కావాల్సిన అధ్యక్షుడు కంటు నాగార్జున అనారోగ్య కారణంతో గైర్హాజరయ్యారు. గత జూలై 18న కూడా తన భార్య అనారోగ్య కారణంగా విచారణకు హాజరుకాలేనని లేఖ ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో రెండోసారి కూడా విచారణకు గైర్హాజరు కావడంపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. సంఘ కార్యదర్శి, జాయింట్ చెక్ పవర్ కలిగిన కంటు నాగేశ్వరరావును అధికారులు విచారించారు. విచారణ విషయం తనకు ముందుగా తెలియదని, అధ్యక్షుడు నోటీసు ఇవ్వలేదని తెలిపారు. తన వద్ద ఉన్న ఆధారాలను శనివారం మత్స్యశాఖ కార్యాలయంలో అందజేస్తానన్నారు. గత ఐదేళ్లుగా జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించలేదని, సభ్యులకు సమాచారం లేకుండా నిధులు వినియోగించుకున్నారని పలువురు సభ్యులు ఆరోపించారు. సంఘానికి సంబంధించిన ఖాతా పుస్తకాలు, ఆడిట్ రికార్డులు, మినిట్స్, తీర్మానాల పుస్తకాలు తదితర కీలక రికార్డులు అధ్యక్షుడి వద్ద ఉన్నప్పటికీ అధికారులు స్వాధీనం చేసుకోలేదని వారు పేర్కొన్నారు. నూతన సభ్యత్వాల అంశం హైకోర్టు పరిధిలో ఉందని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి తెలిపారు. ప్రస్తుతం అధ్యక్షుడిపై వచ్చిన ఆర్థిక అవకతవకలు, అక్రమ లావాదేవీల ఆరోపణలపైనే విచారణ చేస్తున్నామని స్పష్టం చేశారు. విచారణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ ఏడుకొండల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ జి. ఉపేందర్, సంఘ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.


## అడవి దేవులపల్లికి బస్సులు నడపాలని వినతి



**మిర్యాలగూడ ఆగస్టు 18 (నినాదం ):** మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి యధావిధిగా ఉదయం 8 గంటలకు అడవిదేవులపల్లికి తప్పనిసరిగా బస్సు నడపాలని కోరుతూ ప్రయాణికులు మంగళవారం ఉదయం ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. కొన్ని సంవత్సరాల నుంచి మిర్యాలగూడ నుంచి అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8 గంటలకు బస్సు నడిపే వారని ఇటీవల బస్సు నడిపే సమయాన్ని ఉదయం 8:30 నిమిషాలకు మార్చారని, తద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8:00 గంటలకు బస్సు నడిపితే మండల పరిధిలోని పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయానికి చేరుతారని, బస్సు వేళలు మార్పుకు ఒత్తిడి ఉందని సాకు చెప్పి బస్సు నడిచే వేళలు మార్చడం సరికాదని, అనైతికమని వారు వాపోయారు. అదేవిధంగా అడవిదేవులపల్లి మండల కేంద్రం నుంచి ప్రతి రోజు నడిచే విధంగా సాయంత్రం 4 :20 గంటల వరకు మిర్యాలగూడకు బస్సు నడిచే విధంగా చూడాలని మార్పులు చేసి ఇబ్బందులకు గురి చేయవద్దని వారు అధికారులకు కోరుతున్నారు. ఆర్టీసీ అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే..! ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్సు వేళలు చేసిన మార్పులను ఉపసంహరించుకొని, యధావిధిగా అడవి దేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8:00 గంటలకు బస్సులు నడిపించేందుకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

# చదువుకు చేయూత.. విద్యార్థులకు ప్రోత్సాహం

- గొండ్రియాల జడ్పీహెచ్ఎస్‌కు దాతల చేయూత
- విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, గొడుగులు.. ప్రోత్సాహక బహుమతులు
- రూ.లక్ష డిపాజిట్.. వడ్డీతో ఏటా పదో తరగతి ప్రతిభావంతులకు నగదు బహుమతులు



**కోదాడ ఆగస్టు 18(నినాదం):** విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని గొండ్రియాల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. గొండ్రియాల గ్రామానికి చెందిన గుంటుపల్లి కృష్ణవేణి రామకృష్ణ తన అమ్మమ్మ పటేల్ సీతారామమ్మ జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు సుమారు రూ. 70 వేల విలువైన స్టీల్ వాటర్ బాటిళ్లు, గొడుగులను అందజేశారు. దీంతోపాటు రూ. లక్షను స్థానిక పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. దానిపై వచ్చే వడ్డీతో ప్రతి ఏడాది పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

**పాఠశాలకు పలువురి విరాళాలు**

పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు షేక్ రఫీ రూ. 15 వేల విలువైన వాటర్ కూలర్‌ను అందజేశారు. రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయుడు లక్ష్మీనరసయ్య రూ. 10 వేల విలువైన బీరువా, రూ. 2 వేల విలువైన ఫ్యాన్‌ను పాఠశాలకు అందించారు. గ్రామవాసి పఠాన్ ఇమామ్‌ఖాన్ కూడా పాఠశాలకు అవసరమైన సామగ్రిని అందజేశారు.

**ప్రతిభావంతులకు నగదు బహుమతులు**

ఇటీవల పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి పలువురు దాతలు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఉపాధ్యాయుడు రావెళ్ల శ్రీనివాస్ రూ. 2 వేలు, ఉపాధ్యాయుడు నెల్లూరు శ్రీధర్ రూ. 1,116, వాసిరెడ్డి రాము రూ. వెయ్యి నగదు బహుమతులను అందజేశారు. 500కు పైగా మార్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులకు ఉపాధ్యాయుడు బండ్ల కర్ణాకర్ ఐఐటీ అధ్యయన సామగ్రిని అందించారు. కొడారు సత్యనారాయణ, షేక్ మదర్ సాహెబ్ విద్యార్థులకు డిక్షనరీలను అందజేశారు.

**6 నుంచి 9వ తరగతి విద్యార్థులకూ ప్రోత్సాహం**

గత విద్యా సంవత్సరంలో 6 నుంచి 9వ తరగతుల్లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులకు కూడా దాతలు డిక్షనరీలను అందించారు. సామినేని ధన గోవర్ధన్, గంగూరి గంగయ్య, నెల్లూరి బుచ్చిరామయ్య, ప్రసాద్‌రావు, నెల్లూరి సరోజ--వెంకటేశ్వరరావు డిక్షనరీలను అందజేశారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు తల్లాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య, ఉపసర్పంచ్ బండ్ల రమేష్, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ గొట్టిముక్కుల లత, వార్డు సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు నాగమణి, రమాదేవి, గంగూలీ శ్రీను, విజయమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి సన్మానం



**మహాదేవపూర్ ఆగస్టు 18, (నినాదం);** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన కట్కం అశోక్ ను మండల ఫర్టిలైజర్ యూనియన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాన్ని అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల యూనియన్ అధ్యక్షుడు కదార్ల శంకర్ మాట్లాడుతూ రైతులు, వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ యూనియన్ సభ్యులు కొంతం సంపత్, రాజ్ కుమార్, తడుకల సంపత్, వెంకట్ రెడ్డి, కృష్ణారావు, శ్రీనివాస్, రమాదేవి పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ఆగస్టు 18 (నినాదం):** సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాచ్ పై అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి , అదనపు కలెక్టర్ రవి, హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ సామాజిక న్యాయ పోరాటాలలో, బహుజన రాజ్యాధికార సాధనలో స్వయం సమృద్ధ గ్రామీణ పరిపాలనలో సర్వాయి పాపన్న ప్రస్థానానికి అత్యున్నత చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. కుల, మత వివక్షలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ సమసమాజ స్థాపనకు బాటలు వేశారన్నారు. నగరంలో మహనీయుల విగ్రహాలను పెట్టేందుకు తప్పకుండా తమ వంతు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అన్నీ వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బ్యాంకు కాలనీ శాంతినగర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం



**వరంగల్, ఆగస్టు 18 (నినాదం ):** గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోక డ్రైనేజీ రోడ్స్ లేని సెకండ్ బ్యాంకు కాలనీ శాంతినగర్ లో అభివృద్ధి పనులను కొండ దంపతుల ఆదేశం మేరకు మాజీ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ప్రారంభించారు. మంగళవారం ఉదయం డ్రైనేజీ పనులను ప్రారంభించడం పట్ల కాలనీ అసోసియేషన్ సభ్యులు బొడ్ల రవీంద్రనాథ్, కె వి గోపాల్ రావు, దయాకర్ రావు, సతీష్, నూక శ్రీనివాస్, తదితరులు కుమార స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాపన్న గౌడ్ ఆశయాలే గౌడ సమాజానికి మార్గ దర్శకం

**ఎద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్**

**ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు**





**సుల్తానాబాద్, ఆగస్టు 18 (నినాదం):** సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం పోరా డిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి అం దించా ల్సిన బాధ్యత మనంద రిపై ఉందని పెద్దపల్లి గ్రంథాల య సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో స ర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వే డుకల ను ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మా నికి ముఖ్య అతిథిగా హాజరైన అన్నయ్య గౌడ్ పా పన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనం తరం కేక్ కట్ చేసి స్వీట్లు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మా ట్లాడుతూ.. పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, పోరా ట స్ఫూర్తి, సామాజిక చైతన్యం నేటి యువతకు ఆద ర్శమన్నారు. గౌడ సమాజం ఐక్యంగా ముందుకు సాగుతూ విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపు నిచ్చారు. పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు తెలియజేసేలా జ యంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభి నందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్‌పర్సన్ అంత టి పుష్పలత, మున్సి పల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, 14వ వార్డు కౌ న్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, మాజీ మున్సి పల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, పెద్దపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్‌తో పాటు గౌడ సంఘ అడక్ కమిటీ అధ్యక్షుడు పొన్నం తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం సత్యనారాయణ గౌడ్, అంతటి లచ్చయ్య గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్, అంతటి సాగర్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, చేపూరి ర వీందర్ గౌడ్, మంద శివ గౌడ్, బండి సంపత్ గౌడ్, మంద కిషన్ గౌడ్, పెరమండ్ల రమేష్ గౌడ్, వీర య్య గౌడ్, గౌడ సభ్యులు, అభిమానులు పాల్గొ న్నారు.

# మంత్రి సీతకను కలసిన ఎమ్మెల్యే

**మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వినతి**

**బాసరలో బంజారా సంఘానికి ఒక ఎకరం స్థలం ఇవ్వాలని విన్నపం**



**నిర్మల్ ప్రతినిధి, భైంసా : ఆగస్టు 18 ( నినాదం ):** పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మంగళవారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కలిసి పలు సమస్యలను విన్నవించారు. హామ్ పథకంలో మంజూరైన రోడ్ల పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు. నియోజకవర్గంలో ని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయని, గత ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఇకనైనా రోడ్ల నిర్మాణాలు చేపట్టి రవాణా మార్గాన్ని మెరుగుపరచాల్సిందిగా కోరారు. కొన్నిచోట్ల డబుల్ లైన్ రోడ్లు వేయాల్సిందిగా వినతి పత్రంలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిపై, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధిపై వారిద్దరి మధ్య చర్చ జరిగింది. అదేవిధంగా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో బంజారాల కోసం ఒక ఎకరం స్థలాన్ని ఇవ్వాలని కోరారు. దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరకు దేశ నలుమూలల నుండి గిరిజనులు వస్తారని, వారి సౌకర్యార్థం సేవాలాల్ మహారాజ్ సంఘ భవనం నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఆయన వెంట నాయకులు సాంవ్లీ రమేష్‌తో పాటు పలువురు ఉన్నారు.

# అంకుశపూర్-తట్టుగూడెం మధ్య హై లెవెల్ వంతెనకు శంకుస్థాపన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 18(నినాదం) :** గ్రామీణ ప్రాంతాల కు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించి, ప్రధాన రహదారులతో అనుసంధానం చేసేందుకు ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం అంకుశపూర్-తట్టుగూడెం మధ్య రూ. 8.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ వంతెనకు మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాగజ్‌నగర్ ఆర్డీవో వెన్నూరి కిష్టయ్య, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులకు హై లెవెల్ వంతెన శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. వంతెన పూర్తయితే కాగజ్‌నగర్-వాంకిడి ప్రాంతాల మధ్య రవాణా అనుసంధానం మెరుగుపడుతుం దని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సమీప పట్టణాలు, మార్కెట్లు, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. వరదల సమయంలోనూ ప్రజలకు సురక్షితమైన రాకపోకలు సాగించేందుకు వంతెన ఎంతో దోహదపడుతుందని మంత్రి అన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత అంచనాలు, సాంకేతిక ప్రమాణాల మేరకు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ జీవితం.. పోరాట స్ఫూర్తికి ప్రతీక

**కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, ఆగస్టు 18 (నినాదం):** సమాజంలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే లక్ష్యాలను సాధించవచ్చని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం చాటి చెబుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. పాపన్న గౌడ్ జీవితం కేవలం ఒక చారిత్రక ఘట్టం కాదని.. కష్టాలను ఎదుర్కొంటూ సమాజ ప్రగతి కోసం పోరాడే ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిచ్చే ఆదర్శమని పేర్కొన్నారు.

**సమష్టి కృషితోనే ప్రగతి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే తదితరులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సమస్యలను చూసి వెనుకడుగు వేయకుండా ఒక్కో చిన్న లక్ష్యాన్ని సాధిస్తూ ముందుకు సాగితే పెద్ద లక్ష్యాలను సైతం చేరుకోవచ్చన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నుంచి ఇదే ప్రధాన సందేశమని ప్రతి ఒక్కరూ గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మవిశ్వాసంతో పాటు సమష్టి కృషి ఉంటే అసాధ్యమైన లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.

**ఆశయాలను భావితరాలకు చేర్చాలి**

మహనీయుల జీవిత చరిత్రలు, వారి ఆశయాలు, ఆదర్శాత్మక విధానాలు భావితరాలకు తెలియజేయడం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ అభివృద్ధి వైపు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాల్గొన్నవారు.. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, గౌడ సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ ప్రతినిధి, బాసర: ఆగస్టు 18 ( నినాదం):** విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించు కుంటూ, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాల ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బాసర ఐఐఐటీలోని సమావేశ మందిరంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటి) హైదరాబాద్ భాగస్వామ్యంతో నిర్వహించిన సెమికండక్టర్ డిజైన్‌లపై ఐదు రోజుల ప్రత్యేక వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సెమికండక్టర్ తయారీ, డిజైనింగ్ లకు ఎంతో డిమాండ్ ఉందని, ఈ రంగాలు అత్యంత కీలకమైనవని అన్నారు. ఐఐఐటీ విద్యార్థులకు ఇటువంటి శిక్షణ లభించడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. విద్యార్థులు తమ కోర్ సబ్జెక్టులపై పట్టు సాధించాలని చెప్పారు. లభించిన ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని శాస్త్ర సాంకేతిక రంగాల్లో గొప్పగా ఎదగాలని కాంక్షించారు. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచేలా విద్యా బోధన సాగాలని సూచించారు. విద్యార్థులు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకునేందుకు అన్ని వనరులను సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. విద్య పూర్తికాకముందే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందేలా తగిన అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. విద్యార్థు లకు బయట సమాజంలో ఉన్న అవకాశాలను వివరించి, వారిలో స్ఫూర్తిని నింపారు. ఏ విషయమైనా కూడా అధ్యాపకులను అడిగి విషయావగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి విషయాన్ని లోతుగా విశ్లేషించుకొని, క్షుణ్ణంగా అర్థం చేసుకున్నప్పుడు అంశాలపై పట్టు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వర్సిటీ ఉపకులపతి గోవర్ధన్, ఎన్ఐఈఎల్ఐటి హైదరాబాద్ ఇన్చార్జ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మణ్ కోర్ర, ఓఎస్డి మురళీ దర్శన్, ఐడెక్స్ మాజీ డైరెక్టర్ కల్నల్ (రిటైర్డ్) ఎ.కె. సింగ్, వీర టాక్టికల్ డైనమిక్స్ సీఈఓ సాయి తేజ, క్యూక్రైర్వాయన్స్ క్వాంటం ల్యాబ్స్ వి.పి. సేల్స్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం లక్ష టన్నుల గోదాంలు..

**రూ.280 కోట్ల అభివృద్ధికి శ్రీకారం**

**రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**





**సుల్తానాబాద్, ఆగస్టు 18 (నినాదం):** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అ న్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల మైదానం, పూసాల, మం డలంలోని గర్రెపల్లి గ్రామాల్లో బుధవారం జరగను న్న మంత్రుల పర్యటన ఏర్పాట్లను మంగళవారం అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కేవలం 8 వేల మెట్రిక్ టన్నుల గోదాంలు నిర్మించగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 55 వేల మెట్రిక్ టన్నుల గోదాంలకు మంజూరు పొందిందన్నారు. భవిష్యత్‌లో 1 లక్ష టన్నుల గోదాంల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రైతుల కోసం కోల్డ్‌స్టోరేజీ గోదాంల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గర్రెపల్లి--పెగడపల్లి మధ్య రూ. 100 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నియోజకవర్గ అభివృద్ధిలో మైలురాయి గా నిలుస్తుందని పేర్కొన్నారు. సుల్తానాబాద్--పెద్దాపూర్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో చేపట్టనున్న రహదారి పనులకు మంత్రుల చేత శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయని చెప్పారు. మొత్తం రూ. 280 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు విజయరమణా రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్‌అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రంలో బాధితులకు అండగా నిలవాలి

**డీసీపీ భాస్కర్**



**మంచిర్యాల, ఆగస్టు 18 (నినాదం):** బాధితులకు అందుతున్న సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంచిర్యాల జోన్ డీసీపీ ఎ. భాస్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సీసీసీ నస్పూర్‌లోని భరోసా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో మహిళలు, చిన్నారులు, ఇతర బాధితులకు అందుతున్న సేవలను స్వయంగా పరిశీలించి.. అక్కడి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

**బాధితుడి మనసు తెలుసుకోవాలి..**

భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడిని సానుభూతితో, గౌరవంగా స్వాగతించాలని సూచించారు. బాధితుల సమస్యను కేవలం కేసుగా కాకుండా.. వారి జీవితంతో ముడిపడిన అంశంగా పరిగణించి పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని చెప్పారు. బాధితుల గోప్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. కేంద్రంలో అందుతున్న కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, మానసిక పరామర్శ, పునరావాసం తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సేవలను సమస్య పరిష్కారంలో ఎక్కడైనా జాప్యం జరుగుతోందా? అనే అంశాలపై వివరాలు సేకరించారు. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు పోలీసులతోపాటు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి కేసును వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు అవసరమైన సహాయాన్ని ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని పేర్కొన్నారు.

**పరిసరాల పరిశుభ్రతపై సూచనలు**

భరోసా కేంద్రం పరిసరాలను పరిశీలించారు. కేంద్రాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, బాధితులకు అనుకూలమైన వాతావరణంలో ఉంచాలని సిబ్బందికి సూచించారు. బాధితులు తమ సమస్యలను భయపడకుండా చెప్పుకునేలా ఆహ్లాదకరమైన, నమ్మకమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. నేరం లేదా వేధింపులకు గురైన బాధితులకు పోలీసు చర్యలతో పాటు మానసిక, వైద్య, న్యాయ సహాయం కూడా అవసరమవుతుంది. భరోసా కేంద్రం అందించే బహుముఖ సేవలు కీలకంగా మారుతున్నాయి. బాధితుడికి కేసు నమోదు నుంచి పునరావాసం వరకు అవసరమైన సహకారం అందేలా వ్యవస్థ పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, షీ టీమ్ ఎస్ఐ హైమా, సిబ్బంది పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పాపన్న ఆశయాలే స్ఫూర్తి..**

**గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ మొల్గూరి అంజయ్యగౌడ్**



**సుల్తానాబాద్, ఆగస్టు 18 (నినాదం):** సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి, నారాయణ రా వు పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వ ర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 369వ జయం తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅ తిథిగా హాజరైన గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ మొలు గూరి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అన్ని కులాలను ఏకం చేసి గోల్కొండ సామ్రాజ్యాన్ని జయించిన మహనీ యుడు పాపన్న అని కొనియాడారు. ఆయన ఆ శయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. గీత కార్మికులకు రావాల్సిన ఎక్స్‌గ్రేషియా వెంటనే అందించాలని, ప్రభుత్వం ప్రకటించిన వాహనాల ను గీత పారిశ్రామిక సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయాలని కోరారు. గీత కార్మికులకు కా ర్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయడం తో పాటు వైన్స్‌లో 25 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో వడ్లకొండ రాములు, గుర్రం మల్లేశం, వార్డు సభ్యు లు మొలుగూరి ప్రశాంత్, మొలుగూరి శ్రీనివాస్, సత్తయ్య, నాగపూర్ కొమురయ్య, ఇల్లందుల సంపత్ గౌడ్, బాలసాని అనిల్, మొలుగూరి స్వర్ణకుమార్, సాయిదీప్, ఇల్లందుల సాయి, గుర్రం సాయి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల చెంతకే వైద్యం.. విజయవంతమైన మెగా వైద్య శిబిరం

**వ్యాధిని ముందే గుర్తిద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం**



**మంచిర్యాల, ఆగస్టు 18 (నినాదం):** అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్ అన్నారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు, వృద్ధులు, మహిళలు, కూలీలు వైద్యం కోసం పనులు మానుకుని దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా వారి నివాస ప్రాంతాలకు చేరువగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే అనేక అనారోగ్య సమస్యలను నియంత్రించవచ్చన్నారు. శిబిరానికి ఉదయాన్నే పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వృద్ధులు, మహిళలు, కూలీలు తదితరులు తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించి అవసరమైన సలహాలు, సూచనలు పొందారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.

**ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి**

ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని తెలిపారు. అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. డివిజన్‌లోనే వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు వైద్య సేవలు సులభంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇలాంటి శిబిరాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడానికి చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

**పేదల ఆరోగ్యానికి అండగా**

ఒక ఆరోగ్య పరీక్షతో వ్యాధిని ముందుగానే గుర్తించవచ్చని, సమయానికి చికిత్స అందితే కుటుంబంపై పడే ఆర్థిక భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా స్థానిక స్థాయిలో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మెడికల్ ఆఫీసర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి నార మనోహర్‌కు ఘన సన్మానం

**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు**



**సుల్తానాబాద్, ఆగస్టు 18 (నినాదం):** వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో ఉత్తమ సేవలందించిన ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నార మనోహర్ సే వలు అభినందనీ యమని మార్కెట్ కమిటీ చైర్మన్ మిను పాల ప్రకాష్ రావు అన్నారు. స్వాతంత్ర్య ది నోత్సవం సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్ లో ప్రభు త్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చేతుల మీదుగా మనోహర్ ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో డై రెక్టర్లు, రైస్ మిల్లర్లు, ట్రేడర్లు, సిబ్బంది, అకౌంటెం ట్లు, హమాలీలు, రైతులు మనోహర్‌ను పుష్పగు చ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాష్రావు మాట్లాడుతూ వృ త్తిపట్ల నిబద్ధత తో పనిచేస్తూ రైతులకు సేవ చేయడంతో పాటు మార్కెట్ కమిటీ ఆదాయం పెంపులో మనోహర్ కీల కంగా కృషి చేశారని ప్రశంసించారు. తనకు లభించిన ప్రశంసా పత్రం పట్ల మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధా కృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ ఉస్తేం గణేష్, రైస్ మిల్లర్ల సంఘం ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, డైరెక్టర్లు, మాజీ ఎంపిటిసి పన్నాల రాములు, మేట్టు శ్రీనివాస్ రెడ్డి, ట్రేడర్లు, సిబ్బంది, హమాలీ లు, రైతులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా

# నివాళులర్పించిన బిజెపి నాయకులు



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 18 ( నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భం గా ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాల వేసి బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ మాట్లాడుతూ బహుజన యోధుడు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, పేదల కోసం సొంత రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. మొఘల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి, గోల్కొండ కోటను సైతం జయించిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్ అని తెలిపారు. ఆయన చూపిన ధైర్య సాహసాలు, సమ సమాజ స్థాపన కోసం చేసిన కృషి నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి ముత్యం రెడ్డి, కౌన్సిలర్ కూన శశాంక్, మాజీ కౌన్సిలర్ నరేందర్, బీజేపీ నాయకులు కందుల హరీష్, పుదరి రంజిత్, సంతోష్, ఉదయ్ గౌడ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వీఐపీ భద్రతలో రాజీకి తావులేదు..

**ప్రతి క్షణం అప్రమత్తతే ఆయుధం!**

**పీఎస్ఓలకు ప్రత్యేక శిక్షణ.. ఆరోగ్యం, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యంపై సీపీ అంబర్ కిషోర్ ఝా దిశానిర్దేశం**



**గోదావరిఖని, ఆగస్టు 18 (నినాదం):** వీఐపీ భద్రతా విధుల్లో అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయం అత్యంత కీలకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వీఐపీ భద్రతలో విధులు నిర్వహించే పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు (పీఎస్ఓలు) ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసే సామర్థ్యంతో, వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. సీపీ ఆదేశాల మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పీఎస్ఓలకు వీఐపీ భద్రతా విధులపై సంక్షిప్త శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భద్రతా ప్రమాణాలు, సమాచార మార్పిడి, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, సమాచార గోప్యత తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. శారీరక దారుఢ్యమే విధి నిర్వహణకు పునాది, ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. భద్రతా విధుల్లో ఉన్న సిబ్బందికి శారీరక, మానసిక దృఢత్వం ఎంతో అవసరమన్నారు. విధులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు, క్రమశిక్షణ, నిజాయితీ, విశ్వసనీయతను అలవర్చుకుని పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

**అవినీతికి దూరంగా.. విశ్వసనీయతకు దగ్గరగా**

ప్రజలతో నేరుగా సంబంధం కలిగిన పీఎస్ఓలు ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతి, అక్రమ ప్రయోజనాలకు పాల్పడకూడదని సీపీ స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం డబ్బులు తీసుకోవడం పూర్తిగా తప్పని హెచ్చరించారు. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టిలో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనూహ్య పరిస్థితులకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి, వీఐపీ భద్రతలో ఎప్పుడు ఎలాంటి అనూహ్య పరిస్థితి ఎదురవుతుందో ముందుగా చెప్పలేమని సీపీ పేర్కొన్నారు. అందువల్ల పీఎస్ఓలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విధుల్లో భాగంగా పరిసరాలను నిశితంగా పరిశీలించడం, పరిస్థితులను వేగంగా అంచనా వేయడం, అవసరమైన సమయంలో తక్షణ నిర్ణయం తీసుకోవడం వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

**నిరంతర శిక్షణతో నైపుణ్యాల పదును**

పోలీస్ శాఖలో పొందిన శిక్షణ, అనుభవం పీఎస్ఓలకు ప్రధాన బలమని సీపీ అన్నారు. కవాతు సాధన, మాక్ డ్రిల్స్, నిరంతర శిక్షణ ద్వారా భద్రతా విధుల్లో తమ సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాలని సూచించారు. విధి నిర్వహణ సమయంలో అనుమానాస్పద వ్యక్తులు, కదలికలు లేదా వస్తువులు గుర్తించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. సున్నితమైన

**సమాచారం.. అత్యంత గోప్యం**

వీఐపీ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని సీపీ ఆదేశించారు. భద్రతా విధులకు సంబంధించిన వివరాలను సామాజిక మాధ్యమాల్లో అనధికారికంగా పంచుకోరాదని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో శాఖా నియమావళిని పాటిస్తూ ప్రశాంతంగా, వేగంగా స్పందించాలని సూచించారు. "ప్రతి క్షణం అప్రమత్తత.. ప్రతి చర్యలో క్రమశిక్షణ "వీఐపీ భద్రతలో ప్రతి క్షణం అప్రమత్తత, ప్రతి చర్యలో క్రమశిక్షణ, ప్రతి నిర్ణయంలో బాధ్యత ఉండాలి" అని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. ఈ శిక్షణలో భద్రతా విధులు, శారీరక దారుఢ్యం, అప్రమత్తత, సమాచార మార్పిడి, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, సమాచార గోప్యత, వృత్తి నైపుణ్యం తదితర అంశాలపై పీఎస్ఓలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, రమేష్, ఆర్ఐలు శేఖర్, దామోదర్, రమేష్, మల్లేశం, సీసీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను
# అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

**రు 23.84 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం):** నల్గొండ పట్టణంలో సిసి రోడ్లు, డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, తాగునీరు, విద్యుత్, పార్కులు అన్ని సదుపాయాలను కల్పించి సమస్యలు లేని పట్టణంగా, తెలంగాణ లోనే నంబర్ వన్ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్లో 23 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజ చేశారు. 3 వ డివిజన్లో షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీ నుండి శేషమ్మ గూడెం మీదుగా, అద్దంకి రహదారి వం-కు 9 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మాట్లాడుతూ నల్గొండ పట్టణ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, పట్టణానికి బయట 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డును చేపట్టడం జరిగిందని, పట్టణంలో 500 కోట్లతో చేపట్టిన సిసి రహదారులు, డ్రైన్ల పనులు పురోగతిలో ఉన్నాయని, మారు మూల శివారు ప్రాంతాలను కలుపుకొని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. పట్టణంలో రహదారుల ఏర్పాటుతోపాటు, సైడ్ డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్ ,విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలని కల్పిస్తున్నామని, పట్టణానికి 24 గంటలు తాగునీరు అందించేలా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 83 కోట్ల రూపాయలతో వాటర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయగా, నెల రోజుల్లో ఆ వాటర్ ప్లాంట్ ద్వారా తాగునీరు అందించే పనులు శరవేగంగా నడుస్తున్నాయని, పట్టణానికి తాగినీటి కై ముఖ్యమంత్రిని ఒప్పించి మరో 300 కోట్ల రూపాయలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇదివరకే పట్టణంలో 125 కోట్ల రూపాయలతో 12 తాగునీటి ట్యాంకులు చేపట్టగా, అందులో ఒకటి పూర్తి అయిందని, డిసెంబర్ నాటికి తక్కిన 11 వాటర్ ట్యాంకుల నిర్మాణాలు పూర్తయితాయని వెల్లడించారు. పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా ప్రధాన కాలనీలతో పాటు, శివారు గ్రామాలలో కూడా ఒక్కొక్కటి 3 కోట్ల రూపాయలు వెచ్చించి సబ్ స్టేషన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, అవసరమున్న చోట స్మశాన వాటికలు, దేవాలయాలు, చర్చిలు మసీదులను కట్టిస్తున్నామని, పట్టణానికి మొదటి విడత 700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అవసరమైతే మరిన్ని ఇండ్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ నెల 15న గొల్లగూడ సమీపంలో నిర్మించిన 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిష్పక్షపాతంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందించామని, నల్గొండ ను సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దాలన్నదే తన ధ్యేయమని చెప్పారు. పట్టణంలో లతీఫ్ సాబ్ గుట్ట, శివాలయం గుట్టలకు 150 కోట్ల రూపాయలతో రహదారులను మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని, అంతేకాక రోప్ వే కూడా ఏర్పాటు చేస్తున్నామని, పట్టణంలో ప్రఖ్యాతిగాంచిన ఛాయా సోమేశ్వర దేవాలయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 150 కోట్ల రూపాయల ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించామని, పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సమస్యలు తీరుస్తామని, పట్టణానికి నడిబొడ్డున ఉన్న నాగార్జున కళాశాల బ్లాక్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, తెలంగాణలోనే మొదటి కళాశాల గా పేరుపొందిన ఎన్జీ కళాశాలను మోడల్ కళాశాలగా తీర్చిదిద్దేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో రహదారులు, మౌలిక సదుపాయాల కల్పన వల్ల పట్టణం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని అన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి .మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కార్పొరేటర్ బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్, కార్పొరేటర్లు యమ కవిత, కేసాని వేణు గోపాల్ రెడ్డి, మల్లీశ్వరి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, మున్సిపల్ కమిషనర్ వంశీ, ఆర్ అండ్ బి ఎస్ ఈ పున్నమోహన్, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, డిటిడిఓ, ఏసీఎస్ డైరెక్టర్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, కార్పొరేటర్లు స్వాతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, 3వ వార్డు ఇంచార్జ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, జాతీయ రహదారి అధికారులు, తదితరులు ఉన్నారు.

---

### అంగుళం సుద్దముక్కపై
# నేతాజీ ప్రతిమ

**సూక్ష్మ కళతో స్వాతంత్ర్య సమరయోధుడికి నివాళి**



**కోదాడ, ఆగస్టు 18 (నినాదం):** కోదాడకు చెందిన సూక్ష్మ కళాకారుడు నరేష్‌చారి తన కళా నైపుణ్యాన్ని చాటుకున్నారు. అంగుళం పరిమాణం గల సుద్ద ముక్కపై స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ప్రతిమను అత్యంత సూక్ష్మంగా చెక్కి ఆకట్టుకున్నారు. మంగళవారం నేతాజీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాటాలు, దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ కళాఖండాన్ని రూపొందించినట్లు నరేష్‌చారి తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన త్యాగాలు, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చిన్నపాటి సుద్దముక్కపై నేతాజీ ముఖ కవళికలను ప్రతిబింబించేలా ప్రతిమను చెక్కడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సూక్ష్మ కళ ద్వారా స్వాతంత్ర్య సమరయోధుడికి వినూత్నంగా నివాళు లర్పించిన నరేష్‌చారి ప్రతిభను పలువురు అభినందించారు.






---

# విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత అందరి పైన ఉంది

**కలెక్టర్ బి చంద్రశేఖర్**



**నల్గొండ ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం):** పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చే విద్యార్థులను అన్ని రంగాలలో సామర్థ్యం కలిగి ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీఎం శ్రీ పాఠశాలలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులను అన్ని అంశాలలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు వారిలో ఉన్న సృజనాత్మకతను బయటికి తీయాలని, పిఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్మాస్టర్లను ఆదేశించారు. చదువుతోపాటు, విద్యార్థి అన్ని అంశాలలో మూర్తిమత్వం అభివృద్ధి చెందేలా పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులను తయారు చేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, వివిధ అంశాలలో ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా విశ్లేషించి వారి అభివృద్ధికి, మెరుగైన విద్యను అందించే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని చదువుతోపాటు, ఇతర అంశాలలో రాణించే విధంగా శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం పి ఎం శ్రీ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి మూల్యాంకన పద్ధతులను మార్చాలని ,వారి ఆంగ్ల భాష నైపుణ్యాభివృద్ధికి స్పెల్ బి పోటీలను ఏర్పాటు చేయాలని, బాలికలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు సమాజంలో రోల్ మోడల్స్ గా ఉన్న మహిళల, ద్వారా చైతన్యం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం శ్రీ పాఠశాలల్లో రొటీన్ కు భిన్నంగా చదువు ఉండాలని, చదువుతోపాటు, అన్ని అంశాలలో అభివృద్ధి కనిపించాలని, ప్రత్యేకించి బాలికలు పురుషులతో పాటు సమానంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని, బాలికలకు ఇచ్చే స్వీయ రక్షణ అంశంలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని చెప్పారు. వచ్చే బాలల దినోత్సవం నాటికి 8, 9, 10 తరగతి విద్యార్థులకు టైపింగ్ లో ప్రావీణ్యం పొందేలా శిక్షణ ఇచ్చి ఉత్తమ విద్యార్థులను సన్మానించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులలో అవగాహన కోసం క్షేత్రస్థాయి పర్యటనకు ముందు నుండే ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఇఓ సుసింధర్ రావు, ఎంఈఓ లు, పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

---

# చట్టం ముందు ఎవరైనా ఒక్కరే..
# శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు..!!

**పోలీసింగ్‌లో అలసత్వానికి తావులేదు.. ప్రతి కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి**

**రౌడీ, హిస్టరీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా**

**రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా**





**గోదావరిఖని, ఆగస్టు 18 (నినాదం):** శాంతిభద్రతల పరిరక్షణ, చట్టాల అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళ వారం గోదావరిఖని ఏసీపీ కార్యాలయాన్ని సీపీ అంబర్ కిశోర్ ఝా తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న సీపీకి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. కేసుల దర్యాప్తుపై ప్రత్యేక సమీక్ష,ఏసీపీ కార్యాలయంలోని వివిధ రికార్డులను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో దర్యాప్తులో ఉన్న కేసులు, వాటి పురోగతి, నిందితుల అరెస్టులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల స్థితిగతులు, పెండింగ్ కేసులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేసుల దర్యాప్తులో జాప్యం జరుగుతున్న కారణాలను ఏసీపీ ఎం. రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. రౌడీ, హిస్టరీ షీటర్లపై నిఘా ముమ్మరం, రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని సీపీ ఆదేశించారు. వారి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు నిఘా ఉంచాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల కు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**సివిల్, భూవివాదాల్లో పోలీసుల జోక్యం వద్దు**

సివిల్, భూవివాదాల విషయంలో పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకోరాదని సీపీ స్పష్టం చేశారు. చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా మాత్రమే వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందించాలి. ప్రతి కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పోలీసింగ్‌ను మరింత ప్రజలకు చేరువ చేయాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పచ్చదనానికి పెద్దపీట తనిఖీ అనంతరం సీపీ అంబర్ కిశోర్ ఝా పోలీసు అధికారులతో కలిసి ఏసీపీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

---

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కౌన్సిలర్‌ను
# పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**కాగజ్ నగర్ ఆగస్టు 18 (నినాదం ) :** ప్రమాదానికి గురైన కాంగ్రెస్ నాయకు రాలు కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ ఏమ్మాజీ శారద ను నేరుగా వారి నివాసానికి వెళ్ళి పరామర్శించిన రాష్ట్ర మంత్రి ప్రముఖ ప్రజాప్రతినిధుల బృందం గత కొన్ని రోజుల క్రితం చోటుచేసుకున్న తీవ్ర రోడ్డు ప్రమాదంలో గాయపడిన కౌన్సిలర్ ఏమ్మా జీ శారద సంతోష్ ని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. శారద సంతోష్ నివాసానికి స్వయంగా విచ్చేసిన మంత్రి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు బాధితురాలు త్వరగా కోలుకోవా లని, భవిష్యత్తులో మరింత ఉన్నత పద వులు అధిరోహించి ప్రజలకు నిరంత రం సేవ చేసే శక్తి సామర్థ్యాలు ప్రాప్తించా లని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు ప్రజాప్రతిని ధులు ముఖ్య నాయకులు పాల్గొని సంఘీ భావం తెలిపారు దండే విఠల్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ ఆత్రం సుగుణ జిల్లా అధ్యక్షురాలు , అనిల్ గ్రంథాలయ కమిటీ చైర్మన్ షాహిన్ సుల్తానా మున్సిపల్ చైర్మన్ దస్తగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వ ప్రసాద్, మంగ మరియు స్థానిక నా యకులు ఈ కార్యక్రమంలో స్థానిక మున్సి పల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

NINADAM CINEMA

## అక్టోబర్ 2న రానున్న
# సందీప్ కిషన్ సిగ్మా




కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవు తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథా నాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగ మైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు మరియు ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో, రాబోయే రోజుల్లో టీజర్, పాటలతో పాటు ప్రచార కార్యక్ర మాలను వేగవంతం చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

---

# ఇరుముడికి యూ/ఎ సర్టిఫికెట్

**రామ్‌చరణ్ గెస్ట్ రోల్ ప్రచారాలను ఖండించిన టీమ్**




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

## డిసి చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసలు




తమిళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న 'డీసీ' చిత్రంపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే రూ. 85 కోట్ల వసూళ్లను సాధించి, రూ. 100 కోట్ల క్లబ్ దిశగా దూసుకెళ్తున్న ఈ సినిమాపై ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఈ సినిమా ఒక అద్భుతమైన తమిళ క్లాసిక్ అని, సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా చూడాల్సిన చిత్రమని ఆయన కొనియాడారు. ఈ చిత్రాన్ని అర్థం చేసుకోగలిగే వారికి ఇది ఒక కవితలా ఉంటుందని' బన్నీ అభివర్ణించారు. ఇక దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మేకింగ్ స్టైల్‌కు తాను ఫిదా అ-య్యానని తెలుపుతూ, చిత్ర బృందం మొత్తానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సినిమాకు ప్రాణం పోసిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పనితీరును అబ్సల్యూట్ మాస్టర్ బూస్టర్‌గా బన్నీ అభివర్ణించారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిందని ఆయన పేర్కొన్నారు.

# జీ5లో స్ట్రీమింగ్ కానున్న జననాయకుడు




కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ పొలిటికల్ థ్రిల్లర్ సినిమా త్వరలోనే ఓటీటీ ప్రేక్షకులను అలరించనుంది. సెన్సార్ సమస్యలు మరియు వివిధ కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎట్టకేలకు జూలై 23న థియేటర్లలో విడుదలైంది. థియేట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీని ప్రముఖ డిజిటల్ జీ5 (జిఇఇ5) సంస్థ అధికారికంగా ఓటీటీలోకి తీసుకువస్తోంది. ఆగస్టు 21వ తేదీ నుంచి ఈ సినిమా జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక వెల్లడించారు మేకర్స్. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ఒకేసారి ఈ డిజిటల్ ప్రీమియర్ అందుబాటులోకి రానుంది. అయితే, హిందీ వెర్షన్ మాత్రం కొద్ది వారాల తర్వాత స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో పూజా హెగ్డే, మమిత బైజు, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. విజయ్ కెరీర్‌లో చివరి సినిమా కావడంతో పాటు థియేటర్లలో ఈ చిత్రాన్ని మిస్సయిన అభిమానులు ఓటీటీలో చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు

## కియారా అద్వానీ చేతికి
# మరో బిగ్ ఆఫర్..

**నేచురల్ థ్రిల్లర్‌లో ఆ స్టార్ హీరోతో రొమాన్స్!**

బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఓ బిడ్డకు తల్లి అయినా తగ్గేదేలా అని వరుస సినిమాల్లో నటిస్తున్నారు. గత ఏడాది వార్-2, గేమ్ చేంజర్ వంటి చిత్రాల్లో నటించిన ఆమె.. త్వరలో 'టాక్సిక్' మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా, ఈ అమ్మడు ఖాతాలో ఓ భారీ ప్రాజెక్ట్ చేరినట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్‌గా మారాయి. పవర్‌ఫుల్ అండ్ రోల్‌తో ప్రేక్షకులను మెప్పించడానికి రెడీ అవుతున్నట్లు టాక్. గ్లామర్ పాత్రలతోనే కాకుండా తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న వైవిధ్యమైన సినిమాలను ఎంచుకుంటున్న కియారా, వర్సటైల్ యాక్టర్ సైఫ్ అలీ ఖాన్‌తో మొదటిసారి జోడీ కట్టబోతుండటం విశేషం. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న ఈ భారీ మూవీలో కియారా హీరోయిన్‌గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ ఒక ఇంటెన్స్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కనున్నట్లు సమాచారం. 'హసీన్ దిల్‌రుబా', 'కేదార్‌నాథ్', 'డంకీ' వంటి వైవిధ్యమైన బ్లాక్‌బస్టర్ సినిమాలకు కథ అందించిన ప్రముఖ రచయిత్రి కనికా థిల్లాన్ ఈ చిత్రంతో దర్శకురాలిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. కనికా థిల్లాన్ తన కథల్లో నాయికలకు అత్యంత ప్రాధాన్యం ఉన్న బలమైన పాత్రలను తీర్చిదిద్దుతారనే పేరుంది. అయితే ఈ సినిమాలో కూడా కియారా పాత్ర ఎంతో వైవిధ్యంగా, పూర్తిగా కొత్త కోణంలో డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ పనులు తుది దశకు చేరుకోగా ఈ ఏడాది చివర్లోనే ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు నిర్మాతలు ఏర్పాట్లు చేస్తున్నట్లు టాక్.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)Published at 6-3-439, kisannagar, Karimnagar-505001 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787